సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com
బుధవారం | 4 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 105
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుల పక్షం తదియ రా.1.55, పుబ్బ రా.12.10, వర్జ్యం ఉ.8.00 నుంచి 9.37 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.37 వరకు

# సహనమే గెలిపించింది

- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధాని వ్యాఖ్యలు
- ఎన్డీఏ సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోడీ
- ఒప్పందం కుదరడంతో ప్రధాని మోడీని సత్కరించిన కేంద్ర మంత్రులు, ఎంపీలు



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ఈ శతాబ్దపు అతి పెద్ద ఈవెంట్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఆ ఒప్పందం ప్రపంచ వేదికపై భారత్‌కు పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ఇప్పుడు ప్రపంచ వ్యవహారాల్లో కీలక శక్తిగా ఎదుగుతోంది. గ్లోబల్ సమతుల్యతను కాపాడడంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత్ ప్రపంచ వేదికపై నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం ఈ శతాబ్దపు అతిపెద్ద ఈవెంట్.

వివరాలు-6లో

## దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

- ట్రంప్ ఆంక్షలకు వణికిపోయిన ప్రధాని మోడీ
- ప్రజల కష్టార్జితాన్ని అమెరికాకు దోచిపెట్టిన ప్రధాని
- అమెరికాలో అదానీపై కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే రాజీ ఫార్ములా
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు.

6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- సెన్సెక్స్ 2,400, నిఫ్టీ 750 పాయింట్లు జంప్!
- ట్రంప్ టారిఫ్ కట్‌తో ఇన్వెస్టర్ల కాసుల పంట
- ఒకే రోజులో రూ. 10 లక్షల కోట్ల సంపద ఆవిర్భావం
- ఐటీ, టెక్స్‌టైల్, ఫార్మా షేర్ల దూకుడు
- రికార్డు స్థాయిలో కోలుకున్న రూపాయి విలువ

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్


6లో

- భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం
- 140కోట్ల భారతీయులకు ఉపయుక్తంగా ఒప్పందం
- కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

## అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం

- ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు
- దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందన్న ప్రభుత్వ వర్గాలు
- రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పష్టీకరణ


6లో

## రాజ్యాంగాన్ని పాటించలేకపోతే భారత్ విడిచి వెళ్లిపోండి

వాట్సాప్, మెటాకు సుప్రీంకోర్టు వార్నింగ్


6లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు

- స్పీకర్ కార్యాలయంలో సానుకూల భేటీ
- సభా కార్యకలాపాలపై ఎంపీల సూచనలు
- తొలిసారి వచ్చిన ఎంపీలకు అవకాశాలపై విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన స్పీకర్ ఓం బిర్లా


2లో

## శ్రీవారి ప్రసాదంలో నెయ్యి కల్తీ వాస్తవం

- ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు
- తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం
- సమగ్ర పరిశీలన తదుపరి చర్యలు తీసుకుంటాం
- ఏపీ కేబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని, శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.


2లో

## అమరావతి అభివృద్ధికి లండన్ మోడల్స్ అధ్యయనం


2లో

నమూనాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఇతర ఉన్నతాధికారులు

అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లండన్‌లోని పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పి. నారాయణ నేతృత్వంలో ఉన్న బృందం లండన్‌లో పర్యటిస్తూ అక్కడి మాస్టర్ ప్లానింగ్, రవాణా వ్యవస్థలు, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విధానాలపై అవగాహన పెంచుకుంటోంది.

## అంతా ఇంతే!




ట్రంప్ మీ మాట వింటున్నాడా సార్

## అమెరికా టారిఫ్ తగ్గింపు ఆక్వా రంగానికి శుభవార్త

- 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- టారిఫ్ తగ్గింపుతో రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం
- రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్న


2లో

అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు.

## త్వరలోనే నంది అవార్డులు

- నంది నాటకోత్సవాలపై ప్రకటనకు చాన్స్
- ఏప్రిల్ నుండి సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- మంత్రి కందుల దుర్గేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు.


2లో

## పది, ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం


2లో




# శ్రీవారి ప్రసాదంలో నెయ్యి కల్తీ వాస్తవం

● ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు ● తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం ● తుది నివేదికను ప్రభుత్వానికిని సమర్పించేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీ ● సమగ్ర పరిశీలన తదుపరి చర్యలు తీసుకుంటాం ● ఏపీ కేబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని, శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించి సత్వరమే తుది నివేదికను ప్రభుత్వానికిని సమర్పించేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్ మరియు సత్యకుమార్ యాదవ్ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో అజండా అంశాలను ప్రక్కనబెట్టి మరీ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యిలో జరిగిన కల్తీలపై ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నివేదిక, భారత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా సమర్పించబడినదన్నారు. సిట్ నుండి ప్రభుత్వానికి రెండు పత్రాలు అందాయని, వాటిలో ఒకటి ఇప్పటికే కోర్టులో దాఖలు చేయబడిన చార్జ్ షీట్, మరొకటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా పంపిన 11 పేజీల గోప్య నివేదిక అని తెలిపారు. కోర్టు చార్జ్ షీట్‌ను అధికారికంగా కాగ్నిజెన్సు లోకి తీసుకున్న తర్వాతనే అది ప్రభుత్వానికి మరియు సంబంధిత కక్షిదారులకు అందుబాటులోకి రానుందన్నారు. క్యాబినెట్ ముందు ఈ నివేదికను ఉంచి, అందులో పేర్కొన్న ప్రధాన అంశాలు మరియు తేలిన లోపాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగిందన్నారు. ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం, నెయ్యి సరఫరా, టెండర్ నిబంధనల సడలింపు, నాణ్యత లోపాలు మరియు తప్పుడు పత్రాల సమర్పణ వంటి తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నట్లు తేలిందన్నారు. సిట్ నివేదిక ప్రకారం, 2019 తర్వాత టిటిడి నెయ్యి కొనుగోలు విధానంలో అనవసరమైన సడలింపులు చేయడం ద్వారా నాణ్యతకు విరుద్ధమైన సరఫరాలు జరగడానికి అవకాశం కల్పించబడిందన్నారు. టెండర్ నిబంధనల్లో రూ.250 కోట్ల టర్నోవర్ షరతును రూ.150 కోట్లకు తగ్గించడం, కనీస పాల ప్రొక్యూర్మెంట్ అనుభవం లేకున్నా అర్హత కల్పించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా చేపట్టబడ్డాయని నివేదిక స్పష్టం చేసిందన్నారు. నెయ్యి నమూనాలను పరిశీలించిన ల్యాబ్ నివేదికలో పలు సస్పెక్టెడ్ అడల్ట్రెంట్స్ (కల్తీ పదార్థాలు) సోయాబీన్, సన్‌ఫ్లవర్, రేప్‌సీడ్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో, లార్డ్ మొదలైనవి ఉన్న అవకాశం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ నివేదిక ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ రోజు ప్రజా వేదికపై ఈ అంశాన్ని ప్రస్తావించారన్నారు. అదే విధంగా టెండర్ నిబంధనలు ఉద్దేశపూర్వకంగా సడలింపులకు గురయ్యాయని, 2022లో ల్యాబ్ ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోలేదని, సుమారు రూ.58 లక్షల లీటర్ల వరకు కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు ఈ నివేదికలో వెల్లడించడం జరిగిందన్నారు. టెండర్‌లో పాల్గొన్న కొంత మంది సంస్థల తప్పుడు పత్రాలు సమర్పించి అర్హత పొందినట్లు స్పష్టమైందన్నారు. నివేదికలో శ్రీ ఏ.వి. ధర్మారెడ్డి, అనిల్‌కుమార్ సింఘాల్ (ఓ. బాలాజీ వంటి సీనియర్ అధికారుల పేర్లు ప్రస్తావించబడ్డాయన్నారు. వీరు టెండర్ నిబంధనలను సడలించడం మరియు నాణ్యత నియంత్రణలో విఫలమవడం ద్వారా బాధ్యత వహించాల్సినవారుగా సిట్ నివేదికలో పేర్కొనబడ్డారన్నారు. నివేదికలో పేర్కొన్న దోషులపై తగిన చట్టపరమైన మరియు పరిపాలనాత్మక చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు మరల జరగకుండా సంస్థాగత సంస్కరణలు, నాణ్యత నియంత్రణ వ్యవస్థ బలోపేతం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించడానికి ఒక స్వల్ప కాలిక పరిపాలన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ కమిటీ నిర్ణీత కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి పేర్కొన్నట్లుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ పరమ కర్తవ్యమని, శ్రీవారి సేవలో ఏ భక్తుడి విశ్వాసం, భక్తి, పవిత్రత ఏ విధంగానూ దెబ్బతినకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడమే తమ ధ్యేయమని క్యాబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు.

**తిరుమల నెయ్యి కల్తీపై క్యాబినెట్ లో సుదీర్ఘ చర్చ....మంత్రి కొలుసు పార్థసారధి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో, ముందుగా నిర్ణయించబడిన అజెండా అంశాలన్నింటినీ పక్కన పెట్టి, కోట్లాది మంది హిందువుల మనోభావాలను గౌరవిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో చోటుచేసుకున్న నెయ్యి కల్తీ ఘటనపై సిబిఐ సమర్పించిన నివేదికను ముఖ్యమంత్రి గారు సమావేశంలో ఉంచి, దాని పై సుమారు మూడు గంటలపాటు చర్చ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్రతను కాపాడటం, హిందూ భక్తుల విశ్వాసాన్ని రక్షించటం ప్రభుత్వ ధర్మమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారన్నారు. సిబిఐ నివేదికలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరగగా, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సహా మంత్రులు అందరూ తమ తమ అభిప్రాయాలను వివరించారన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు మరియు దోషులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని క్యాబినెట్ ఏకగ్రీవంగా అంగీకరించిందని మంత్రి తెలిపారు.

**రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలను నిరసిస్తున్నాం....మంత్రి నాదెండ్ల మనోహర్**

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం కలిగించిన నెయ్యి కల్తీ వ్యవహారంపై విస్తృత చర్చ నేటి క్యాబినెట్ సమావేశంలో జరిగిందని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సహా మంత్రులందరూ భక్తుల మనోభావాలను కాపాడే దిశగా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ, ప్రజలకు వాస్తవాలను పారదర్శకంగా తెలియజేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి గౌరవ అడ్వకేట్ జనరల్ గారిని ఆహ్వానించి చట్టపరమైన సలహాలు పొందడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి గారు భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించాలనే దృఢసంకల్పాన్ని వ్యక్తం చేశారన్నారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంశాలను బయటపెట్టి, ప్రస్తుతం ప్రభుత్వం నెయ్యి నాణ్యతపై పలు మార్లు ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తూ పారదర్శకతతో చర్యలు తీసుకుంటోందని వివరించారు.

**సృష్టికి విరుద్ధంగా పాలు లేకుండా నెయ్యిని తయారు చేశారు.... మంత్రి సత్యకుమార్ యాదవ్**

తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వ పాలకులు వ్యవహరించారని, రూ.250 కోట్ల అవినీతి కుంభకోణంతో పాటు పవిత్రతను నాశనం చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2022లో సిఎఫ్టిఆర్ఐ ఇచ్చిన హెచ్చరికలను దాచిపెట్టి, టెండర్ నిబంధనల్లో ఉద్దేశపూర్వక సడలింపులు చేసి తెలియని సంస్థలకు అనుకూలం కల్పించారన్నారు. సృష్టికి విరుద్ధంగా అసలు పాలే లేకుండా రసాయనాలను ఉపయోగించి తయారు చేసిన నెయ్యిని ఉపయోగించడం ద్వారా భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలయ పవిత్రతను దెబ్బతీసిన చర్యలు, అన్యమత ప్రచారం, డిక్లరేషన్ నిబంధనల ఉల్లంఘన, బ్రహ్మోత్సవాల సంప్రదాయాల పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలు గత పాలనలో చోటుచేసుకున్నాయన్నారు. ప్రస్తుతం సిబిఐ ఇచ్చిన 11 పేజీల నివేదికపై విస్తృత చర్చ జరగగా, ఎవరు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా దోషులను ఉపేక్షించకూడదని క్యాబినెట్ ఏకగ్రీవంగా నిర్ణయంతీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు

## ఢిల్లీకి నారా లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక సమావేశాలకు హాజరుకాబోతున్నారు. ఈ భేటీల ప్రధాన ఫోకస్ రాష్ట్ర అభివృద్ధి మరియు కేంద్ర,రాష్ట్ర నిధుల సమీకరణ కోసం ఆయన మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు ఆయన ఈ రోజు కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. నారా లోకేశ్ ఈ సమావేశాలలో కేంద్రానికి రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలను వివరించి, నిధుల సమీకరణ, కొత్త ప్రాజెక్టుల మంజూరీలపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు, కొత్త హైటెక్ సిటీల ఏర్పాట్లకు కేంద్ర సహకారం పొందేందుకు ప్రయత్నిస్తారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారుతాయని, కేంద్రం,రాష్ట్ర సమన్వయం ద్వారా కొత్త అవకాశాలు తెరవనున్నాయని పేర్కొన్నారు. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం సాయంత్రం పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో టిడిపి ఎంపీలకు తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎంపీ, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి ప్రసాద్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంటి శ్రీనివాసులు రెడ్డి, నంధ్యాల ఎంపీ బైరెడ్డి శబరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీలు స్పీకర్ ఓం బిర్లాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా టిడిపి ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్లమెంట్ సభా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు ఎంపీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. అలాగే తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన ఎంపీల అనుభవాలను స్పీకర్ ఓం బిర్లా ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. సభలో వారి పాత్ర మరింత బలోపేతం అయ్యేలా తాను అందించగల సహకారంపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా తొలిసారి పార్లమెంట్‌కు వచ్చిన ఎంపీలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని టిడిపి ఎంపీలు సంయుక్తంగా విజ్ఞప్తి చేయగా, అందుకు స్పీకర్ ఓం బిర్లా సానుకూలంగా స్పందించినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడేలా అందరి సహకారంతో సభా నిర్వహణ సాగాలని స్పీకర్ ఆకాంక్షించినట్లు ఎంపీలు వెల్లడించారు.

# అమరావతి అభివృద్ధికి లండన్ మోడల్స్ అధ్యయనం

నమూనాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఇతర ఉన్నతాధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లండన్‌లోని పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పి. నారాయణ నేతృత్వంలో ఉన్న బృందం లండన్‌లో పర్యటిస్తూ అక్కడి మాస్టర్ ప్లానింగ్, రవాణా వ్యవస్థలు, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విధానాలపై అవగాహన పెంచుకుంటోంది. లండన్ పర్యటనలో భాగంగా మంత్రి నారాయణ బృందం అధికారులతో సమావేశమై, శతాబ్దాల చరిత్ర కలిగిన నగరాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఎలా అభివృద్ధి చేశారన్న అంశాలను పరిశీలించింది. పట్టణ విస్తరణ, ప్రజా రవాణా వ్యవస్థలు, ఓపెన్ స్పేస్‌లు, పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై అక్కడి అధికారులు సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. అలాగే, ఒకప్పుడు విద్యుత్ కేంద్రంగా ఉన్న బాటర్సీ పవర్ స్టేషన్‌ను ఆధునిక వాణిజ్య, వినోద కేంద్రంగా ఎలా మార్చారన్న విధానాన్ని కూడా ఈ బృందం ప్రత్యక్షంగా పరిశీలించింది. ఇది రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి విజయవంతమైన ఉదాహరణగా భావిస్తూ, ఇలాంటి నమూనాలను అమరావతిలో కృష్ణా నది తీరంలో అమలు చేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. థేమ్స్ నది ఒడ్డున ఉన్న లండన్ ఐ వంటి పర్యాటక ఆకర్షణలను కూడా అధ్యయనం చేసిన ఈ బృందం, అమరావతిలో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రాజెక్టులను తీసుకురావాలన్న దిశగా ఆలోచనలు చేస్తోంది. ఈ అధ్యయనాల ద్వారా సేకరించిన అనుభవాన్ని అమరావతి మాస్టర్ ప్లాన్‌లో పొందుపరచి, భవిష్యత్తులో నగరాన్ని ఆర్థిక, పరిపాలనా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొనబడింది. లండన్ పర్యటన అనంతరం ఇతర దేశాల్లో కూడా అభివృద్ధి నమూనాలపై అధ్యయనం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. అమరావతి అభివృద్ధికి ఈ అంతర్జాతీయ అనుభవం కీలకంగా మారుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# అమెరికా టారిఫ్ తగ్గింపు ఆక్వా రంగానికి శుభవార్త

● 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ● టారిఫ్ తగ్గింపుతో రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం ● ఫ్రోజెన్ ష్రింప్ సహా సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ● యూరోప్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు స్థిరంగా కొనసాగుతున్న ఎగుమతులు ● రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం 50--58 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, బాండెడ్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 2025--26 రెండో అర్ధభాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్న స్థాయికి చేరుకునే అవకాశముందని చెప్పారు.

ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలోని లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 5--5.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 7--8 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ - 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు భారతీయ సముద్ర ఆహార ఎగుమతులు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయని, 2025--26 ప్రారంభంలో ష్రింప్ ఎగుమతుల్లో అమెరికేతర మార్కెట్ల వాటా సుమారు 57 శాతానికి చేరడం మార్కెట్ విభిన్నీకరణకు నిదర్శనమని అన్నారు. దేశంలో సముద్ర ఆహార ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ టారిఫ్ తగ్గింపు వరంగా మారుతుందని, ఎగుమతుల పునరుద్ధరణతో రాష్ట్రంలోని మత్స్య, ఆక్వా రంగాల్లో రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, స్థూల విలువ జోడింపు (+వాూ) కూడా మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వీూజుణూ అంచనాల ప్రకారం 2025--26 లో దేశవ్యాప్తంగా మొత్తం సముద్ర ఆహార ఎగుమతులు 14--15 లక్షల మెట్రిక్ టన్నులకు చేరే అవకాశముందని పేర్కొంటూ, మొత్తం మీద అమెరికా టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడం భారతీయ సముద్ర ఆహార ఎగుమతుల పునరుద్ధరణకు, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యరంగం స్థిరమైన అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని తెలిపారు.

## పది, ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ రాబోయే పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం సచివాలయం నుంచి రాష్ట్ర డైరెక్టర్ లావణ్య వేణి తో కలిసి రాష్ట్రంలోని డిప్యూటీ డైరెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు కేవలం 40 రోజులే సమయం ఉన్నందున, ప్రతి నిమిషాన్ని విద్యార్థుల ప్రగతికి వినియోగించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 'డి' గ్రేడ్ విద్యార్థులు 'సి'కి, గ్రేడ్ విద్యార్థులు 'బి'కి, అలాగే 'బి' గ్రేడ్ విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌కు చేరుకునేలా ఉపాధ్యాయులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన 'షైనింగ్ స్టార్', 'రైజింగ్ స్టార్' స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులతో క్షుణ్ణంగా చదివించాలని, ఇవి మంచి మార్కులు సాధించేందుకు కీలకంగా ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులందరూ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలపై ఇప్పటి నుంచే అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్న మంత్రి, వసతి గృహాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పారిశుధ్యంపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. హాస్టల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థిని కుటుంబ సభ్యుడిగా భావించి సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు తమ పరిధిలోని ఏఎస్ డబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలకు స్పష్టమైన దిశానిర్దేశం చేసి లక్ష్య సాధనకు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా అధికారులు, హాస్టల్ వార్డెన్లు పూర్తి అంకితభావంతో పని చేయాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.

# త్వరలోనే నంది అవార్డులు

● నంది నాటకోత్సవాలపై ప్రకటనకు చాన్స్ ● ఏప్రిల్ నుండి సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ● మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో లఘు చిత్రాలు రూపొందించిన యువ దర్శకులు, సాంకేతిక నిపుణులు, నటీనటులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా జనవరి 11న రాష్ట్రస్థాయిలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రతిష్టాత్మకంగా 'మా-ఎపి' ఆధ్వర్యంలో తెనాలిలో ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల నిర్వాహకుడు,మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకులు దిలీప్ రాజా కృషిని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై ప్రకటన చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని సినిమా రంగానికి కేంద్రబిందువుగా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. సామాజిక చైతన్యంతో కూడినటువంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకులు దిలీప్ రాజా ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలని నిరంతరం తపిస్తున్నారని అన్నారు. సినిమా రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులను మాత్రమే ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 203 షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలురాగా 2 వేల మంది నటీనటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ శకునాల తీసిన ' మహావృక్షం' ప్రథమ బహుమతిని పొందగా శ్రీకాకుళంకు చెందిన శ్రీనివాసరావు 'సింహాద్రి అప్పన్న' ద్వితీయ బహుతిని, పాలకొల్లుకు చెందిన నవీన్ కుమార్ ' అబద్దం వర్సెస్ నిజం' తృతీయ బహుమతిని పొందింది. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు లక్ష రూపాయల నగదును అందించారు. ఉత్తమ నటిగా సుజిత( మనం), ఉత్తమ కేరెక్టర్ నటిగా సాయి ప్రకర్ష ( అబద్దం వర్సెస్ నిజం) నటుడు పవన్ శర్మ( మన్ను-మిన్ను) బాలనటి హర్షతున్నీసా,యంగ్ టాలెంట్ రిత్విక్ రెడ్డి (అస్త్ర) త్రివిక్రమ్ (డెబ్యూ డైరెక్టరు ) విలన్ మీసాల భాస్కర్,తెలుగు స్క్రిప్ట్ పరిశీలకులు మంజులూరి లక్ష్మీపతి మాస్టర్, జగదీష్,దర్శకత్వం నరేష్ దోనె తదితరులను సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా దర్శకులు దిలీప్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఏపీ యువత అద్భుతాలు సృష్టించగలరని, ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. మరింత ప్రోత్సాహం అందిస్తే ఎవరెస్ట్ నైనా ఎక్కగలమనే దృఢ సంకల్పాన్ని విజేతల్లో నింపామని దిలీప్ రాజా పేర్కొన్నారు.




# అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఏపీ

● వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం ● త్వరలోనే రాష్ట్రమంతటా శిక్షణా తరగతులు ● ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు ● లంబసింగిలో కుంకుమ పువ్వు సాగుకు ప్రణాళికలు ● వ్యవసాయం, అనుబంధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు.. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. దీనిని సమర్థవంతగా అమలు చేస్తూ... 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, అనుబంధ శాఖలపై అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయం కల్పించాలన్నారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు ప్రకృతి సాగు చేయడం ద్వారా దాని వల్ల వచ్చే ఫలితాలను స్వయంగా తెలుసుకునేలా చేయాలన్నారు. ప్రకృతి సాగుకు సంబంధించి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటివి ఈ ఏడాది ఏప్రిల్ కల్లా వచ్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే జూన్ నాటికి రాష్ట్రమంతటా పూర్తి కావాలని ముఖ్యమంత్రి సూచించారు. సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతటా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సీఎం చెప్పారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో ఏపీ వ్యవసాయ ఉత్పత్తుల వాటా అధికంగా ఉండేలా చూడాలన్నారు.

**ఎల్‌నినో ఎదుర్కొనేలా ప్రణాళికలు**

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని... వర్షాభావ పరిస్థితులు నెలకొనే ప్రాంతాల్లో సంప్రదాయ పంటల స్థానంలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. రాయలసీమలో ఒకప్పుడు నీటి సమస్య ఉండేది... సమర్థ నీటి నిర్వహణతో ఈ ఏడాది ఆ సమస్యను తీర్చాం... అన్ని రిజర్వాయర్లు నింపడంతో సాగునీటికి లోటు లేకుండా చేశామన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం నేపథ్యంలో రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా..., అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు.

**ఇకపై ఆక్వా సాగు నమోదు తప్పనిసరి**

ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కల్టివేషన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్... ఇలా అన్ని అంశాలు అంతర్జాతీయ స్థాయిలో కోకో సిటీలో ఉండాలన్నారు. మామిడి, కోకో, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో అంతర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని... రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నప్పటికీ... ఎగుమతుల విషయంలో వెనకబడ్డామని, ఎగుమతులపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పీపీపీ విధానంలో లంబసింగిలో పెద్దఎత్తున కుంకుమపువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆక్వా సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్ట్‌ను రైతులకే ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

**పంటల ప్రాముఖ్యత తెలిసేలా ఫెస్టివల్స్**

కుప్పంలో ఫ్లవర్ ఫెస్టివల్ నిర్వహించినట్టే మన పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పలు ఫెస్టివల్స్ నిర్వహణకు ఆలోచన చేయాలని, దీంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విస్తృతం అవుతుందన్నారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి మన వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైల్ బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. హార్టీకల్చర్, ఆక్వాకు ఏపీ గమ్యస్థానంగా ఉందని... ఈ పంట, శాటిలైట్ సమాచారం ద్వారా దిగుబడి అంచనా వేసి, అందుకు అనుగుణంగా మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫ్రూట్ కవర్లతో మామిడికి మంచి నాణ్యత-ధర వచ్చిందని, జామ, దానిమ్మ వంటి పండ్ల తోటలకు ఈ విధానాన్ని అనుసరించేలా చూడాలని సీఎం చెప్పారు. ఫుడ్ క్లస్టర్ల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థలు త్వరితగతిన నెలకొల్పేలా సంప్రదింపులు జరపాలన్నారు. త్వరలో మామిడి ప్రాసెసింగ్ యజమానులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు పరిష్కరిద్దామని సీఎం చెప్పారు.

**పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్**

మార్కెట్ యార్డులు ఉన్నచోట రైతు బజార్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట రైతు బజార్లను ఆధునీకరించాలన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. సమీక్షలో డిజి రైతు బజార్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా కూరగాయలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే ఫార్మ్ మిషనరీ కోసం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను, కిసాన్ డ్రోన్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు తమకు అవసరమైన ట్రాక్టర్లు, డ్రోన్లు, గడ్డికోత మిషన్లు, పవర్ టిల్లర్లు, బేలర్లను బుక్ చేసుకుని సేవలు పొందవచ్చు. రాష్ట్రంలో మొత్తం 9,512 యంత్రపరికరాలను ఇందుకు సిద్ధంగా ఉంచారు. ఇకపై రైతులే నేరుగా ఈ క్రాప్‌ను నమోదు చేసుకునే వెసులుబాటుపై వారికి అవగాహన కల్పించాలని, అలాగే వారి సందేహాలు నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పిల్లో ఏఐని ఆవిష్కరించిన సీఎం

● భారత్‌లో తొలి వాయిస్-ఆధారిత బిల్లింగ్, అకౌంటింగ్ ఏఐ ఏజెంట్ ● చిన్న మధ్యతరహా వ్యాపారాలకు ఉపయుక్తంగా ఉంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ : చిన్న మరియు మధ్యతరహా వ్యాపార యజమానులకు శక్తినిచ్చే తదుపరి తరం వాయిస్-ఆధారిత బిల్లింగ్ మరియు అకౌంటింగ్ ఏఐఏజెంట్ ' పిల్లో ఏఐ 'ను ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఈ చారిత్రక ఆవిష్కరణ, స్థానిక వ్యాపారులు మరియు చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు అత్యాధునిక కృత్రిమ మేధస్సు పరిష్కారాలను చేరువ చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా నిలుస్తుంది. సందర్భంగా ముఖ్యమంత్రి . చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,"పిల్లో ఏఐ రోజువారీ వ్యాపార ప్రక్రియలను సులభతరం చేయడంలో సాంకేతికత ఎలా ఉపయోగపడుతుందో చూపించే ఉత్తమ ఉదాహరణ. ఇలాంటి సాధనాలు చిన్న వ్యాపారాలు మరియు ఉద్యములకు తమ ఆర్థిక వ్యవహారాలను సులభంగా నిర్వహించేందుకు, పారదర్శకతను పెంచేందుకు మరియు డిజిటల్ వృద్ధి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఆంధ్రప్రదేశ్ దృష్టిని బలపరచేందుకు తోడ్పడతాయి," అని అన్నారు.పిల్లో ఏఐ సహ-వ్యవస్థాపకుడు, ముత్తవరపు సురేష్, రామ్ మోహన్ మాట్లాడుతూ పిల్లో ఏఐ ద్వారా వ్యాపార యజమానులు తమ స్వంత మాతృభాషలో మాట్లాడటం ద్వారా బిల్లులు తయారు చేయడం, లావాదేవీలు నమోదు చేయడం, నివేదికలు పొందడం మరియు ఖాతాలను నిర్వహించడం చేయగలరు. అకౌంటింగ్‌పై ప్రత్యేక పరిజ్ఞానం లేకుండా లేదా క్లిష్టమైన సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా రూపొందించబడిన ఈ యాప్, సమయం ఆదా చేయడంతో పాటు శ్రమను తగ్గించేందుకు ఉద్దేశించబడిందని వివరించారు.,కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా పిల్లో ఏఐ లో మొదటి ఇన్వాయిస్‌ను వాయిస్ కమాండ్ ద్వారా రూపొందించి, సహజ భాషలో సంభాషణలు ఎలా తక్షణమే వాస్తవ వ్యాపార చర్యలుగా మారుతాయో ప్రదర్శించారు.పిల్లో ఏఐ వ్యవస్థాపకుడు, సాయి ప్రణీత్ జి మాట్లాడుతూ,"చిన్న వ్యాపారాల్లో బిల్లింగ్ మరియు అకౌంటింగ్ పట్ల ఉన్న భయం మరియు క్లిష్టతను తొలగించడమే పిల్లో ఏఐ లక్ష్యం. ఏఐ మరియు ఇంటరాక్టివ్ సంభాషణల ద్వారా ప్రతి వ్యాపారి ధైర్యంగా తమ వ్యాపారాన్ని నిర్వహించి వేగంగా ఎదగాలనుకుంటున్నాం. ఇదే ఆంధ్రప్రదేశ్ మరియు భారతదేశం డిజిటల్‌గా శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా మారే ప్రయాణానికి మా వంతు సహకారం," అని తెలిపారు.పిల్లో ఏఐ సహ-వ్యవస్థాపకుడు, రామ్ మోహన్ లోచర్ల మాట్లాడుతూ,"ఇప్పటికీ లక్షలాది చిన్న వ్యాపార యజమానులు ఖరీదైనవి, క్లిష్టమైనవి మరియు భయపెట్టే విధంగా ఉన్న సిస్టమ్‌ల కారణంగా మానవీయ లెక్కలపై ఆధారపడుతున్నారు. పిల్లో ఏఐ దీన్ని పూర్తిగా మార్చేందుకు రూపొందించబడింది. స్క్రీన్‌లు, పేపర్‌వర్క్ లేదా మధ్యవర్తుల అవసరం లేకుండా, కేవలం వాయిస్ సంభాషణలతో వ్యాపార ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే అవకాశం ఇస్తుంది," అన్నారు.క్లిష్టతకు బదులు సంభాషణను తీసుకువస్తూ, పిల్లో ఏఐ పేపర్‌వర్క్ కాకుండా వాయిస్ ఆధారంగా నడిచే వ్యాపారాల భవిష్యత్తుకు పునాది వేస్తోంది. విస్తృత స్థాయిలో, సమగ్రతతో రూపొందించబడిన ఈ ప్లాట్‌ఫారమ్, భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పారిశ్రామికవేత్తలు శక్తినివ్వడానికి సిద్ధంగా ఉందని వివరించారు. ఏపీ సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిఎస్ విజయానంద్ మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు, , పిల్లో ఏఐ సహ-వ్యవస్థాపకుడు, ముత్తవరపు సురేష్, రామ్ మోహన్ అలాగే పిల్లో ఏఐ పెట్టుబడిదారులు హాజరయ్యారు.

## విశాఖ రైల్వే జోన్‌పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక..




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం కేంద్రంగా రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సంబంధిత ఉన్నతాధికారులు రైల్వే బోర్డుకు నివేదించారు. అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు...దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో పనిచేసేందుకు రైల్వే సిబ్బంది అనూహ్య స్పందన కనబర్చారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసేందుకు 398 మంది ఆప్షన్ ఇవ్వగా, విద్యుత్-2,013, సిగ్నల్, టెలికాం-430, అకౌంట్స్-238, సెక్యూరిటీ-175, మెడికల్-132, పర్సనల్-856, ఆపరేటింగ్-826, కమర్షియల్-408, మెకానికల్ విభాగానికి అత్యాధికంగా 2,836, సాధారణ పరిపాలన-185, స్టోర్స్-459, గణాంకాలు, వెహికల్ డ్రైవర్ పోస్టులకు ఒక్కరూ కూడా ఆసక్తి కనబరచలేదు. కాగా భద్రతా విభాగంలో పనిచేసేందుకు కేవలం ఒకే ఒక్కడు ఆప్షన్ ఇవ్వడం గమనార్హం. మొత్తంగా 8,957 మంది సిబ్బంది దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో పనిచేసేందుకు తమ తమ ఆప్షన్ లను ఇచ్చారు. మొదటి ప్రాధాన్యత కేటగిరీలో 76 మంది, రెండో ప్రాధాన్యత కేటగిరీలో 34 మంది, మూడో ప్రాధాన్యత కేటగిరీలో అత్యధికంగా 455 మంది ఉద్యోగులు ఆప్షన్స్ దాఖలు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# పది, ఇంటర్‌లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి

● 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం ● యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి ● వార్డెన్‌ల పనితీరు, హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థుల నుంచి అభిప్రాయాల సేకరణ ● తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ వసతి, భోజన సౌకర్యం ● సోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి డా.స్వామి సమీక్ష





అమరావతి, ఫిబ్రవరి 03లి పది, ఇంటర్ పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే అంశంపై మంత్రి సమీక్ష చేశారు. ముందుగా గత ఏడాది పరీక్ష ఫలితాలను జిల్లాల వారీగా జిల్లాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని హాస్టల్స్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి ట్యూటర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. విద్యార్థుల చేత రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ పుస్తకాలు చదివించాలి.విద్యార్థులకు వార్డెన్ లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి, ఎంసెట్, ఐఐటీ నీట్ కి దరఖాస్తు చేయించాలి. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ ప్రతి జిల్లాలో ఒక చోట వసతి, భోజన సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలి. మెనూ, వార్డెన్ ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థుల నుంచి అభిప్రాయాల సేకరిస్తున్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. నిర్మాణ పనుల్ని డీడీలు పర్యవేక్షించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారుల్ని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి బి. లావణ్య వేణి, అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● ఉత్తర్వులు జారీచేసిన కూటమి ప్రభుత్వం ● ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.105 కోట్లు మంజూరు ● ఈ నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధి ● బీసీ బిడ్డలకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్యే లక్ష్యం ● నేడు సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖపై సమీక్ష : మంత్రి సవిత



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. రాజధాని అమరావతి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మరికొద్ది రోజుల్లో 2026-27 బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోతున్న పథకాలు, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు రాబట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26కు సంబంధించి రూ.20 కోట్ల మేర సాస్కి నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రంలో 238 హాస్టళ్లలో మరమ్మతులకు వినియోగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట రూ.60 కోట్ల సాస్కి నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ రూ.25 కోట్లను హాస్టళ్ల మరమ్మతుల కోసం విడుదల చేశామని, ఇలా ఏడాదిలో రూ.105 కోట్లను హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి వెచ్చించామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ రుచికరంగా అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కుక్ లు, కమాటీలను నియమించామన్నారు. సన్న బియ్యంతో బీసీ బిడ్డలకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నేడు సీఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం**

రాబోయే బడ్జెట్ నేపథ్యంలో సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో పథకాల అమలు, అభివృద్ధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో బీసీల అభ్యున్నతికి అవసరమైన నిధులు రాబట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజుల సమయం ఉందని, ఈ ఏడాది నిధుల విడుదల విషయమై సీఎం చంద్రబాబుకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి అమలు చేసిన పథకాలను, బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.
అభివృద్ధి

రామాయపట్నం పోర్టును పరిశీలించిన

# సింగపూర్ ప్రతినిధులు





సూర్యప్రతినిధి, ఒంగోలు : అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో సింగపూర్ భాగస్వామ్యం పై కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై 2025లో తన సింగపూర్ పర్యటన సందర్భంగా అక్కడి పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. అందులో భాగంగా సింగపూర్ ప్రతినిధుల బృందంలో సింగపూర్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ తరపున ఎకనామిక్ కన్సల్టెంట్ చువా ( రిటైర్డ్ ), సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్ప్రైస్ తరపున థాయ్, నిషా, వాణిజ్య - పరిశ్రమల శాఖ తరపున ఫ్రాన్సిస్ లు అమరావతి ఎకనామిక్ రీజియన్ లో భాగంగా ప్రకాశం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వీరు వచ్చారు. ప్రకాశం జిల్లాలోని రామయపట్నం పోర్టును సందర్శించారు. ఏపీలోని పోర్టులను, ముఖ్యంగా రామాయపట్నం వంటి కొత్త పోర్టులను అభివృద్ధి చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా తీర ప్రాంతంలో కీలకమైన ఈ పోర్టు నిర్మాణ పురోగతిని పరిశీలించి నిర్వహణ సామర్థ్యం, లభించే ఉపాధి అవకాశాలు, విస్తరణ ప్రణాళికలు, దీని ఆధారంగా చుట్టుపక్కల జరిగే అభివృద్ధి, పోర్టుకు అనుసంధానమైన రోడ్డు, రైలు రవాణా సౌకర్యాల గురించి పోర్టు అధికారులతోనూ, భూ సేకరణ అధికారులతో చర్చించారు. ఆ వివరాలను అధికారులు తెలియజేయగా సింగపూర్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ తీరప్రాంతం వెంబడి ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సింగపూర్‌లోని ట్యూస్ పోర్ట్ మోడల్‌ను ఇక్కడ అమలు చేయాలని యోచిస్తోంది.
ఈరామాయపట్నం పోర్టుకు సంబంధించిన మొదటి విడత పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ రాజబాబు కూడా ఈ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
సింగపూర్‌కు చెందిన సంస్థలు ఆటోమేషన్, గ్రీన్ పోర్ట్ వ్యూహాలు మరియు రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతను ఇక్కడ అందించే అవకాశం ఉంది. రామాయపట్నం పోర్టులో కార్యకలాపాలు ప్రారంభమైతే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

# రోడ్డు ప్రమాదాల్లో ఏటా 8 వేల మంది మృతి

● అందులో సగం ద్విచక్రవాహనదారులే ● 2020-2025 నవంబరు వరకు 1,20,657 రోడ్డు ప్రమాదాలు ● అందులో 59,724 ద్విచక్ర వాహన ప్రమాదాలే ● మితిమీరిన వేగం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణాలు



అమరావతి : ఏ వైపు నుంచి ప్రమాదం పొంచి ఉందో, ఎప్పుడు ఎవరి ప్రాణం ఎలా పోతుందో అని ఎవరూ చెప్పలేని పరిస్థితి. బైక్‌పై రోడ్డెక్కిన మనిషి ఇంటికి వచ్చేదాక ఆ కుటుంబ సభ్యులకు అదో పెద్ద ఆందోళనే. రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్రవాహనదారులేనని సంబంధిత గణాంకాలు తెలుపుతున్నాయి. మితిమీరిన వేగం, హెల్మెట్ పెట్టుకోవాలన్న స్పృహ కూడా లేకపోవడమే శాపాలవుతున్నాయని నిపుణులు తెలుపుతున్నారు.ప్రాణం విలువ బంధాన్ని కోల్పోయిన ఆ కుటుంబానికి మాత్రమే తెలుస్తుంది. కాస్త జాగ్రత్తగా ఉండని ఏమరపాటు నిర్లక్ష్యం అంతులేని విషాదాన్ని నింపుతుంది. నిండు నూరేళ్ల జీవితాన్ని హరిస్తుంది. వారిని ప్రేమించే వారిని, వారిపై ఆధారపడ్డ వారిని సుడిగుండంలోకి నెట్టేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఏటా సగటున 8 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో 50 శాతం ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. తలకు బలమైన గాయాలవ్వడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. బైక్ నడిపేవాళ్లు, వెనక కూర్చొన్న వాళ్లు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినా, ప్రాణాలు నిలబడతాయని తెలిసినా ఇంకా చాలా మంది నిర్లక్ష్యంగానే ఉంటున్నట్లు, ఏమవుతుందిలే అన్న ధీమా వారి ప్రాణాలను బలిగొంటోంది. హెల్మెట్ ధరించకపోవటం వల్ల రాష్ట్రంలో ఏటా సగటున 2,500-3,000 ప్రాణాలు రోడ్డుపాలవుతున్నాయి.కారణాలివే: అతి వేగం కారణంగానే ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. మితిమీరిన వేగంతో బండి నడిపేటప్పుడు ఆకస్మికంగా వాహనాన్ని అదుపు చేయడం కష్టమవుతోంది. దీంతో తీవ్ర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బైక్ డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్లో మాట్లాడటం, మద్యం మత్తులో వాహనం నడపటం, నిబంధనలు సరిగ్గా పాటించకపోవడం కూడా ప్రమాదాలను సంఖ్యను పెంచుతున్నాయి. ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు ఎక్కువ యాక్సిడెంట్లు చోటు చేసుకుంటున్నాయి. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించాలంటే ఎంత వేగంతో వెళ్లాలనేది కచ్చితంగా అంచనా వేయలేకపోవటం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయటం వంటివి ఘటనల సంఖ్యను పెంచుతున్నాయి.రాష్ట్రంలో 2020 నుంచి 2025 నవంబరు వరకూ 1,20,657 రోడ్డు ప్రమాదాలు జరగగా అందులో 59,724 (49.49 శాతం) ద్విచక్ర వాహన ప్రమాదాలే. ఆరేళ్ల గణాంకాలు విశ్లేషిస్తే సగటున ప్రతి గంటకూ రెండు నుంచి, మూడు ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. వాటిలో ఒకటి ద్విచక్ర వాహన ప్రమాదం. 2025లో నవంబరు 30 వరకూ రాష్ట్రంలో 18,837 ప్రమాదాలు జరగ్గా 8,466 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో దాదాపు 45 శాతానికి పైగా ప్రమాదాలు, ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనాలతో చోటు చేసుకున్నవే. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు కనీసం ఒక్క మరణమైనా చోటు చేసుకునే ముప్పు అధికంగా ఉంటోంది.9 ముప్పులు ప్రమాదకరంగా ఓవర్‌టేకింగ్ చేయటం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ వాహన నిర్వహణ సరిగ్గా లేకపోవడం ఎక్కువ దూరం బైక్‌పై ప్రయాణించటం వల్ల అలసిపోవటం మంచు కమ్మేసిన సందర్భాల్లో ముందున్న వాహనాలు సరిగ్గా కనిపించకపోవటం రాత్రి వేళల్లో రహదారులు సరిగ్గా కనిపించకపోవటం జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహనం నడిపేటప్పుడు లేన్ డిసిప్లేన్ పాటించకపోవటం వ్యతిరేక దిశలో వాహనాలు నడపటం నైపుణ్యం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడపటం అలా చేస్తే 11,139 మంది సేఫ్! 2020 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లో 16,141 మంది మృతి చెందారు. అందులో 11,139 మంది (69.01 శాతం) ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించలేదు. తలకు బలమైన గాయాలవడం వల్లే వారు ప్రాణాలు కోల్పోయారు. శిరస్త్రాణం ధరించుంటే ఆ ప్రాణాలన్నీ దక్కేవి. 11,139 మందిలో 7,765 మంది బైక్ నడిపే వారు కాగా, 3,374 మంది వెనక సీట్లో కూర్చొన్న వారు. బైక్ నడిపేవారికే కాదు, వెనక కూర్చొన్న వారు కూడా హెల్మెట్ ధరించటం ఎంత కీలకమో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రమాదానికి గురై బైక్ మీద నుంచి కింద పడిపోయినప్పుడు తల రోడ్డు పక్కన ఉన్న డివైడర్ లేదా పేవ్‌మెంట్‌ను ఢీకొడితే ప్రాణాపాయం ఎక్కువ. ఇలాంటి సందర్భాల్లో హెల్మెట్ రక్షణ కీలకం.ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలు తలకు గాయాలవ్వటం వల్లే సంభవిస్తున్నాయనేది పోలీసులు, రవాణా శాఖాధికారుల మాట. తలపై ఓ మోస్తరు దెబ్బ తగిలినా లోపలి భాగంలో రక్తస్రావమయ్యే ప్రమాదముంది. ఇది ప్రాణాంతకమవుతోంది. ప్రాణాలతో బయటపడ్డా కొన్ని సందర్భాల్లో నెలల తరబడి కోమాలోనే ఉండాల్సి వస్తోంది. 2025లో విజయవాడ కమిషనరేట్ పరిధిలో గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 366 మంది మృతి చెందగా అందులో 209 మంది ద్విచక్ర వాహన ప్రయాణికులే. వీరిలో ఎక్కువ మంది ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించలేదు. ప్రాణనష్టం అధికంగా ఉండటానికి ఇదే కారణమైంది.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

## సెక్యూరిటైజేషన్ యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "Au స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఓల్స్ ఏప్రిల్ 2024 నుండి విలీనం అయిందని అన్ని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. కింద సంతకం చేసిన వ్యక్తి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి. రుణ ఖాతా NPA గా మారినందున, "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు (సమిష్టిగా "రుణగ్రహీతలు" అని పిలుస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజుల్లోపు మొత్తం మొత్తాన్ని డిపాజిట్ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వేలం నుండి మొత్తాన్ని తిరిగి పొందుతారు. అందువల్ల రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తం రుణ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని మీకు తెలియజేయబడింది, లేకుంటే ఆ చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకానికి స్వాధీనం చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉంటారు.
ఈ నోటీసు అందిన తర్వాత, చట్టం, 2002లోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ రుణదాత ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయకుండా మీరు నిషేధించబడ్డారని మరియు నిరోధించబడ్డారని రుణగ్రహీతలు గమనించాలి.
వేలం నోటీసు ప్రచురించబడటానికి ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన తర్వాత రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకోవడానికి అర్హులు అవుతారని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) r/w నియమం 3(5) వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షిస్తారు, ఆ తర్వాత అది ఉనికిలో ఉండదు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం |
|---|---|
| (Loan A/C No.) 22630000013317, కొట్టల రాంబాబు, కొట్టల సత్యవతి | 27-Aug-25 Rs. 902,892/- 26-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల రెండు వేల ఎనిమిది వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని, విజ్జేశ్వరం గ్రామం, విజ్జేశ్వరం గ్రామ పంచాయతీ ప్రాంతంలో, ఆర్ఎస్ నెం. 48/1 బి క్రింద ఉన్న, 242 చదరపు గజాలు అంటే 202.34 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై ఉన్న డి. నెం. 3-81 గల ఆర్‌సిసి భవనం, ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతలతో ఉంది.

| | |
|---|---|
| (Loan A/C No.) 22660000081737, సయ్యద్ దిల్‌షాద్, సయ్యద్ ఖాజారహతుల్లా | 27-Aug-25 Rs. 717,424/- 26-ఆగస్టు-25 నాటికి ఏడు లక్షల పదిహేడు వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని, అనుమసముద్రం పేట మండలం, అనుమసముద్రం గ్రామ పంచాయతీ, అనుమసముద్రం గ్రామం, సర్వే నెం. 93-బి మరియు ఇంటి నెం. 1 ఎ - 352లో ఉన్న, 20.05 అంకణములు లేదా 160.4 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలం, మరియు ఆ స్థలంలో నిర్మించిన 352 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఆర్.సి.సి భవనం (గ్రౌండ్ ఫ్లోర్), ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 352, విద్యుత్ సర్వీస్ నెం. 3411413001273, ఈ అన్నింటిపై పూర్తి హక్కులు, అన్ని సులభతర హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 22660001012812, బండ్ల నాగమ్మ, బండ్ల నాగరాజ | 27-Aug-25 Rs. 646,840/-26-ఆగస్టు-25 నాటికి ఆరు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా, పీలేర్ సబ్ డివిజన్, సదుం మండలం, బూరగమండ గ్రామ పంచాయతీ, బూరగమండ గ్రామం, కురవపల్లి ప్రాంతంలోని డ్రై సర్వే నెం. 248/2లో గల స్థలంలో నిర్మించిన భవనం, డోర్ నెం. 4-17, దీనికి తూర్పు పడమర 25 అడుగులు లేదా 7.668 మీటర్లు, ఉత్తర దక్షిణం 19 అడుగులు లేదా 5.828 మీటర్ల కొలతలతో ఉన్న 52.77 చదరపు గజాల ఖాళీ స్థలం పూర్తిగా మరియు ఆ స్థలంలో తూర్పు నుండి పడమర 25 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 19 అడుగుల కొలతలతో ఉన్న 475 చదరపు అడుగుల భవనం పూర్తిగా మరియు ఆ భవనానికి అమర్చిన తలుపులు, కిటికీల చట్రాలు, పెరటి నేల, అసెస్‌మెంట్ నెం. 278, విద్యుత్ మీటర్ నెం. 5712303000393 మరియు ఆ భవనంలోని అన్ని స్థిరమైన వస్తువులు మరియు అమరికలు.

| | |
|---|---|
| (Loan A/C No.) 22660001040178, బొలుసుపాటి మస్తాన్, బొలుసుపాటి బసవ నాగేంద్రం | 27-Aug-25 Rs. 1,068,319/- 26-ఆగస్టు-25 నాటికి పది లక్షల అరవ ఎనిమిది వేల మూడు వందల పంతొనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామపంచాయతీ ప్రాంతంలో మంగళగిరి సబ్ రిజిస్ట్రీ గుంటూరు జిల్లా సరిహద్దులో ఉన్న డోర్ నెం 238/Cలో 96.8 చదరపు గజాల స్థలంలో RCC భవనం యొక్క ఆస్తి

| | |
|---|---|
| (Loan A/C No.) 22660001434437, కర్లగుంట చినబాబు, కర్లగుంట కిష్టమ్మ | 27-Aug-25 Rs. 542,046/- 26-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల నలభై రెండు వేల నలభై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సైదాపురం మండలం, జోగిపల్లి గ్రామ పంచాయతీ, జోగిపల్లి గ్రామం, సర్వే నెం. 61-2, వార్డు నెం. 8, అరుంధతీయవాడలో గల 12.45 అంకణములు లేదా 99.6 చదరపు గజాల విస్తీర్ణంలో, నిర్మించబడిన ఏసీసీ షీట్ ఇంటి అసెస్‌మెంట్ నెం. 74, దీని విస్తీర్ణం 5.75 అంకణములు లేదా 414 చదరపు అడుగులు. 12.45 అంకణములు లేదా 99.6 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 5.75 అంకణములు లేదా 414 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఏసీసీ షీట్ ఇల్లు, మరియు ఆ ఇంటికి అమర్చిన విద్యుత్ సర్వీస్ నెం. 3112312000233, ఉమ్మడి రాకపోకల హక్కులు, అన్ని సులభతర హక్కులు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 22660001284158 & 24660000203926, డి నవీన్, వి ఎస్ లహరి | 27-Aug-25 Rs. 698,302/- & 393,461/- 26-ఆగస్టు-25 నాటికి ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల రెండు రూపాయలు మాత్రమేమరియు మూడు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, ఇరాల మండలం, బొమ్మసముద్రం గ్రామ పంచాయతీ, మోడి గోలం కనిపాకం గ్రామ లెక్కల పరిధిలోని, తిరువంపల్లె సర్వే నెం. 99/1లో గల మొత్తం 840 చదరపు అడుగులు లేదా 93.33 చదరపు గజాల స్థలంలో ఉన్న, డోర్ నెం. 2-134 గల ఆర్‌సిసి పైకప్పు నివాస భవనానికి సంబంధించిన స్థిరాస్తి మొత్తం. ఈ స్థలం మరియు భవనం యొక్క కొలతలు: ఉత్తర-పడమర 30 అడుగులు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 28 అడుగులు లేదా 8.54 మీటర్లు. ఈ స్థలంలో - 608 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్, 332.28 చదరపు అడుగుల మొదటి అంతస్తు మరియు 100 చదరపు అడుగుల రెండవ అంతస్తు ఉన్నాయి. సరిహద్దులు:

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000022666, దొవరి జ్యోతిబాబు, దొవరి బుజ్జి | 01-Sep-25 Rs. 486,344/-01-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా , అవనిగడ్డ ఉప జిల్లా , అవనిగడ్డ మండలం , తుంగలవారిపాలెం గ్రామపంచాయతీ , వేకనూరు గ్రామం , సర్వే డోర్ నెం: 53/2, డోర్ నంబర్ : 4-9 , విస్తీర్ణం : 145-2 చ.గజాలు RCC దాబా

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000033875, మల్లిఖార్జునయ్య మన్నెం, మన్నెం నాగమణి | 01-Sep-25 Rs. 1,198,352/-01-సెప్టెంబర్-25 నాటికి పదకొండు లక్షల తొంబై ఎనిమిది వేల మూడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కడప జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, చిట్వేల్ సబ్-డిస్ట్రిక్ట్, పెనగలూరు మండలం, కాకర్లవారి గ్రామ పంచాయతీ పరిధిలోని, సర్వే నెం. 1030/2N1లోని పొండలూరు పొలాల్లో, 0-02 సెంట్లు మరియు 500 చదరపు లింకులు / 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో నిర్మించబడనున్న, 78.50 చదరపు మీటర్ల నిర్మాణ విస్తీర్ణం గల నిర్మాణంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య స్థల విస్తీర్ణం 0-02 సెంట్లు మరియు 500 చదరపు లింకులు / 121 చదరపు గజాలు. ప్రతిపాదిత గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ విస్తీర్ణం 78.50 చదరపు మీటర్లు.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000047749, యస్ కనగవల్లి, యస్ రమేష్ | 01-Sep-25 Rs. 626,978/- 01-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా - చిత్తూరు రెవెన్యూ జిల్లా - కార్వేటి నగరం సబ్ డిస్ట్రిక్ట్ - ఎస్.ఆర్.పురం మండలం - కటికపల్లి గ్రామం ఖాతాలు - ఒయిలిగుండ్లపల్లె ఎస్.టి. కాలనీ గ్రామకంఠం సర్వే నెం. 224/16లో 96.44 చదరపు గజాల స్థలం - సరిహద్దులు: తూర్పు నుండి పడమర వరకు: 31 అడుగులు లేదా 9.448 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం వరకు: 28 అడుగులు లేదా 8.534 మీటర్లు. మొత్తం 96.44 చదరపు గజాల స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000051081, కె విజయ, కె దిల్లి | 01-Sep-25 Rs. 547,829/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా - బంగారుపాలెం ఉపజిల్లా మరియు మండలం - కోడలమడుగు GP - కీరమండ గ్రామ ఖాతాలు -కోడలమడుగు గ్రామం - సై.నం. 130/2A - సరిహద్దులో ఉంది: ఎసి.0.10 సెంట్లు లేదా 4360 చ.అ.లు లేదా 485 చ.గజాల సైట్

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000072181, సోడిమల్ల రమేష్, సోడిమల్ల జ్యోతి | 01-Sep-25 Rs. 939,786/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి బేరింగ్ నెం. 9-18, ముసునూరు గ్రామం, ముసునూరు పంచాయతీ, ముసునూరు మండలం, నుజ్విడ్ సబ్ రిజిస్ట్రీ, ఏలూరు జిల్లాలో ఉన్న ఆర్.ఎస్.నెం. 448/2లో గల 145-2 చదరపు గజాల విస్తీర్ణం. తూర్పు నుండి పడమరకు 39.06 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 33.02 అడుగుల కొలతలతో, మొత్తం 598.50 చదరపు అడుగుల విస్తీర్ణం గల స్థలం, దానిపై ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ఉండే నిర్మాణాలతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000081044, గొల్లపల్లి వెంకటేష్, గొల్లపల్లి వాసుకి | 01-Sep-25 Rs. 495,537/- 01-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎన్టీఆర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, చందర్లపాడు మండలం, పోపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పోపూరు గ్రామంలోని ఆర్ఎస్ నెం. 213లో ఉన్న, డోర్ నెం. 1-111, అసెస్‌మెంట్ నెం. 113 గల భవనంతో కూడిన 193.6 చదరపు గజాల స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000115172, డి అంజప్ప, పి మల్లిక | 01-Sep-25 Rs. 350,077/- 01-సెప్టెంబర్-25 నాటికి మూడు లక్షల యాభై వేల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా - పలమనేరు ఉప-జిల్లా - చిత్తూరు జెడ్.పి - పలమనేరు మండలం మరియు ఎం.పి - పెంగరగంట గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు - మర్రిమాకులపల్లి గ్రామం ఇంటి నెం.: 9-37/సి అసెస్‌మెంట్ నెం.: 768- సర్వే నెం. 33-3 - సరిహద్దులు: దీని మధ్యలో తూర్పు నుండి పడమరకు 22 అడుగులు లేదా 6.705 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణంకు 26 అడుగులు లేదా 7.924 మీటర్ల కొలతలతో, 572 చదరపు అడుగులు లేదా 63.55 చదరపు గజాల స్థలం, తూర్పు నుండి పడమరకు 22 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణంకు 26 అడుగుల కొలతలతో 572 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి భవనం, దానితో పాటు నిర్మాణాలు మరియు అమరికలతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000275699, కకడ సత్తిబాబు, కకడ రాజారత్నం | 01-Sep-25 Rs. 1,056,622/- 01-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సిరిపురం గ్రామం, యలమంచిలి మండలం, ప్రత్తిపాడు ఎస్.ఆర్.ఓ, గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లాలో ఉన్న గ్రామకంఠం సర్వే నెం. 152/2, 6వ బ్లాక్‌లో గల డోర్ నెం. 6-179, అసెస్‌మెంట్ నెం. 552 కలిగిన స్లాబ్ టెర్రస్ ఇంటితో పాటు 144.22 చదరపు గజాలు లేదా 121.14 చదరపు మీటర్ల స్థలం. సరిహద్దులు: పై సరిహద్దుల లోపల, సాధారణ మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన స్లాబ్ టెర్రస్ ఇంటితో పాటు 144.22 చదరపు గజాలు లేదా 121.14 చదరపు మీటర్ల స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000358744, ఎందురువల్లి దేవసేనమ్మ, ఎందురువల్లి పెంచలయ్య | 01-Sep-25 Rs. 900,055/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఐదు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దగ్గుబల్లి మండలం, పెద్దాపుతేడు గ్రామ పంచాయతీ పరిధి, పెద్దాపుతేడు గ్రామం, సర్వే నెం. 282-2-దీ, బ్లాక్ నెం. 02, అరుంధతీవాడ ప్రాంతంలో ఉన్న, ఇంటికి మరియు స్థలానికి అసెస్‌మెంట్ నెం. 407 గల స్థిరాస్తికి సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 15 అంకణములు లేదా 120 చదరపు గజాల స్థలం, దానిలో 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు, దానిలోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు, అందులో ఉన్న అన్ని సులభతర హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000382837, మర్రిబోయిన వెంకటరావు, మర్రిబోయిన రమణ | 01-Sep-25 Rs. 793,627/-01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా - చీమకుర్తి ఎస్.ఆర్. - చీమకుర్తి మండలం - ఇలపావులూరు గోనెవారిపాలెం గ్రామం - ఇలపావులూరు గ్రామం సర్వే నెం. 6 - వార్డు నెం. 2 - అసెస్‌మెంట్ నెం. 32 - ఇంటి నెం. 1-62 - 264.44 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇంటి స్థలం, దీనికి సరిహద్దులు: సరిహద్దుల లోపల 2380 చదరపు అడుగులు లేదా 264.44 చదరపు గజాలు లేదా 33.05 గజాలు లేదా 221.1 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం, దానిలో అన్ని అమరికలు మరియు సులభతర హక్కులతో కూడిన 575 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం ఉంది.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000503232, గొల్ల హరి బాబు, గొల్ల భాగ్య లక్ష్మీ | 01-Sep-25 Rs. 742,032/- 01-సెప్టెంబర్-25 నాటికిఏడు లక్షల నలభై రెండు వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా - తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా లియాక - గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ - మనుబోలు మండలం - వీరమొల్లి గ్రామపంచాయతీ ప్రాంతం -వడ్లపూడి మజర - రాజవోలుపాడు గ్రామ సర్వే నెం. 252 -అసెస్‌మెంట్ నెం. 816 - ఇల్లు మరియు ఖాళీ స్థలం -అం.20.20201202016 చదరపు గజాల స్థలం మరియు దానిలో 216.6 చదరపు అడుగుల =జజ హౌస్ మరియు 127 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. ఌజ నం. 3521528000155 మొదలైన వాటితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కూడిన ACC ఇల్లు.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000503522, షేక్ ఇస్మాయిల్, షేక్ హబిబి | 01-Sep-25 Rs. 613,978/- 01-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల పదమూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రెవెన్యూ జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్, ఇస్కాపాలెం గ్రామ పంచాయతీ పరిధి, ఇస్కాపాలెం మజరా, వద్దిపాలెం గ్రామం, సర్వే నెం. 391-1, అసెస్మెంట్ నెం. 1126, ఇంటి నెం. 1-26లో గల 16 అంకణములు లేదా 128 చదరపు గజాల స్థలంలో, 396 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్లతో నిర్మించిన ఇల్లు. ఈ క్రింది సరిహద్దుల లోపల: ఈ సరిహద్దుల లోపల ఉన్న 16 అంకణములు లేదా 128 చదరపు గజాల స్థలంలో, 396 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్లతో నిర్మించిన ఇల్లు మరియు బాత్రూమ్, అందులో అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, కరెంట్ సర్వీస్ నెం. 3724414000492, సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ ఉపకరణాలు, వైరింగ్ మొదలైన వాటితో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో కూడిన స్థిరాస్తి.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000504280, యానదయ్య యానాదయ్య, కొండూరు లక్ష్మీ | 01-Sep-25 Rs. 1,014,206/- 01-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల పద్నాలుగు వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ పరిధి, జువ్వలదిన్నె మజరా పాతకడపాలెం గ్రామం, సర్వే నెం. 969-2, అసెస్‌మెంట్ నెం. 1059 గల స్థిరాస్తి, ఇందులో 192 చదరపు గజాల స్థలంలో 432 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు ఉంది, దీనికి సరిహద్దులు: (సరిహద్దుల వివరాలు) 192 చదరపు గజాల స్థలంలో 432 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు గల ఇల్లు.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000541959, కరణం ప్రమీలమ్మ, కరణం శ్రీనివాసులు | 01-Sep-25 Rs. 871,187/- 01-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనంతపురం రెవెన్యూ డివిజన్ మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రార్ డివిజన్, బుక్కరాయసముద్రం మండలం, జంతలూరు గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి యొక్క వివరణ క్రింది విధంగా ఉంది: భూమి రకం ప్రభుత్వ మెట్ట, సర్వే నెం.-198-1, విస్తీర్ణం- పైకి 0.03.67 ఎకరాలు, హెచ్.ఎస్.-0.016, ఇంటి నెం. - 1-119, అసెస్‌మెంట్ నెం. - 6. మధ్య కొలతలు: తూర్పు నుండి పడమర: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు: మొత్తం విస్తీర్ణం 177.77 చదరపు గజాలు. ఇంటి మధ్య కొలతలు: తూర్పు నుండి పడమర: 20 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 30 అడుగులు. మొత్తం విస్తీర్ణం 600 చదరపు అడుగులు. మొత్తం విస్తీర్ణం: 0.03.67 ఎకరాలు లేదా 177.77 చదరపు గజాలు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం |
|---|---|
| (Loan A/C No.) 24660000551410, పమిడిపాటి సుజాత, పమిడిపాటి మనోజ్, పమిడిపాటి భారతమ్మ | 01-Sep-25 Rs. 559,706/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు జిల్లా, గుంటూరు రెవెన్యూ డివిజన్, ఫిరంగిపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఫిరంగిపురం గ్రామ పంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే నెం. - 393/A/A1, ఇంటి నెం.: 16-5, అసెస్‌మెంట్ నెం.: 3919, 154 చదరపు గజాల స్థలంలో, 270 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏసీసీ షీట్ల కప్పుతో నిర్మించిన ఇల్లు, 30 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరుగుదొడ్డి మరియు స్నానాల గది, మరియు 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి కప్పుతో నిర్మించిన షెడ్డు, విద్యుత్ మీటర్ నెం.: 3153, విద్యుత్ ఫిట్టింగ్‌లు మరియు ఇంటికి సంబంధించిన అన్ని ఉపకరణాలతో సహా, ఈ క్రింది సరిహద్దులను కలిగి ఉంది:

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000643887, దొవరి రవి బాబు, దొవరి అశ్విని | 01-Sep-25 Rs. 961,178/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల నూట డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లాలో, చల్లపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, మచిలీపట్నం మండలం, పెదయదర గ్రామంలోని డోర్ నెం. 1-161 వద్ద, ఆర్.ఎస్. నెం. 60/3లో గల 583.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి భవనంతో సహా, అన్ని సులభతర హక్కులతో కూడిన ఆస్తికి గల సరిహద్దులు:

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000677193, రెల్ల ప్రసన్న కుమారి, రెల్ల ఆకాష్ | 01-Sep-25 Rs. 887,880/- 01-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి నెం: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, అల్లూరుపాడు గ్రామ పంచాయతీ, అల్లూరుపాడు గ్రామం, ఎల్.పి. నెం. 463, సర్వే నెం. 198, అసెస్‌మెంట్ నెం. 437, హరిజనవాడ ప్రాంతంలో గల స్లాబ్ ఇల్లు, స్థలం యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం, అందులో 14 అంకణములు లేదా 1008 చదరపు అడుగుల స్లాబ్ ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3712102000311, సెక్యూరిటీ డిపాజిట్ మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660001954814, ముడుగు వరలక్ష్మీ, ముడుగు నాగరాజు | 01-Sep-25 Rs. 542,795/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల నలభై రెండు వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 12096/2024 గల స్థిరాస్తి. బాపట్ల జిల్లా - బాపట్ల ఆర్.డి - బాపట్ల ఆర్.ఓ - కపురివారిపాలెం గ్రామ పంచాయతీ - తులసినగరం ప్రాంతం - గావినివారిపాలెం గ్రామం డి.నెం. 716/1 - 96.8 చదరపు గజాల స్థలం - ఇంటి నెం. 7-14 - అసెస్‌మెంట్ నెం. 614 - ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యొక్క సరిహద్దులు; తూర్పు నుండి పడమర వరకు: 69.07 చదరపు అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు: 60.68 చదరపు అడుగులు. మొత్తం 129.75 చదరపు అడుగుల విస్తీర్ణం, దానిపై ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణాలతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660002384079, బిరదబోలు పవన్ కళ్యాణ్, రంపతోటి దొరసానమ్మ | 01-Sep-25 Rs. 1,277,944/- 01-సెప్టెంబర్-25 నాటికి పన్నెండు లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వెంకటాచలం మండలం, పాలిచెర్లపాడు గ్రామ పంచాయతీ, పాలిచెర్లపాడు గ్రామంలోని, ఎల్.పి. నెం. 844, సర్వే నెం. 51 గల భూమిలో, అందులో 1.40 సెంట్ల భూమిలో, అందులో 27 అంకణములు లేదా 216 చదరపు గజాల స్థలంలో, అందులో అసెస్‌మెంట్ నెం. 217 గల 18 అంకణములు లేదా 1296 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు గల ఇల్లు మొదలైనవి, సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 27 అంకణములు లేదా 216 చదరపు గజాల స్థలం, అందులో 18 అంకణములు లేదా 1296 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు గల ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3511532000657 మొదలైనవి. మరియు అందులోని అన్ని సులభ వినియోగ హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000033127, బనావత్ శివ నాయక్, బనావత్ కుమారి బాయి | 01-Sep-25 Rs. 972,166/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల నూట అరవై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, వెరపనేని గూడెం పంచాయతీ, వెరపనేని గూడెం గ్రామంలోని డోర్ నెం. 6-71 సమీపంలో ఉన్న ఆర్ఎస్ నెం. 186/2లో, పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 107-0 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని సులభతర హక్కులతో కూడిన స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000089321, కుసుమ సూర్య చంద్రం, కుసుమ రోజ | 01-Sep-25 Rs. 1,015,622/- 01-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల పదిహేను వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా, పిడిగొయ్య సబ్ డివిజన్ పరిధి, రాజమండ్రి గ్రామీణ మండలం, వెంకట నాగరం గ్రామ పంచాయతీ, తోర్రేడు గ్రామం, సర్వే నెం. 239/1A2, సమీప ఇంటి నెం. 2-114 వద్ద గల 91.3 చదరపు గజాలు లేదా 76.34 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యొక్క సరిహద్దుల కొలతల వివరాలు. పైన పేర్కొన్న సరిహద్దులలోపు 91.3 చదరపు గజాలు లేదా 76.34 చదరపు మీటర్ల ఖాళీ స్థలం మరియు అందులో ఉన్న సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని సాధారణ సులభతర హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000096517, కె లక్ష్మీపతి రెడ్డి, యస్ శశికళ | 01-Sep-25 Rs. 2,508,084/-01-సెప్టెంబర్-25 నాటికి ఇరవై ఐదు లక్షల ఎనిమిది వేల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా, పలమనేరు ఉప జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, పలమనేరు మండలం మరియు మండల పరిషత్, పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు గ్రామం మరియు పట్టణం, పాత పేట, వార్డు నెం 3, సూరప్ప వీధి నివాస ప్రాంతం, పాత తలుపు నెం 9-16, కొత్త తలుపు నెం 9-17 గల ఆర్‌సిసి ఇల్లు, సర్వే నెం 308/2, తూర్పు నుండి పడమర వరకు 18 అడుగులు లేదా 5.486 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 65 అడుగులు లేదా19.812 మీటర్ల కొలతలతో, మొత్తం 1170 చదరపు అడుగులు లేదా 130 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు నుండి పడమర 18 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 65 అడుగులు = 1170 చదరపు అడుగులు. ఆర్‌సిసి మొదటి అంతస్తు తూర్పు నుండి పడమర 18 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 24.3 అడుగులు = 437.4 చదరపు అడుగులు. ఆర్‌సిసి మొదటి అంతస్తు తూర్పు నుండి పడమర 18 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 15 అడుగులు = 270 చదరపు అడుగులు. అసెస్‌మెంట్ నెం 1117003217, నీటి ఛార్జీల హెచ్‌ఎస్‌సి నెం 1117000617.

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000107859, కొమ్ముపాలెం లలిత, కొమ్ముపాలెం జశ్వంత్ | 01-Sep-25 Rs. 448,965/- 01-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఐదురూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నంద్యాల, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని నాదిగడ్డ మున్సిపల్ 7వ వార్డు, సర్వే నెం. 1646లో 96.8 చదరపు గజాల (0.02 సెంట్లు) విస్తీర్ణంలో ఉన్న భూమి, కింది వివరాలతో: విస్తీర్ణం 0-02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాలు, సర్వే నెం. 1646లో కొత్త నిర్మాణ ప్రాంతం, మొదటి అంతస్తు 850 చదరపు అడుగులు, మొత్తం విస్తీర్ణం 0.02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాలు.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001115846 & 24660000771995, తెలుగు పద్మావతి, తెలుగు హేమసుందర్ | 01-Sep-25 Rs. 566,273/- 26-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే మరియు రూ. 150,242/- ఒక లక్షా యాభై వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పత్రం ప్రకారం సర్వే నెం 156, డోర్ నెం 1-128/1, వీరభద్రస్వామి ఆలయం సమీపంలో, తాటిపాడు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నందికొట్కూరు, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్ రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉన్న ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, కింది వివరాలతో: పత్రం ప్రకారం సర్వే నెం 156, డోర్ నెం 1-128/1, వీరభద్రస్వామి ఆలయం సమీపంలో, 35 బొల్లావరం, తాటిపాడు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నందికొట్కూరు, నంద్యాల జిల్లా. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు. ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ కొలతలు: తూర్పు వైపు 13.0, పడమర వైపు 13.0, ఉత్తరం వైపు 67.6, దక్షిణం వైపు 67.6. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు, ప్లాట్ విస్తీర్ణం 442.0 చదరపు అడుగులు (RCC).

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001386944, బల్ల ధనుంజయ నాయుడు, బల్లా జోగినాయుడు, గొల్లు గౌరీశ్వరి | 01-Sep-25 Rs. 746,007/- 01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల నలభై ఆరు వేల ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
145.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న డోర్ నెం. 3-10, అసెస్మెంట్ నెం. 210 గల ఆర్‌సిసి ఇల్లు, సర్వే నెం. 113లో భాగం, చిన్నబొండపల్లి గ్రామం, పార్వతీపురం మండలం, పార్వతీపురం సబ్ రిజిస్టర్, పార్వతీపురం మన్యం జిల్లా. మొత్తం స్థలం యొక్క సరిహద్దులు.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001900089, గడ్డం భీమన్న, గడ్డం ఉషా రాణి | 01-Sep-25 Rs. 1,064,258/- 01-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల అరవై నాలుగు వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి నెం 13/146A సర్వే నెం 168 విస్తీర్ణం 80 చదరపు గజాలు తిమ్మనచెర్ల గుంతకల్ మున్సిపాలిటీ గుంతకల్ టౌన్ మరియు మండలం గుంతకల్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా 515801 రిజిస్ట్రేషన్ జిల్లా ఇంటి నెం 13/146-A సర్వే నెం 168 విస్తీర్ణం 80 చదరపు గజాలు తూర్పు పడమర వైపు కొలతలు 45 అడుగులు ఉత్తర దక్షిణ వైపు 16 అడుగులు మొత్తం విస్తీర్ణం 80 చదరపు గజాలు ఇంటి కొలతలు తూర్పు పడమర వైపు 30 అడుగులు ఉత్తర దక్షిణ వైపు 14 అడుగులు మొత్తం విస్తీర్ణం 420 చదరపు అడుగులు

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001970475 & 24660002403385, పెమ్మడి రాజు, పెమ్మడి దానమ్మ | 01-Sep-25 Rs. 830,603/- 01-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే మరియు 242,519/- రెండు లక్షల నలభై రెండు వేల ఐదు వందల పంతొనిమిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కాకినాడ నగరం, దుమ్ములపేట ప్రాంతంలో, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కాకినాడ ఎస్.ఆర్.ఓ., కాకినాడ అర్బన్ మండలం, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లాలో ఉన్న, డోర్ నెం. 16-4-36, అసెస్‌మెంట్ నెం. 1060105010, టి.ఎస్. నెం. 1982, రెవెన్యూ వార్డు నెం. 11, బ్లాక్ నెం. 16 గల ఆర్.సి.సి. రూఫ్ టెర్రస్ ఇల్లుతో కూడిన 71.55 చదరపు గజాలు లేదా 59.82 చదరపు మీటర్ల స్థలం, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000047241, బొప్పెల్లి సురేష్, బొప్పెల్లి సుజాత | 01-Sep-25 Rs. 665,282/- 01-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల అరవై ఐదు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
R S No 38లో 96-5370 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం 2-67 న్యాయంపల్లి గ్రామం లేదా పంచాయితీ పెదవేగి మండలం ఏలూరు SRO ఏలూరు జిల్లా కింది సరిహద్దులలో ఉంది

| | |
|---|---|
| (Loan A/C No.) 23630000052391, నవురు కోటేశ్వర రావు, నవురు శ్రీలక్ష్మీ | 01-Sep-25 Rs. 900,077/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, డక్కిలి మండలం, వెంబులూరు గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ గ్రామంలో, సర్వే నెం. 124-1లో గల హెచ్.డి. నెం. 1-919, అసెస్‌మెంట్ నెం. 919 గల ఆర్‌సిసి ఇల్లు, తూర్పు-పడమర 60 అడుగులు, ఉత్తరం-దక్షిణం 45 అడుగుల కొలతలతో, మొత్తం 2700 చదరపు అడుగులు లేదా 300 చదరపు గజాలు లేదా 37.5 అంకణాల స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు 540 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, మరియు ఏసీసీ వంటగది మరియు స్నానాల గది కలిపి 168 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660000363325, మునన్న మాదేవ, హరిజన సోని | 01-Sep-25 Rs. 792,554/- 01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డోర్ నెం 3/41 సర్వే నెం 285 విస్తీర్ణం Ac 110 చదరపు గజాలు పెద్దతుంబలం గ్రామంలో ఉంది ఆదోని మండలం కోసిగి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా AP కింది వివరాలను కలిగి ఉంది డోర్ నెం 3/41 సర్వే నెం 285 విస్తీర్ణం Ac 110 చదరపు గజాలు మరియు RCC ఇల్లు నిర్మించిన ప్రాంతం 600 చదరపు గజాలు తూర్పు పడమర వైపున 30 అడుగులు ఉత్తర దక్షిణ వైపున 33 అడుగులు మొత్తం ప్రాంతం Ac 110 చదరపు గజాలు

| | |
|---|---|
| (Loan A/C No.) 23660000593872, పెర్రి శ్యాం ప్రసాద్, నేలపాటి కృష్ణ వేణి | 01-Sep-25 Rs. 525,953/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రెవెన్యూ డివిజన్, కావలి సబ్-డివిజన్, కావలి మండలం, సర్వాయపాలెం గ్రామ పంచాయతీ పరిధి, కావలి బిట్-I మజరా, టాగెటివారిపాలెం గ్రామం, సర్వే నెం. 176, అసెస్‌మెంట్ నెం. 48 గల ఇల్లు మరియు స్థలం, సరిహద్దుల లోపల 30 అంకణములు లేదా 240 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని ఫిక్చర్లు మరియు సులభతర హక్కులతో కూడిన 624 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660000603725, చింతిరాల సువార్త, చింతిరల చంద్ర బోస్ | 01-Sep-25 Rs. 567,895/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నరసరావుపేట RD నరసరావుపేట ఉప జిల్లా పల్నాడు జిల్లా నేకరికల్లు మండలం కండ్లగుంట గ్రామ పంచాయతీ చాగల్లు గ్రామ సర్వే డోర్ నెం 463/4C పరిధి 145-2 చదరపు గజాల ACC టైల్డ్ ఇల్లు మరియు సరిహద్దు

| | |
|---|---|
| (Loan A/C No.) 23660000663391, బెల్లల సత్యనారాయణ, బెల్లెల స్వాతి | 01-Sep-25 Rs. 2,301,272/- 01-సెప్టెంబర్-25 నాటికి ఇరవై మూడు లక్షల ఒక వెయ్యి రెండు వంద డెబ్బై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నెం. 154-1, అసెస్‌మెంట్ నెం. 641, 642, 40 పార్ట్, 4వ బ్లాక్, రామేశ్వర కాలనీ, గరివిడి గ్రామం మరియు మండలం, కొండపాలెం గ్రామ పంచాయతీ, విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలో RCC పైకప్పుతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం ఉంది. మొత్తం విస్తీర్ణం 145 చదరపు గజాలు, ప్లింత్ ఏరియా గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు 884 చదరపు అడుగులు.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660000761586, మకం విశ్వనాథ్, మకం ధరణి | 01-Sep-25 Rs. 862,863/- 01-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
హౌస్ నెం 4/168 సర్వే నెం 162 విస్తీర్ణం ఎసి 233.33 చదరపు గజాల దుడ్డి మజర కొలమాన్‌పేట గ్రామపంచాయతీ దుడ్డి మజర కొలమాన్‌పేట గ్రామం కోసిగి మండలం కోసిగి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉంది. తూర్పు పడమర వైపు 60 అడుగులు ఉత్తర దక్షిణం వైపు 35 అడుగుల మొత్తం వైశాల్యం ఌఌ 233.33 చదరపు గజాలు RCC 1240 చదరపు అడుగులు

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం |
|---|---|
| (Loan A/C No.) 23660000766777, నంబూరి పిచ్చయ్య, నంబూరి గురవమ్మ | 01-Sep-25 Rs. 661,010/- 01-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల అరవై ఒక్క వేల పది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా, మార్కాపురం రెవెన్యూ డివిజన్, దర్శి సబ్ డివిజన్, ముండ్లమూరు మండలం, ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉమామహేశ్వరపురం సర్వే నెం. 341/1లో గల, సరిహద్దుల లోపల ఉన్న 121 చదరపు గజాల లేదా 101.15 చదరపు మీటర్ల స్థలం, అన్ని రాకపోకల మరియు సుఖభోగపు హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660002060961 & 24660002119220, షేక్ అఫ్రోజహ, పాణ్యం మదర్ వలి | 01-Sep-25 Rs. 923,528/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే మరియు 277,004/- రెండు లక్షల డెబ్బై ఏడు వేల నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నెం 550/ఌ ఇంటి నెం 22-129/6 22వ బ్లాక్ అసెస్‌మెంట్ నెం 4817 వెల్గోడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం మండలం నంద్యాల జిల్లా పరిధిలో బండిఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా విస్తీర్ణం 152.88 చదరపు గజాలు నిర్మాణ విస్తీర్ణం 896 చదరపు అడుగులు ఆర్‌సిసి నిర్మాణం, వయస్సు 3 సంవత్సరాలు కొలతలు తూర్పు నుండి పడమర 43 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం 32 అడుగులు మొత్తం విస్తీర్ణం 152.88 చదరపు గజాలు

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000034304, పి నరవణ కుమార్, జి వరలక్ష్మీ | 01-Sep-25 Rs. 1,026,274/- 01-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం సబ్ డిస్ట్రిక్ట్, శ్రీరంగరాజపురం మండలం, చిన్నతయ్యూరు గ్రామ ఖాతాలు, ఎగువ మేడవడ గ్రామంలోని సర్వే నెం. 201-13లో గల 5.21 సెంట్ల భూమిలో, తూర్పు నుండి పడమర వరకు 50 అడుగులు లేదా 15.24 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 50 అడుగులు లేదా 15.24 మీటర్ల కొలతలతో, 2500 చదరపు అడుగులు లేదా 277.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000038796, దొప్పలపూడి వెంకట్రావ్, దొప్పలపూడి ఇంద్రమ్మ | 01-Sep-25 Rs. 716,009/- 01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల పదహారు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పల్నాడు జిల్లా నరసరావుపేట RD వినుకొండ SRO సావల్యాపురం మండలం వేలుపూరు గ్రామ పంచాయతీ వేలుపూరు గ్రామ సర్వే నెం. 270/E డోర్ నెం. 2-153 అసెస్‌మెంట్ నెం. 1431 సైట్ విస్తరణ 88.77 చదరపు గజాలు లేదా 74.56 చదరపు మీటర్ల స్థలం RCC రూఫ్డ్ నిర్మించిన నివాస గృహం 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో విద్యుత్ మీటర్ విద్యుత్ ఫిక్చర్‌లు మరియు అన్ని గృహ సంబంధిత ఉపకరణాలు తూర్పు పడమర మరియు ఉత్తర దక్షిణం వైపున కొలతలతో సరిహద్దులుగా ఉన్నాయి, ఇందులో ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో సహా మొత్తం 798.93 చదరపు అడుగులు ఉన్నాయి.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000059016, డి లక్ష్మీ, డి. వెంకటేష్ | 01-Sep-25 Rs. 819,355/- 01-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల పంతొనిమిది వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా, చిత్తూరు రెవెన్యూ డివిజన్, కర్వేటి నగరం సబ్ డివిజన్, ఎస్.ఆర్. పురం మండలం, కటికపల్లి గ్రామం, అకౌంట్స్ పిల్లిగుండ్లపల్లె ఎస్టీ కాలనీ, గ్రామకంఠం సర్వే నెం. 224/16లో ఉన్న 99.73 చదరపు గజాల స్థలం, ఈ స్థలం తూర్పు నుండి పడమర వరకు 34 అడుగులు లేదా 10.363 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 26.4 అడుగులు లేదా 8.046 మీటర్ల కొలతలతో, మొత్తం 99.73 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000067841, దర లక్ష్మమ్మ, దర కోటయ్య | 01-Sep-25 Rs. 716,516/- 01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల పదహారు వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోట మండలం, వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ, కోట బిట్-1 రెవెన్యూ బ్లాక్ నెం. 05, వెంకన్నపాలెం గ్రామం, వీరారెడ్డినాథ్రం ప్రాంతంలో, హెచ్.డి. నెం. 5-481, అసెస్‌మెంట్ నెం. 481, సర్వే నెం. 1228-2 గల స్థలంలో, 18 అంకణములు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు 468 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు ఏసీసీ బాత్రూమ్ 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఫిక్చర్లు మరియు నిర్మాణాలతో పాటు, విద్యుత్ సర్వీస్ నెం. 3121137000415 మొదలైన వాటితో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660000401954, కుంభ చిన్న మల్లేశ్వరి, కుంభ నాగేశ్వరరావు | 06-Sep-25 Rs. 506,982/- 02-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పల్నాడు జిల్లా, నరసరావుపేట R.D, నరసరావుపేట SRO, నకరికల్లు మండలం, చల్లగుండ్ల గ్రామపంచాయతీ, చల్లగుండ్ల గ్రామ సర్వే నెం. -422/612-1, అసెస్‌మెంట్ నెం. - 744, డోర్ నెం. 7-85 RCC ధాబాతో 242 చ.గజాల స్థలాన్ని విస్తరించండి మరియు సరిహద్దు:

| | |
|---|---|
| (Loan A/C No.) 24660002028321, కోన పద్మా, కోన జగదీష్ కుమార్ | 06-Sep-25 Rs. 1,055,212/- 02-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల యాభై ఐదు వేల రెండు వందల పన్నెండు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్.ఎస్. నెం. 441/1లో ఉన్న 140-0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థిరాస్తి మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి డాబా భవనం. ఇది డోర్ నెం. 9-158, డెందులూరు గ్రామం, డెందులూరు పంచాయతీ, డెందులూరు మండలం, భీమడోలు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లాలో ఉంది మరియు దీని సరిహద్దులు: మొత్తం 140.00 చదరపు గజాల విస్తీర్ణం, దానిపై ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణాలతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660002413286, గొట్టుపల్లి పాండురంగారావు, గొట్టుపల్లి మేఘన | 06-Sep-25 Rs. 1,060,924/-02-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల అరవై వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్.ఎస్.నెం. 114లో 96-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి భవనం, డోర్ నెం. 10-28, బోగాపురం గ్రామం, వట్లూరు గ్రామ పంచాయతీ, పెదవేగి మండలం, వట్లూరు సబ్-డివిజన్, ఏలూరు జిల్లాలో ఉంది మరియు దీని సరిహద్దులు: మొత్తం 96-0.0 చదరపు గజాల విస్తీర్ణం, దానిపై ప్రస్తుతం మరియు భవిష్యత్తులో నిర్మించే నిర్మాణాలతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 24660002602311, బొగధి శివ, బొగధి బెంకట రమణ | 06-Sep-25 Rs. 1,068,476/- 02-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్.ఎస్. నెం. 114లో, డోర్ నెం. 10-18 వద్ద ఉన్న, భోగాపురం గ్రామం, భోగాపురం పంచాయతీ, పెదవేగి మండలం, వట్లూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లాలో గల 96-0 చదరపు గజాల స్థిరాస్తి, మరియు దాని సరిహద్దులు: మొత్తం 96.0 చదరపు గజాల విస్తీర్ణం గల ఈ స్థలంలో ప్రస్తుతం మరియు భవిష్యత్తులో నిర్మించే నిర్మాణాలతో సహా,

| | |
|---|---|
| (Loan A/C No.) 25660000048755, యండ్రపాటి నవీన్, లంకా ఛాముండేశ్వరి | 06-Sep-25 Rs. 744,471/- 02-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్.ఎస్. నెం. 114లో, డోర్ నెం. 10-18 వద్ద ఉన్న, భోగాపురం గ్రామం, భోగాపురం పంచాయతీ, పెదవేగి మండలం, వట్లూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లాలో గల 96-0 చదరపు గజాల స్థిరాస్తి, మరియు దాని సరిహద్దులు: మొత్తం 96.0 చదరపు గజాల విస్తీర్ణం గల ఈ స్థలంలో ప్రస్తుతం మరియు భవిష్యత్తులో నిర్మించే నిర్మాణాలతో సహా,

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001968230, షేక్ కరీముల్లా, షేక్ జహేద్ | 06-Sep-25 Rs. 1,775,226/- 02-సెప్టెంబర్-25 నాటికి పదిహేడు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా, ఒంగోలు రెవెన్యూ డివిజన్, మద్దిపాడు మండలం, ఇనమనమెల్లూరు గ్రామం, సర్వే నెం. 370, ఇంటి నెం. 2-34-1లో ఉన్న ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం, దీని సరిహద్దుల లోపల 141.3 చదరపు గజాల స్థలంలో, అన్ని ఫిక్చర్లు మరియు సుఖభోగపు హక్కులతో కూడిన 722 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం ఉంది.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000036870, పి హరి, టి నిరోష | 06-Sep-25 Rs. 431,307/- 02-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
చిత్తూరు జిల్లా- చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా- గంగాధరనెల్లూరు మండలం- పచిగుంట గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఖాతాలు- పచిగుంట గ్రామం- సర్వే నెం. 174/1- ఖాళీ ఇంటి స్థలం - దీని సరిహద్దులు: తూర్పు నుండి పడమర వరకు 31.6 అడుగులు లేదా 9.838 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 22.6 అడుగులు లేదా 6.893 మీటర్ల కొలతలతో, 714.16 చదరపు అడుగులు లేదా 79.35 చదరపు గజాల స్థలం.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660002279249, మల్లి రమణయ్య, మల్లి బుడేవమ్మ | 06-Sep-25 Rs. 833,813/- 02-సెప్టెంబర్-25 నాటికిఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నాగయ్యగుంట గ్రామ పంచాయతీ, రెబాల మజరా అనంతనారాయణపురం గ్రామం, సర్వే నెం. 775లో గల, 22 అంకణములు లేదా 176 చదరపు గజాల స్థలంలో నిర్మించిన, 306 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, అసెస్‌మెంట్ నెం. 391, దాని సరిహద్దులు, నిర్మాణాలు మరియు అమరికలతో సహా, విద్యుత్ సర్వీస్ నెం. 3251220000193 మొదలైనవి.

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000002274, కొడాలి సురేష్, పొగులు భవాని | 06-Sep-25 Rs. 994,143/- 02-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల తొంబై నాలుగు వేల నూట నలభై మూడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా మొవ్వ ఉప జిల్లా ఘంటసాల మండలం కొడాలి గ్రామపంచాయత్ కొడాలి గ్రామ సర్వే డోర్ నెం 392/1 డోర్ నెం 4-74 పరిధి 96.8 చదరపు గజాల RCC ధాబా

| | |
|---|---|
| (Loan A/C No.) 24630000010779, తాటికొండ వీరచంద్ర స్వామి తాటికొండ రామలక్ష్మీ | 06-Sep-25 Rs. 462,479/- 02-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పిఠాపురం మండలం, సామర్లకోట ఎస్.ఆర్.ఓ పరిధిలోని వీరవ గ్రామంలో సర్వే నెం. 139/3లో ఉన్న, డోర్ నెం. 5-26, అసెస్‌మెంట్ నెం. 748 గల మంగళూరు పెంకుల ఇల్లు పూర్తిగా తొలగించబడి, ఖాళీగా ఉంచబడిన 122 చదరపు గజాలు లేదా 102 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం, గతంలో తూర్పు గోదావరి జిల్లాలో మరియు ప్రస్తుతం కాకినాడ జిల్లాలో ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల ఉన్న ఈ 122 చదరపు గజాలు లేదా 102 చదరపు మీటర్ల ఖాళీ స్థలం సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో సహా ఉంది.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001086699, పొటకారి శ్రీనివాసులు, పొటకారి ఉషారాణి | 12-Sep-25 Rs. 670,247/- 10-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల డెబ్బై వేల రెండు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా మార్కాపురం రెవెన్యూ డివిజన్, ప్రస్తుతం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు సబ్ డివిజన్, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొండముడుసుపాలెం గ్రామ కంఠంలో సర్వే నెం. 116లో గల 1-22 ఎకరాల విస్తీర్ణంలో, సరిహద్దుల లోపల 979 చదరపు అడుగులు లేదా 13.43 గజాలు లేదా 108.77 చదరపు గజాలు లేదా 90.938 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి స్థలం, దారి మరియు సుఖభోగపు హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001387673, పర్వతాల వెంకట కృష్ణయ్య, పర్వతాల సంపూర్ణ | 12-Sep-25 Rs. 801,371/- 10-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల ఒక వెయ్యి మూడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా మార్కాపురం రెవెన్యూ డివిజన్, ప్రస్తుతం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు సబ్ డివిజన్, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొండముడుసుపాలెం గ్రామ కంఠంలో సర్వే నెం. 116లో గల 1-22 ఎకరాల విస్తీర్ణంలో, సరిహద్దుల లోపల 979 చదరపు అడుగులు లేదా 13.43 గజాలు లేదా 108.77 చదరపు గజాలు లేదా 90.938 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి స్థలం, దారి మరియు సుఖభోగపు హక్కులతో సహా.

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001404263, కొలగాని ఉషా రాణి, కొలగాని సురేంద్ర బాబు | 12-Sep-25 Rs. 540,246/- 10-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల నలభై వేల రెండు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా చెరుకుపల్లి ఉప జిల్లా చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామ పంచాయితీ డోర్ నెం 3-141లో అరుంబాక గ్రామ డోర్ నెం 607-17 విస్తీర్ణంలో 145.2 చదరపు గజాల విస్తీర్ణం లేదా 121.40 చదరపు మీటర్ల స్థలంలో ఆర్‌సిసి భవనం ప్రస్తుతం పైన 145 గజాల పరిధిలో ఉంది. డోర్ నెం 3-141లో డోర్ నెం 607-17తో RCC భవనంలో 121.40 చదరపు మీటర్ల స్థలం (ఈ ఆస్తి SRO చెరుకుపల్లి యొక్క డాక్ నంబర్ 1785/2023కి అనుగుణంగా ఉంటుంది)

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001471164 & 24660002199917, జంపల ప్రవంతి, జంపల నాగూరుబాబు | 12-Sep-25 Rs. 957,624/- 10-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే మరియు రూ. 288,229/- రెండు లక్షల ఎనభ ఎనిమిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా ఉదయగిరి రిజిస్ట్రార్ వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డి పల్లె GP పెద్దిరెడ్డిపల్లి గ్రామం సర్వే నెం. 231/8 అసెస్‌మెంట్ నెం 72 20.15 అంకణాలు లేదా 161.2 చదరపు గజాల నిర్మాణాలు మరియు 161.2 చదరపు గజాల నిర్మాణాలు మరియు 161.2 చదరపు గజాల నిర్మాణాలు 3421430000592

| | |
|---|---|
| (Loan A/C No.) 23660001691330, బండ్ల సుధాకర్, బండ్ల సాయి కృష్ణ | 12-Sep-25 Rs. 6,56,491/- 10-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఇందుకూరుపేట మండలం, కొమారిక గ్రామ పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం 68/3-A, ఎల్.పి. నెం 655లో, దానిలో 24 అంకణములు లేదా 192 చదరపు గజాల స్థలంలో, అసెస్‌మెంట్ నెం 233 గల ఆర్‌సిసి మరియు ఏసిసి షీట్ల ఇల్లు, వరండా మరియు బాత్రూమ్ మొదలైనవి, (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం 2/33) ఈ సరిహద్దుల లోపల 24 అంకణములు లేదా 192 చదరపు గజాల స్థలంలో, 360 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, 108 చదరపు అడుగుల ఏసిసి షీట్ల వరండా, 72 చదరపు అడుగుల ఏసిసి షీట్ల బాత్రూమ్, అందులో ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం 3531304001484 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా.

తేది : 03/02/2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## భారత్-అమెరికా మధ్య సరికొత్త అధ్యాయం!

అమెరికా – భారత్ మధ్య తాజాగా కుదిరిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల దౌత్య మరియు ఆర్థిక సంబంధాల్లో ఒక నూతన అధ్యాయాన్ని ఆరంభించింది. సుమారు ఏడాది కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ కీలక ప్రకటన వెలువడింది. ఈ ఒప్పందంలో భాగంగా, భారతీయ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న పరస్పర సుంకాలను 25 శాతం నుండి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. గతంలో భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50 శాతం వరకు ఉన్న శిక్షాత్మక సుంకాలు కూడా ఈ ఒప్పందంతో తొలగిపోనున్నాయి, ఇది భారత ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్లో గొప్ప ఊరటనిచ్చే అంశం. ఈ ఒప్పందం కేవలం సుంకాల తగ్గింపుకే పరిమితం కాకుండా, భారత్ వైపు నుండి కూడా కొన్ని కీలక హామీలను పొందుపరిచింది. అమెరికా ఉత్పత్తులపై భారత్ విధిస్తు న్న సుంకాలు మరియు వాణిజ్య అడ్డంకులను సున్నా స్థాయికి తీసుకువచ్చేందుకు భారత్ అంగీకరించింది. అలాగే, బై అమెరికన్ విధానానికి మద్దతుగా భారత్ సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ ఇంధనం, సాంకేతికత, వ్యవసాయ ఉత్పత్తులు మరియు బొగ్గును కొనుగోలు చేసేందుకు నిబద్ధతను వ్యక్తం చేసింది. ముఖ్యంగా, రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేసి, అమెరికా మరియు వెనిజులా వంటి దేశాల నుండి దిగుమతులు పెంచుకోవాలనే నిర్ణయం భౌగోళిక రాజకీయాల్లో పెద్ద మార్పులకు దారితీయనుంది. ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని కొనియాడుతూ, 140 కోట్ల భారత ప్రజల తరపున ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేయడం వల్ల ప్రపంచ శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ఒప్పందాన్ని ఇరు దేశాలకు మేలు చేసే 'విన్–విన్'డీల్‌గా అభివర్ణించారు. ఈ ఒప్పందం వల్ల భారత ఐటీ, ఫార్మా మరియు ఇతర తయారీ రంగాలు అమెరికాలో మరింత విస్తరించే అవకాశం ఉంది. గత 12 నెలలుగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలను తొలగిస్తూ కుదిరిన ఈ ఒప్పందం, రాబోయే రోజుల్లో ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్–అమెరికా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయనుంది. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక లాభాలకే పరిమితం కాకుండా, రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా ఒక వ్యూహాత్మక అడుగుగా అమెరికా భావిస్తోంది. రష్యా నుండి చమురు కొనుగోలును భారత్ నిలిపివేయడం వల్ల రష్యా ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని, ఇది యుద్ధం ముగియడానికి దోహదపడుతుందని అధ్యక్షుడు ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు, అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ ఒప్పందాన్ని భారత్–అమెరికా సంబంధాల్లో ఉన్న అపరిమితమైన సంభావ్యతకు నిదర్శనంగా పేర్కొన్నారు. గత ఫిబ్రవరిలో ప్రారంభమైన చర్చలు సుమారు ఆరు రౌండ్ల అధికారిక సంప్రదింపుల తర్వాత ఈ స్థాయికి చేరుకోవడం, ఇరు దేశాల మధ్య ఉన్న పట్టుదలకు నిదర్శనం. భారతదేశానికి సంబంధించి, ఈ ఒప్పందం పాకిస్తాన్ వంటి పొరుగు దేశాల కంటే మెరుగైన స్థానాన్ని కల్పించింది. ప్రస్తుతం భారత్ ఎదుర్కోబోయే 18 శాతం సుంకం, పాకిస్తాన్ ఎదుర్కొంటున్న 19 శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. దీనివల్ల అమెరికా మార్కెట్లో భారతీయ వస్తువులకు అధిక ప్రాధాన్యత లభిస్తుంది. అదనంగా, అమెరికా నుండి దిగుమతి చేసుకునే 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం మరియు సాంకేతికత వల్ల భారత పారిశ్రామిక రంగం ఆధునీకరణ చెందడమే కాకుండా, ఇంధన ధరల స్థిరీకరణకు కూడా అవకాశం ఉంటుంది. ఇది దీర్ఘకాలంలో భారత మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద పీట వేయనుంది. దౌత్యపరంగా చూస్తే, ప్రధాని మోదీ మరియు అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్టను మరింత పెంచింది. ట్రంప్ భారత్‌ను ఒక 'శక్తివంతమైన మరియు గౌరవనీయమైన దేశం' అని పిలవడం, భారత్ యొక్క పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను సూచిస్తోంది. అమెరికా విదేశాంగ శాఖ అండర్ సెక్రటరీ జాకబ్ హెల్బర్గ్ అన్నట్లుగా, ఈ ఒప్పందం కుదరడం వల్ల ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తొలగిపోయి, భవిష్యత్తులో క్లిష్టమైన ఖనిజాలు, రక్షణ రంగాల్లో మరింత లోతైన సహకారానికి మార్గం సుగమం అయింది. ఈ అద్భుతమైన సానుకూల వాతావరణం ఇరు దేశాల ప్రజలకు మరియు పరిశ్రమలకు ఒక ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ద్వైపాక్షిక సంబంధాల్లో మరొక ముఖ్యమైన పరిణామం ఏమిటంటే, అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ ఒప్పందాన్ని భారత్–అమెరికా బంధంలోని అపరిమితమైన సంభావ్యతకు నిదర్శనంగా అభివర్ణించడం. గత ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ప్రారంభమైన ఈ వాణిజ్య చర్చలు, సుమారు ఆరు రౌండ్ల అధికారిక సంప్రదింపుల తర్వాత ఈ విజయవంతమైన ముగింపుకు చేరుకున్నాయి. ఇటీవలే డిసెంబర్ 2025లో అమెరికా ప్రతినిధి బృందం భారత్‌లో పర్యటించి, ఈ ఒప్పందానికి తుది రూపునిచ్చింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి జాకబ్ హెల్బర్గ్ అభిప్రాయం ప్రకారం, ఈ ఒప్పందం కుదరడం వల్ల ఇరు దేశాల మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతలు తగ్గి, పారిశ్రామిక సహకారానికి అవసరమైన సానుకూల వాతావరణం ఏర్పడింది. భారతదేశానికి సంబంధించి ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా కూడా ఎంతో కీలకం. గత కొన్ని నెలలుగా అమెరికా అధికారులు రష్యాతో భారత్ కొనసాగిస్తున్న రక్షణ మరియు ఇంధన బంధాలపై విమర్శలు చేస్తున్నప్పటికీ, తాజా చర్చలతో ఆ సందిగ్ధత తొలగిపోయింది. అమెరికా నుండి సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతికత మరియు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తామన్న హామీతో భారత్ తన ఇంధన భద్రతను మరింత పటిష్టం చేసుకుంది. అదే సమయంలో, అమెరికా విధించిన భారీ సుంకాల వల్ల గత ఏడాది కాలంగా స్తంభించిపోయిన ద్వైపాక్షిక వాణిజ్యం ఇప్పుడు మళ్లీ కొత్త వేగాన్ని అందుకోనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో, అధ్యక్షుడు ట్రంప్ భారత్ పట్ల చూపుతున్న సానుకూలత దౌత్యపరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రధాని మోదీని అత్యంత శక్తివంతమైన మరియు గౌరవనీయమైన నాయకుడు అని కొనియాడటమే కాకుండా, తన సోషల్ మీడియాలో ఇండియా గేట్ ఫోటోను షేర్ చేస్తూ భారత్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం తర్వాత, అమెరికాతో కుదిరిన ఈ డీల్ భారత ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ వేదికపై ఒక బలమైన శక్తిగా నిలబెట్టనుంది. ఇది కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాకుండా, రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఏర్పడిన ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక విజయంగా విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్ –అమెరికా మధ్య కుదిరిన ఈ వాణిజ్య ఒప్పందం కేవలం రెండు దేశాల ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో ఒక నూతన శకాన్ని ఆవిష్కరించింది. గత ఏడాది కాలంగా సుంకాల పెంపు మరియు రష్యా నుండి చమురు కొనుగోళ్ల విషయంలో నెలకొన్న ఉద్రిక్తతలకు ఈ ఒప్పందం స్వస్తి పలికింది. అధ్యక్షుడు ట్రంప్ మరియు ప్రధాని మోదీల మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం, పరస్పర గౌరవం ఈ క్లిష్టమైన చర్చలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సుంకాలను 18 శాతానికి తగ్గించడం మరియు రష్యా చమురుకు బదులుగా అమెరికా ఇంధనాన్ని కొనుగోలు చేయాలనే నిర్ణయం భారత్ యొక్క అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో ఒక పెద్ద మార్పును సూచిస్తోంది.

# ప్రపంచ వృద్ధిలో భారత్ జోరు

- ప్రపంచ ఆర్థిక రంగంలో మారుతున్న సమీకరణాలు
- తాజాగా గణాంకాలు విడుదల చేసిన అంతర్జాతీయ ద్రవ్య నిధి
- అధికార సమతుల్యత మారుతోంది అని ఎలోన్ మస్క్ వ్యాఖ్యలు
- అగ్రస్థానంలో చైనా- రెండోస్థానమందుకున్న భారత్ -మూడో స్థానానికి అమెరికా పరిమితం
- మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ రంగం బలోపేతంతో ఎదిగిన భారతావని



తేజస్విని
హైదరాబాద్

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తాజాగా విడుదల చేసిన గణాంకాలు ప్రపంచ ఆర్థిక రంగంలో మారుతున్న సమీకరణాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా 2026 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారతదేశం అగ్రరాజ్యం అమెరికానూ మించిపోతుందన్న వార్త అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామంపై ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ స్పందిస్తూ, అధికార సమతుల్యత మారుతోంది అని వ్యాఖ్యానించారు.

**ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ జోరు:** 2026 నాటికి ప్రపంచ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి వృద్ధిలో భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారబోతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాల ప్రకారం, ప్రపంచం మొత్తం వృద్ధిలో కేవలం రెండు దేశాలుచైనా మరియు భారత్‌కలిసి దాదాపు 43.6% వాటాను కలిగి ఉండబోతున్నాయి. అంటే ప్రపంచ ఆర్థిక చక్రం ఇప్పుడు పశ్చిమ దేశాల నుండి తూర్పు వైపు, ముఖ్యంగా ఆసియా ఖండం వైపు మళ్లిందని ఈ నివేది కలు స్పష్టం చేస్తున్నాయి. ఈ జాబితాలో భారతదేశం 17% వాటాతో రెండవ స్థానంలో నిలవగా, అమెరికా 9.9% తో మూడవ స్థానానికి పరిమితమైంది. చైనా 26.6% వాటాతో మొదటి స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పెట్టుబడులు పెరగడం, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రైవేట్ రంగం బలోపేతం కావడం భారత్ ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణాలని విశ్లేషణలు చెబుతున్నాయి. ఖచ్చితంగా, భారత ఆర్థిక వృద్ధి ఏ విధంగా సాధ్యం కాబోతోంది మరియు ఇది దేశ భవిష్యత్తును ఎలా మార్చబోతుందో మరిన్ని వివరాలతో ఇక్కడ విశ్లేషణ ఉంది.

**భారత ఆర్థిక అద్భుతం: ఇది ఎలా సాధ్యం కాబోతోంది? :** భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడం వెనుక కేవలం అదృష్టం లేదు, దశాబ్ద కాలంగా చేపట్టిన క్రమబద్ధమైన సంస్కరణలు ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (యు పి ఐ వంటివి) ద్వారా సామాన్యుడిని ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిని చేయడం దేశానికి పెద్ద బలాన్ని ఇచ్చింది. గతంలో బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న కోట్లాది మంది ఇప్పుడు డిజిటల్ లావాదేవీలు జరుపుతుండటంతో, దేశంలో నగదు చలామణి పెరిగి పారదర్శకత పెరిగింది. ఇది ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వ్యాపారాలు వేగంగా వృద్ధి చెందడానికి దోహదపడింది. మరో ప్రధాన అంశం ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహకాలు (పి ఎల్ ఐ పథకం). ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో మార్పులు వస్తున్న తరుణంలో, మొబైల్ ఫోన్లు, సెమీకండక్టర్లు మరియు ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్ కేంద్రంగా మారుతోంది. గతంలో మనం దిగుమతి చేసుకున్న వస్తువులను ఇప్పుడు ఇక్కడే తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఈ వ్యూహాత్మక మార్పు వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవ్వడమే కాకుండా, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చూపుతున్న వేగం అద్వితీయం. గతంతో పోలిస్తే హైవేల నిర్మాణం, రైల్వేల ఆధునీకరణ మరియు ఓడరేవుల అభివృద్ధి రెట్టింపు వేగంతో జరుగుతున్నాయి. రవాణా ఖర్చులు తగ్గడం వల్ల వస్తువుల ధరలు నియంత్రణలో ఉండటమే కాకుండా, పారిశ్రామిక ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడగలుగుతున్నాయి. ఈ సమగ్రమైన ప్రణాళికే భారత్‌ను అమెరికా కంటే వేగంగా వృద్ధి చెందేలా చేస్తోంది.

**ప్రయోజనాలు :** ఈ ఆర్థిక వృద్ధి కేవలం అంకెలకు పరిమితం కాకుండా, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మార్చబోతోంది. భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినప్పుడు, మన దేశ రూపాయికి అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతుంది. అనేక దేశాలు డాలర్‌కు బదులుగా రూపాయిలో వాణిజ్యం చేయడానికి మొగ్గు చూపుతాయి, ఇది మన ఆర్థిక సార్వభౌమాధికారాన్ని పెంచుతుంది. అలాగే, తలసరి ఆదాయం పెరగడం వల్ల మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, గృహ నిర్మాణం, ఆటోమొబైల్ మరియు సేవా రంగాల్లో విపరీతమైన వృద్ధి కనిపిస్తుంది.

అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ మాట చెల్లుబాటు అవుతుంది. ఆర్థికంగా బలంగా ఉన్న దేశం చెప్పే మాటను ప్రపంచ దేశాలు గౌరవిస్తాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వంటి అంశాల్లో భారత్ వాదన మరింత బలోపేతం అవుతుంది. రక్షణ రంగంలో మనం స్వయంసమృద్ధి సాధించడం వల్ల, ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గి, మనమే ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటాం. ఇది దేశ భద్రతను మరింత పటిష్టం చేస్తుంది.

సాంకేతిక రంగంలో భారత్ ఒక నవకల్పనల కేంద్రంగా మారుతుంది. స్టార్టప్

2026 లో ప్రపంచ వృద్ధికి వివిధ దేశాల సహకారం (శాతాల్లో)ఐ ఎం ఎఫ్ నివేదిక ప్రకారం, 2026 లో ప్రపంచ ఆర్థిక వృద్ధిని నడిపించే మొదటి పది దేశాల వివరాలు ఇలా ఉన్నాయి:

| | |
|---|---|
| 1. | చైనా: 26.6% |
| 2. | భారతదేశం: 17.0% |
| 3. | అమెరికా: 9.9% |
| 4. | ఇండోనేషియా: 3.8% |
| 5. | టర్కీ: 2.2% |
| 6. | నైజీరియా: 1.5% |
| 7. | బ్రెజిల్: 1.5% |
| 8. | వియత్నాం: 1.6 |
| 9. | సౌదీ అరేబియా: 1.7% |
జియోస్టార్ గ్రూప్ 2026 ఫిబ్రవరి 3న ఎమి అవార్డు విజేత స్టీఫన్ బుగాజ్‌ను జెనఎఐ కంటెంట్ ఎ టెక్నాలజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించుకున్నట్లు ప్రకటించింది. ఈ నియామకం, ఏఐ ఆధారిత తదుపరి తరం అనుభవాలను సృష్టించే తమ దృష్టిని వేగంగా అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. బుగాజ్ గతంలో జెన్విడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో క్రియేటివ్ అధికారి గా పనిచేసే సమయంలో భారీగా ఇంటరాక్టివ్ లైవ్ ఈవెంట్ (మైలు) ఫార్మాట్‌ను అభివృద్ధి చేసి, స్ట్రీమింగ్, గేమింగ్, ప్రత్యక్ష ప్రేక్షకుల పాల్గొనడాన్ని కలిపి, ఒక కొత్త అభ్యాసాన్ని సృష్టించారు. 30 సంవత్సరాల అనుభవం గల బుగాజ్, పిక్సార్, టెల్‌టేల్ గేమ్స్, హాన్సన్ రోబోటిక్స్ వంటి ప్రముఖ సంస్థల్లో కీలక టెక్నాలజీ మరియు క్రియేటివ్ నాయకత్వం వహించారు. జియోస్టార్ గ్రూప్ ఇప్పటికే ఏఐ ఆధారిత ఫీచర్లను, సంభాషణ ఇంటర్ఫేస్‌లు, రెండవ-స్క్రీన్ ఎంగేజ్మెంట్, ఏఐ సహాయక కంటెంట్ వర్క్‌ఫ్లోలు వంటి వాటిని అమలు చేస్తోంది. బుగాజ్ చేరికతో, డిజిటల్-ఫస్ట్ ప్రేక్షకులకు అనుకూలమైన తదుపరి తరం అనుభవాలు మరియు ఇంటరాక్టివ్ ఫార్మాట్లలో ప్రగతి మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.



## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

“ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్”, “ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్” తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి ''సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660001189145 & 24660002033491, దూలపల్లి బాబు, దూలపల్లి రాణి, దూలపల్లి వెంకటరావు | 06-Aug-25 Rs. 8,92,574/- 05-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై రెండు వేల ఐదు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే మరియు 4,74,901/- నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల ఒక్క వంద రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, పెదతాడేపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం. 587/12లో, డోర్ నెం. 1-111 సమీపంలో ఉన్న, 212.6 చదరపు గజాల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనంతో కూడిన స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, దీని సరిహద్దులు మరియు కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: స్థలం యొక్క తూర్పు భాగం మరియు 5 అడుగుల దారి, దక్షిణం: కండెల్లి రాములు ఇల్లు, పశ్చిమం: దుప్పల్లి లియమ్మ మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: దులాపల్లి రామారావు స్థలం. | | |
| (Loan A/C No.) 22660001440665, యెలుకుర్తి కృష్ణ, వెలుకుర్తి కల్పనాదేవి | 01-Jul-25 Rs. 2.67.350/- 30-జూన్-25 నాటికి రెండు లక్షల అరవై ఏడు వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం గ్రామ పంచాయతీ పరిధి, తణుకు సబ్-డివిజన్, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని, ఆర్ఎస్ నెం. 115-7 క్రింద ఉన్న మొత్తం 0-48 సెంట్ల స్థలంలో మరియు 195.3 చదరపు గజాల స్థలంలో ఉత్తర వైపున ఉన్న 53.75 చదరపు గజాలు అంటే 44.94 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై ఉన్న 15-86/8E నంబర్ గల ఆర్‌సిసి భవనం, ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు: కాకరపర్తి వేణు గోపాల్ గోడ 21'10'', పడమర: పెద్దాగాడి శ్రీనివాసు స్థలం 21'10'', ఉత్తరం: పంచాయతీ రోడ్డు 22'02'', దక్షిణం: మడసు రాము 22''02'' | | |
| (Loan A/C No.) 22660000766249, షేక్ ఇస్మా, షేక్ రసూల్ బీబీ, | 06-Aug-25 Rs. 9,86,216/- 05-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల పదహారు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మండపాక గ్రామం, మండపాక గ్రామ పంచాయతీ పరిధి, తణుకు ఎస్.ఆర్.ఓ, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని, డోర్ నెం. 4-24 మరియు ఆర్.ఎస్. నెం. 263/4 క్రింద ఉన్న 100 చదరపు గజాల (అనగా 83.61 చదరపు మీటర్ల) స్థలం, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది: తూర్పు: షేక్ అనిల్ సాహెబ్ స్థలం, పడమర: షేక్ సదర్ సాహెబ్ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: షేక్ మీరావల్లి స్థలం. | | |
| (Loan A/C No.) 23660001785533, నక్కా మణికంత, నక్కా కుమారి | 08-Jul-25 Rs. 6,39,606/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఆరు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకాతిరుమల, గున్నంపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం. 290/3లో, డోర్ నెం. 1-112 గల 133 చదరపు గజాల ఆర్‌సిసి భవనం యొక్క సరిహద్దులు: తూర్పు: 3 చదరపు గజాల వెడల్పు గల దారి, పడమర: 4 చదరపు గజాల వెడల్పు గల మార్గం, ఉత్తరం: నా స్థలం, దక్షిణం: కలపాల భూషణం స్థలం. | | |
| (Loan A/C No.) 24660000916954, మార్గాని అచ్చి రాజు, మార్గాని దుర్గా భవాని, మార్గాని సుబ్బలక్ష్మీ | 06-Aug-25 Rs. 8,25,493/- 05-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S.No.లో బేరింగ్ డోర్ నంబర్ 2-197తో కూడిన 193 Sq.Yds R.C.C బిల్డింగ్ విస్తీర్ణం. 205/1H, కలవచర్ల గ్రామం సరిహద్దులుగా ఉంది: కలవచర్ల గ్రామానికి చెందిన మార్గాని సుబ్బలక్ష్మి యొక్క Rcc భవనం, నిడదవోలే మండలం, నిడదవోలు సబ్-డివిజన్, తూర్పు గోదావరి జిల్లా., తూర్పు: పువ్వాడ రాములు సైట్ , పశ్చిమం: కొండేటి రాగ్ హవా, ఉత్తరం: రాజావేధి, ఉత్తరం: రాజావీధి, ఇల్లు | | |
| (Loan A/C No.) 22660000233352, యెలుకుర్తి కృష్ణ, వెలుకుర్తి కల్పనాదేవి | 01-Jul-25 Rs. 8.14.164/- 30-జూన్-25 నాటికిఎనిమిది లక్షల పద్నాలుగు వేల నూట అరవై నాలుగు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం గ్రామ పంచాయతీ పరిధి, తణుకు సబ్-డివిజన్, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని, సర్వే నెం. 115-7 క్రింద ఉన్న మొత్తం 0-48 సెంట్ల స్థలంలో మరియు 195.3 చదరపు గజాల స్థలంలో ఉత్తర వైపున ఉన్న, 53.75 చదరపు గజాలు అంటే 44.94 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న డి. నెం. 15-86/8జు గల ఆర్‌సిసి భవనం, ఈ క్రింది సరిహద్దులతో: తూర్పు: కాకరపర్తి వేణు గోపాల్ గోడ 21'10'', పడమర: పెద్దాగాడి శ్రీనివాసు స్థలం 21'10'', ఉత్తరం: పంచాయతీ రోడ్డు 22'02'', దక్షిణం: మడసు రాము 22'02''. | | |
| (Loan A/C No.) 21630000005494, చెడెల్ల చరణ్ తేజ, చెడెల్ల శశికళ | 01-Jul-25 Rs. 19,76,971/- 30-జూన్-25 నాటికి పంతొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అత్తిలి గ్రామంలో, అత్తిలి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో, అత్తిలి మండలం, అత్తిలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పశ్చిమ గోదావరి జిల్లాలో, సర్వే నెం. 918/1లో ఉన్న 0.24 1/2 సెంట్ల లేఅవుట్ భూమిలోని లేఅవుట్ ప్లాట్ నెం. 3లో, 112 చదరపు గజాలు (=93 చదరపు మీటర్లు) విస్తీర్ణంలో, డోర్ నెం. 4-100కు అనుగుణంగా ఉన్న డోర్ నెం. 4-101 గల ఆర్‌సిసి రూఫ్ డాబా ఇల్లు, ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు: గోడవర్తి సత్యనారాయణ కాంపౌండ్ గోడ 45'-00'', పడమర: దాసరి సూర్యనారాయణ ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 22'-06'', దక్షిణం: దాసం దేవి శేష శ్రీ స్థలం 22'-06''. | | |
| (Loan A/C No.) 22630000036093, మల్లుల లక్ష్మీ, మల్లుల సత్యనారాయణ | 18-Aug-25 Rs. 8,47,877/- 16-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** జెరియోట RS నెం 1134/4, మొత్తం 1-59 సెంట్ల విస్తీర్ణం గల స్థలంలో, తూర్పు వైపున ఉన్న 0-06 సెంట్ల విస్తీర్ణంలో, అమలుదారులు ప్లాట్లుగా విభజించిన అత్తిలి గ్రామ పంచాయతీ, అత్తిలి గ్రామం, అత్తిలి SRO, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని 253 చదరపు గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం 19 మరియు 20, ఈ క్రింది సరిహద్దుల లోపల, డోర్ నెం 24-102. 1వ అంశం ప్లాట్ నెం 19 విస్తీర్ణం 129 చదరపు గజాలు, 2వ అంశం ప్లాట్ నెం 20 విస్తీర్ణం 124 చదరపు గజాలు, తూర్పు: 1) ప్లాట్ నెం 12కు చెందిన స్థలం 2) ప్లాట్ నెం 11కు చెందిన స్థలం, పడమర: 1) లేఅవుట్ ప్రకారం 12 అడుగుల వెడల్పు గల రహదారి 2) లేఅవుట్ ప్రకారం 12 అడుగుల వెడల్పు గల రహదారి, ఉత్తరం: 1) 2వ అంశం ప్లాట్ నెం 20 2) ములగలకు చెందిన భూమి, దక్షిణం: 1) లేఅవుట్ ప్రకారం 24 అడుగుల వెడల్పు గల రహదారి 2) 1వ అంశం ప్లాట్ నెం 19. | | |
| (Loan A/C No.) 24660000956558, జలిం మహేష్ బాబు, అంబటి పుష్ప లత | 28-May-25 Rs. 8.83.710/- 27-మే-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** వస్తువు నెం.1: ప్రకాశరావుపాలెం గ్రామంలోని ఆర్.ఎస్.నెం.248/2లో, డోర్ నెం.3-11 గల 114 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి భవనానికి సరిహద్దులు: వస్తువు నెం.2: ప్రకాశరావుపాలెం గ్రామంలోని ఆర్.ఎస్.నెం.248/2లో, డోర్ నెం.3-11 గల 194 చదరపు గజాల ఖాళీ స్థలంలో 80 చదరపు గజాల విస్తీర్ణానికి సరిహద్దులు: వస్తువు 1 మరియు 2 యొక్క మొత్తం విస్తీర్ణం 114+80= 194 చదరపు గజాలు, ఇది తూర్పు గోదావరి జిల్లా, అనంతపల్లి సబ్-డివిజన్, నల్లజర్ల మండలం, ప్రకాశరావుపాలెం గ్రామానికి చెందిన జాలెం మహేష్ బాబు యొక్క ఆర్‌సిసి భవనం. తూర్పు: I) కంకిపాటి జగారావు ఇల్లు ii) కంకిపాటి జగారావు ఇల్లు, పడమర: I) కె.ఎన్.రోడ్డు మార్జిన్ భూమి ii) నా స్థలం, ఉత్తరం: I) 2వ వస్తువు స్థలం ii) పంచాయతీ రోడ్డు, దక్షిణం: I) జొన్నకూటి ఇందిరా ప్రియదర్శిని ఇల్లు ii) 1వ వస్తువు ఇల్లు | | |
| (Loan A/C No.) 24660000643657, ఉప్పలపాటి సూర్య శివనారాయణ, ఉప్పలపాటి రుక్మిణి | 08-Jul-25 Rs. 9,60,618/- 08-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల అరవై వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్ఎస్ నెం. 257-7లో, డోర్ నెం. 3-56/19 గల 145 చదరపు గజాల ఆర్‌సిసి భవనం, దాని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: కటం సూర్యకుమారి ఇల్లు, పడమర: మురుగుబోడు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దొంగ మంగ ఇల్లు. పిన్ కోడ్: 534326. | | |
| (Loan A/C No.) 24660000742011, షేక్ అక్బర్ బాషా, షేక్ దస్తగిరమ్మ | 29-Apr-25 Rs. 6,25,374/- 25-ఏప్రియల్-25 నాటికి ఆరు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పత్రం ప్రకారం సర్వే నెం 96/సి ఇంటి నెం 1-115 (అసెస్మెంట్ నెం 678) విస్తీర్ణం 66.11 చదరపు గజాలు, బుడిదపాడు గ్రామం, కె. నాగలాపురం (పోస్ట్), గూడూరు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 518467, గూడూరు సబ్ రిజిస్ట్రేషన్, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, ఈ క్రింది వివరాలతో: మొత్తం విస్తీర్ణం 66.11 చదరపు గజాలు, ఇంటి ఆస్తి కొలతలు 595 చదరపు అడుగులు, తూర్పు వైపు 35 అడుగులు, పడమర వైపు 35 అడుగులు, ఉత్తరం వైపు 17 అడుగులు, దక్షిణం వైపు 17 అడుగులు, తూర్పు: రోడ్డు, పడమర: కటికేల శ్రీనివాసులు గారి ఇల్లు, ఉత్తరం: మొహిన్ బాషా గారి ఇల్లు, దక్షిణం: మాసూమ్ వలి గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 23630000036972, కటెగిరి మధుసుదన్ కటెగిరి లక్ష్మీ బాయి | 25-Jul-25 Rs. 16.35.698/- 25-జూలై-25 నాటికి పదహారు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రోడ్డు, కర్నూలు జిల్లా, డోర్ నెం 69/706 సమీపంలో, సర్వే నెం 15/3లోని ప్లాట్ నెం 28, 29, 33 మరియు 34 భాగంలో, 67.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి వివరాలు: వార్డు నెం 69, జోహరాపురం గ్రామం, కర్నూలు నగరం, కర్నూలు జిల్లా. విస్తీర్ణం 67.5 చదరపు గజాలు, సర్వే నెం 15/3, ప్లాట్ నెం 28, 29, 33 మరియు 34 భాగం, వార్డు నెం 69, జోహరాపురం గ్రామం. విస్తీర్ణం: గ్రౌండ్ ఫ్లోర్ 600 చదరపు అడుగులు, తూర్పు: ఎస్. వెంకటన్న స్థలం 45 అడుగులు, పడమర: రోడ్డు 45 అడుగులు, ఉత్తరం: షబీర్ ఇల్లు 13.5 అడుగులు, దక్షిణం: శ్రీనివాసులు స్థలం 13.5 అడుగులు. | | |
| (Loan A/C No.) 23630000051213, కటెగిరి మధుసుదన్, కటెగిరి లక్ష్మీ బాయి | 25-Jul-25 9,58,002/- 25-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు రూపాయలు మాత్రమే | 29-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రోడ్డు, కర్నూలు జిల్లా, విస్తీర్ణం డి. నెం. 69/706 సమీపంలో, సర్వే నెం. 15/3లోని ప్లాట్ నెం. 28, 29, 33 మరియు 34 భాగంలో, 67.5 చదరపు గజాల విస్తీర్ణంలో, వార్డు నెం. 69, జోహరాపురం గ్రామం, కర్నూలు నగరం, కర్నూలు జిల్లాలో ఉన్న ఆస్తికి సంబంధించిన వివరాలు: విస్తీర్ణం 67.5 చదరపు గజాలు, సర్వే నెం. 15/3, ప్లాట్ నెం. 28, 29, 33 మరియు 34 భాగం, వార్డు నెం. 69, జోహరాపురం గ్రామం, విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ 600 చదరపు అడుగులు, తూర్పు: ఎస్. వెంకటన్న స్థలం 45 అడుగులు, పడమర: రోడ్డు 45 అడుగులు, ఉత్తరం: షబీర్ ఇల్లు 13.5 అడుగులు, దక్షిణం: శ్రీనివాసులు స్థలం 13.5 అడుగులు. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ''సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు.''

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-
తేదీ : : 03/02/2026 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్






# సహనమే గెలిపించింది

● అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధాని వ్యాఖ్యలు ● ఎన్డీఏ సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోడీ
● ఒప్పందం కుదరడంతో ప్రధాని మోడీని సత్కరించిన కేంద్రమంత్రులు, ఎంపీలు

న్యూఢిల్లీ : భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ఈ శతాబ్దపు అతి పెద్ద ఈవెంట్గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఆ ఒప్పందం ప్రపంచ వేదికపై భారత్కు పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.
'భారత్ ఇప్పుడు ప్రపంచ వ్యవహారాల్లో కీలక శక్తిగా ఎదుగుతోంది. గ్లోబల్ సమతుల్యతను కాపాడడంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత్ ప్రపంచ వేదికపై నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం ఈ శతాబ్దపు అతిపెద్ద ఈవెంట్. ట్రంప్ విధించిన సుంకాలపై ప్రజలు మమ్మల్ని విమర్శించారు. అయినా సహనంతో ఉన్నాం. అదే ఇప్పుడు గెలిపించింది. ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించింది. వాణిజ్య చర్చల పట్ల ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనం. ఇది భారత ఎగుమతులు, పెట్టుబడులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు తెస్తుంది' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.
రాబోయే 25 ఏళ్ల దృష్టితో బడ్జెట్ 2026 రూపొందించాం : ప్రధాని మోదీ కేంద్ర బడ్జెట్ 2026ను రాబోయే 25 సంవత్సరాల దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ ఉద్దేశాలు, దీర్ఘకాలిక లక్ష్యాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని సూచించారు. బడ్జెట్లోని ప్రాధాన్యాంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఎంపీల బాధ్యత అని ఆయన అన్నారు.
'దేశవ్యాప్తంగా ఎన్డీఏ బలపడుతోంది' : దేశవ్యాప్తంగా అనేక చిన్న పార్టీలూ ఎన్డీఏతో చేతులు కలుపుతున్నాయని ప్రధాని చెప్పారు. ఇప్పుడు ఎన్డీఏతో కలిసిన పార్టీల సంఖ్య 50 శాతానికి మించిపోయిందని అన్నారు. ఇది దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా ఎన్డీఏ రాజకీయ దృక్పథానికి పెరుగుతున్న ఆదరణను చూపిస్తోందని పేర్కొన్నారు.
9 ఎఫ్టీఏలు, 39 దేశాలతో ఒప్పందాలు: కిరణ్ రిజిజు ఇటీవలే భారత్ తొమ్మిది వాణిజ్య ఒప్పందాలు పూర్తి చేసిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రధాని నాయకత్వంలో చారిత్రక వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని అన్నారు. 39 అభివృద్ధి చెందిన దేశాలతో ఎఫ్టీఏలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇది దేశానికి చారిత్రక ఘట్టమని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలకు భారత్ కు ప్రాధాన్యం ఇస్తున్నాయన్న చెప్పడానికి అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ఒక ఉదాహరణ అని తెలిపారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ తమపై తప్పుడు ప్రచారాలు చేస్తోందని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు భారత్ –అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంతో ప్రధాని నరేంద్ర మోదీని కేంద్రమంత్రులు, ఎంపీలు సత్కరించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో బీజేపీ, టీడీపీ, జేడీయూ, ఎల్జేపీఆర్ శివసేన, జేడీఎస్ సహా ఎన్డీఏలోని ఇతర పార్టీల ఎంపీలు హాజరయ్యారు. రాజకీయం, పాలనాపరమైన అంశాలు సహా బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధాని, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ట్రూత్ సోషల్లో భారత్––అమెరికా ట్రేడ్ డీల్ను ప్రకటించారు. ప్రధాని మోదీతో ఫోన్లో చర్చలు జరిపిన ట్రంప్, వాణిజ్య భారత్తో వాణిజ్య ఒప్పందానికి అంగీకారం తెలిపినట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. భారత్పై విధించిన ప్రతీకార సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ భారీ స్థాయిలో అమెరికా ఎనర్జీ, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఆగస్టు 2025లో అమెరికా భారత్పై 50శాతం సుంకాలు విధించింది.

# అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం

● ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు ● దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందన్న ప్రభుత్వ వర్గాలు
● రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పష్టీకరణ ● వెనిజువెలా నుంచి ముడి చమురు కొనుగోలు చేయనున్నట్లు ప్రకటన ● వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నిత రంగాలను కాపాడే ప్రయత్నం



న్యూఢిల్లీ : అమెరికాతో కుదిరిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ముప్పు లేదని, వారి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చిచెప్పాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నితమైన రంగాలను విదేశీ ప్రభావం నుంచి కాపాడేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశాయి. అదే సమయంలో దేశ ఇంధన అవసరాల కోసం వెనిజువెలా నుంచి ముడి చమురును కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించాయి. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన చర్చల అనంతరం వెలువడిన ఈ ఒప్పందంపై వస్తున్న సందేహాలకు ప్రభుత్వ వర్గాలు మంగళవారం పూర్తి వివరణ ఇచ్చాయి.
రైతులే మాకు ముఖ్యం : అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్యం అంటే భారతీయ రైతులు నష్టపోతారనే ఆందోళన ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టతనిచ్చాయి. "మా చర్చల్లో ప్రధాన అజెండా రైతుల రక్షణే. వ్యవసాయం, డెయిరీ రంగాలు భారత్కు గుండెకాయ లాంటివి. ఈ రంగాల్లోకి విదేశీ ఉత్పత్తులను ఇష్టారీతిన అనుమతించం. 'కీ ప్రొటెక్షన్స్' విషయంలో ఎక్కడా తగ్గలేదు. మార్కెట్ విస్తరణ జరుగుతున్నా, దేశీయ రైతుల ప్రయోజనాలకు రక్షణ కవచం ఉంటుంది" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి.
వెనిజువెలా ఆయిల్ ఎందుకు?
ఇంధన సరఫరా విషయంలో భారత్ తన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. "మేము చమురు ఎక్కడి నుంచి కొనాలనేది ఆయా మార్కెట్ రేట్లపై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ఆంక్షలు లేని ఏ దేశం నుంచైనా మేము ఆయిల్ కొంటాం. గతంలో వెనిజువెలాపై ఆంక్షలు ఉన్నాయి కాబట్టి కొనలేదు. ఇప్పుడు ఆంక్షలు తొలగిపోయాయి. కాబట్టి కచ్చితంగా కొంటాం" అని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు.
ట్రంప్ మాస్టర్ ప్లాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు రోజుల క్రితం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మేము ఒక డీల్ కుదుర్చుకున్నాం. భారత్ ఇకపై వెనిజువెలా నుంచి ఆయిల్ కొంటుంది. ఈ కాన్సెప్ట్పై ఒప్పందం జరిగింది" అని ఆయన వెల్లడించారు. అటు రష్యాను దెబ్బకొట్టడానికి, వెనిజువెలాను దగ్గర చేసుకోవడానికి ట్రంప్ ఈ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, భారత్పై విధించిన టారిఫ్లను కూడా ట్రంప్ ఎత్తేశారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ తర్వాత ట్రంప్ ఈ గుడ్ న్యూస్ చెప్పారు. భారతీయ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. ఇది భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరట. పరస్పర సుంకాల తగ్గింపు ద్వారా ఇరు దేశాలకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
సంబంధాలు మళ్లీ పట్టాలెక్కాయి : గత ఏడాది కాలంగా భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనడంపై ట్రంప్ ఆగ్రహంతో ఉన్నారు. భారత్పై ప్రతీకారంగా భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. ఇది దశాబ్ద కాలంలోనే అత్యంత గడ్డు పరిస్థితి. కానీ తాజా ఒప్పందంతో ఆ మబ్బులన్నీ విడిపోయాయి. వ్యూహాత్మక, ఆర్థిక సహకారం మళ్లీ బలపడింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.45 లక్షల కోట్లు) చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయ ప్రాధాన్యతలను కాపాడుకుంటూనే, అమెరికాతో బంధాన్ని పెనవేసుకోవడమే ఈ ఒప్పందం సారాంశం అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు వెల్లడికానున్నట్లు అధికారులు తెలిపారు.



# లోక్‌సభలో గందరగోళం

● కాగితాలు చించి విసిరిన విపక్ష సభ్యులు ● రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆందోళన ● స్పీకర్ చైర్‌పై పత్రాలు విసిరిన ఎంపీలు ● 8 మంది ఎంపీలు సస్పెండ్ ● మిగిలిన బడ్జెట్ సెషన్ మొత్తం సభ నుంచి వేటు

న్యూఢిల్లీ : లోక్సభలో మరోసారి తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభ కార్యకలాపాలు మంగళవారం పూర్తిగా స్థంభించాయి. స్పీకర్ చైర్పై నిరసన వ్యక్తం చేస్తూ కొందరు సభ్యులు కాగితాలు చించి విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ ఘటనపై కఠినంగా స్పందించిన స్పీకర్ మొత్తం బడ్జెట్ సమావేశాల కాలానికి ఎనిమిది విపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు.
మంగళవారం మధ్యాహ్నం పలు సార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ మళ్లీ సమావేశమైంది. ఆ సమయంలో చైర్లో ఉన్న ఎంపీ దిలీప్ సైకియా సభను ప్రారంభించగానే విపక్ష సభ్యులు నిరసనలు చేపట్టారు. నినాదాలు చేస్తూ వెల్లోకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు పత్రాలు చించి స్పీకర్ వైపు విసరడం కలకలం రేపింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులను గుర్తించారు. సస్పెండ్ అయిన వారిలో ఎంపీలు హిబీ ఈడెన్, అమరీందర్ సింగ్, రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గుర్జీత్ సింగ్, కిరణ్కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరిపై మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం తీవ్ర గందరగోళం కొనసాగడంతో లోక్సభ బుధవారానికి వాయిదా పడింది.
పార్లమెంట్ వెలుపల నిరసన : మరోవైపు, ఎంపీల సస్పెన్షన్పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ ఎంపీలు పార్లమెంట్ భవనం వెలుపల నిరసన వ్యక్తం చేశారు. అవన్నీ ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని తెలిపారు. విపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని వారు ఆరోపించారు. సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.
పోరాటం చేస్తాం: సస్పెండ్ అయిన ఈడెన్ లోక్సభ నుంచి సస్పెండ్ అయిన తర్వాత హిబీ ఈడెన్ మాట్లాడుతూ, "ప్రతిపక్ష నాయకుడు పార్లమెంటు లోపల ఎందుకు మాట్లాడలేకపోతున్నారో స్పష్టంగా చెప్పారు. దానికి కారణం ప్రధానమంత్రి అమెరికా ముందు లొంగిపోయిన తీరు, వాణిజ్య ఒప్పందం కుదిరిన విధానం, ఆ ఒప్పందంలో జరిగిన అక్రమాలే. ఎప్స్టీన్ విషయం పార్లమెంటులో చర్చించాల్సిన అంశం, కానీ ఈ విషయాలేవీ చర్చించడం లేదు. మేం సభ లోపల, వెలుపల మా నిరసనను కొనసాగిస్తాం. మా ఎనిమిది మంది ఎంపీలను సస్పెండ్ చేశారు, కానీ మేం పార్లమెంటు లోపల, వెలుపల మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని తెలిపారు. అయితే లోక్సభలో గందరగోళానికి కారణంగా భారత్– చైనా సరిహద్దు ఘర్షణలకు సంబంధించిన అంశం నిలిచింది. 2020లో జరిగిన భారత్– చైనా ఘర్షణలపై మాజీ ఆర్మీ చీఫ్ నరవణె రాసిన ప్రచురితం కాని పుస్తకంలోని కొన్ని విషయాలను సభలో ప్రస్తావించాలని రాహుల్ గాంధీ ప్రయత్నించారు. అయితే అవి అధికారికంగా వెలువడని సమాచారమని పేర్కొంటూ స్పీకర్ అనుమతి ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు ప్రారంభించారు.
రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ప్రభుత్వం కీలక జాతీయ భద్రతా అంశాలపై చర్చకు భయపడుతోందని ఆరోపించారు. సైన్యానికి సంబంధించిన విషయాలపై పారదర్శకత ఉండాలని, పార్లమెంట్లో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మరోవైపు అధికార పక్షం మాత్రం విపక్షంపై మండిపడింది. సభా నియమాలను పాటించకుండా, అల్లరి సృష్టించడం సమంజసం కాదని పేర్కొంది. సభా కార్యకలాపాలను అడ్డుకోవడం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆటంకమని వ్యాఖ్యానించింది. చర్చలు జరపడానికి సభ ఉందని, హింసాత్మక చర్యలు సరైన మార్గం కాదని తెలిపింది. ఇటీవల కాలంలో లోక్సభ, రాజ్యసభల్లో తరచూ జరుగుతున్న నిరసనలతో సభా సమయం వృథా అవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. బడ్జెట్ సమావేశాల కీలక దశలో పలు ఘటనలు జరగడం గమనార్హం.

# దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

● ట్రంప్ ఆంక్షలకు వణికిపోయిన ప్రధాని మోడీ ● ప్రజల కష్టార్జితాన్ని అమెరికాకు దోచిపెట్టిన ప్రధాని
● అమెరికాలో అదానీపై కేసు, ఎప్ స్టీన్ ఫైల్స్ కారణంగానే రాజీ ఫార్ములా
● అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు. భారత జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని దుయ్యబట్టారు. లోక్సభ నుంచి బయటకు వచ్చిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 4 నెలలుగా ఆగిపోయిన ఒప్పందం సాయంత్రానికి ఎలా జరిగిందని ప్రతిపక్ష రాహుల్గాంధీ ప్రశ్నించారు. ప్రధాని మోదీపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవటం ఇదే మొదటిసారి అని రాహుల్ అన్నారు."అమెరికా ఒత్తిడితో ప్రధాని మోదీ వణికిపోయారు. అమెరికాకు మోదీ మన దేశాన్ని అమ్మేశారు. నాలుగు నెలలుగా నిలిచిన ఒప్పందంపై అకస్మాత్తుగా సోమవారం రాత్రి మోదీ సంతకం చేశారు. సంతకం చేయాలని మోదీపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అమెరికా ఒత్తిడితోనే ఒప్పందంపై మోదీ రాజీపడ్డారు. ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారు. నరేంద్ర మోదీ ఇమేజ్ను వేలాది కోట్ల రూపాయలు వ్యయం చేసి తీర్చిదిద్దారు. అందుకే మన ప్రధాని రాజీపడాల్సి వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అనేది దేశప్రజలు ఆలోచించాలి. కానీ చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతను అడ్డుకున్నారు. దేశ రైతుల కష్టాన్ని ఈ ఒప్పందంలో మోదీ అమ్మేశారు. కేవలం రైతులనే కాదు దేశాన్ని కూడా అమ్మేశారు. అందుకే నన్ను సభలో మాట్లాడనివ్వలేదు." అని లోక్సభలో ప్రతిపక్ష నేత ––రాహుల్గాంధీ, అన్నారు.
వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు : "అదానీపై అమెరికాలో ఓ కేసు ఉంది. వాస్తవానికి ఆ కేసు మోదీపై పెట్టాల్సిన కేసు. వారు అదానీని టార్గెట్ చేయటంలేదు. వారు నరేంద్ర మోదీ ఆర్థిక నిర్మాణాన్ని టార్గెట్ చేశారు. రెండోది ఎప్స్టీన్ ఫైల్స్ అవి ఇంకా విడుదల కాలేదు. అమెరికా బయటపెట్టని ఎప్స్టీన్ ఫైల్సో చాలా విషయాలున్నాయి. ఎప్స్టీన్ ఫైల్స్ విషయంలో మోదీపై చాలా ఒత్తిడి ఉంది. వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు. ప్రధాని అమెరికాకు ఎందుకు లొంగిపోయారన్నది ప్రజలు అర్థం చేసుకోవాలి." అని రాహుల్ గాంధీ అన్నారు.
రాహుల్ గాంధీ విమర్శలకు బీజేపీ కౌంటర్ బీ మరోవైపు వాణిజ్య ఒప్పందం విషయమై అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ తలొగ్గారన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలను అధికారపక్షం తిప్పికొట్టింది. కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలకు అనుకూలమా?లేక వ్యతిరేకమా? చెప్పాలని బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.
పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు : అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ దుయ్యబట్టారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా సభ అదుపులోకి రాకపోవడంతో బుధవారానికి లోక్సభ వాయిదా పడింది. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. ఈ ఆందోళనలో రాహుల్గాంధీ, ప్రియాంకగాంధీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సరెండర్ మోదీ, ఎప్స్టీన్ మోదీ, మోదీ–ట్రంప్ అంటూ నినాదాలు చేశారు.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్

● భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం
● 140కోట్ల భారతీయులకు ఉపయుక్తంగా ఒప్పందం
● కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో భారత్కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సోమవారం రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వాణిజ్య ఒప్పందం జరిగిందని 140 కోట్ల భారతీయులకు ఈ ట్రేడ్ డీల్ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ డీల్ను భారత భవిష్యత్ మార్చే ఒప్పందాన్ని అభివర్ణించారు. వాణిజ్య ఒప్పందం విషయాన్ని పార్లమెంటులో చెప్పాలని చూసినా, రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్షాలు తీవ్ర నిరసన చేపట్టాయని చెప్పారు."భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం జరిగింది. సోమవారం రాత్రి మోదీ నేతృత్వంలో వాణిజ్య ఒప్పందం జరిగింది.

## హెచ్-1బి వీసా రిజిస్ట్రేషన్ షెడ్యూల్ విడుదల!!




వాషింగ్టన్: అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణుల కోసం ఇచ్చే హెచ్–1బి వీసా విధానంలో యూఎస్ ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి హెచ్–1బి వీసా రిజిస్ట్రేషన్ షెడ్యూల్ను యూఎస్ సిటిజన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ అధికారికంగా ప్రకటించింది. ఈసారి నిబంధనలు గతంతో పోలిస్తే మరింత కఠినంగా ఉండటంతో విదేశీ ఉద్యోగార్థుల్లో ఆందోళన మొదలైంది. ముఖ్యంగా ఐటీ, టెక్నాలజీ, ఇంజినీరింగ్ రంగాల్లో అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న వారికి ఈ మార్పులు కీలకంగా మారనున్నాయి. కొత్త విధానాల ద్వారా కేవలం అధిక నైపుణ్యం కలిగిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యుఎస్ సిఐఎస్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం హెచ్–1బి వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 మార్చి 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్కు చివరి తేదీ మార్చి 19గా నిర్ణయించారు. అనంతరం లాటరీ ఫలితాలను మార్చి 31వ తేదీన ప్రకటించనున్నారు. ఈసారి కూడా ముందుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసిన వారిలో నుంచే అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులే ఏప్రిల్ 1 నుంచి పూర్తి స్థాయిలో హెచ్–1బి వీసా పిటిషన్లు దాఖలు చేయడానికి అర్హులు అవుతారు. నియామక సంస్థలు ముందుగా ఖూజ×ూ వెబ్సైట్లో అకౌంట్ క్రియేట్ చేసి తమ ఉద్యోగుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇక ఈసారి వీసా ప్రక్రియలో అత్యంత చర్చనీయాంశంగా మారింది భారీ ఫీజు పెంపు. ట్రంప్ ప్రభుత్వం 2025 సెప్టెంబర్లో తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, కొన్ని హై–స్కిల్డ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు అదనంగా 1,00,000 డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా అమెరికా వెలుపల నుంచి వీసా కోసం దరఖాస్తు చేసే వారికి ఈ అదనపు భారం తప్పనిసరి కానుంది.

# భారత్ అమెరికా ట్రేడ్ డీల్

● వ్యాపార వర్గాల్లో జోష్ ● పలు రంగాలకు పెరగనున్న ఆర్థిక ప్రయోజనాలు ● పెరగనున్న ఉద్యోగ అవకాశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి భారత్ అమెరికా మధ్య కుదిరిన తాజా ట్రేడ్ డీల్ ఆంధ్రప్రదేశ్కు ఆర్థికంగా కీలక మలుపుగా మారనుంది. ఈ ఒప్పందంతో అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తులపై టారిఫ్లు తగ్గడం వల్ల రాష్ట్రం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, టెక్స్టైల్, ఇంజనీరింగ్, రసాయన రంగాలకు ఈ డీల్ పెద్ద ఊతంగా మారనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సముద్ర ఆహార ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉంది. ట్రేడ్ డీల్ కారణంగా అమెరికాలో శ్రింప్, చేపలు వంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగే అవకాశముంది. దీనివల్ల మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ఆదాయం పెరగడంతో పాటు ప్రాసెసింగ్ యూనిట్లకు కొత్త ఆర్డర్లు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజ్లు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు కూడా మరింత చురుగ్గా మారనున్నాయి. టెక్స్టైల్ మరియు గార్మెంట్ రంగాల్లో ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ ఒప్పందం కొత్త మార్కెట్ను తెరుస్తోంది. అమెరికా నుంచి వచ్చే ఆర్డర్లతో మీవీజులకు పనిభారం పెరిగి, ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశముంది. ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటో భాగాలు, మెషినరీ తయారీ రంగాల్లోనూ రాష్ట్ర పరిశ్రమలకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు లభించనున్నాయి. రసాయనాలు, ఫార్మా, సముద్ర ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విదేశీ మారక ద్రవ్య ప్రవాహం పెరుగుతుందని అంచనా. దీని ప్రభావంతో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలు కూడా బలపడతాయి. ఎగుమతుల ఆధారిత పరిశ్రమలకు రుణ సదుపాయాలు పెరగడం వల్ల కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. ట్రేడ్ డీల్ వల్ల 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి బలం చేకూరడంతో పాటు ఆంధ్రప్రదేశ్లో తయారీ రంగ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే పరిస్థితి ఏర్పడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీని ఫలితంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, రాష్ట్ర ఆర్థిక వృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.

రాజ్యాంగాన్ని పాటించలేకపోతే

# భారత్‌ను వీడండి

● వాట్సాప్, మెటాకు సుప్రీంకోర్టు వార్నింగ్
● పౌరుల గోప్యతపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
● భారత ప్రజల హక్కులను కాపాడే విషయంలో రాజీపడేది లేదని స్పష్టీకరణ




న్యూఢిల్లీ : భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని ప్రఖ్యాత సోషల్ మీడియా కంపెనీలు వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు పలికింది. భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని వాట్సాప్, మెటాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. పేద మహిళ, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే నిరుపేద వ్యక్తి, ఎవరైనా తమిళం మాత్రమే మాట్లాడే వ్యక్తి లాంటి వాళ్లకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని సోషల్ మీడియా కంపెనీలను సుప్రీంకోర్టు బెంచ్ నిలదీసింది. కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారని ధర్మాసనం పేర్కొంది. 2024 నవంబరు 18న వాట్సాప్ నిర్వాహక కంపెనీ మెటాపై రూ.213.14 కోట్ల జరిమానాను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించింది. వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్మెంట్ కంపెనీలకు షేర్ చేసే ప్రక్రియపైనా ఐదేళ్ల నిషేధాన్ని విధించింది. "వాడితే వాడండి, లేదంటే వదిలేయండి" అన్నట్టుగా వాట్సాప్ ప్రైవసీ పాలసీ ఉందని సీసీఐ వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాట్సాప్, మెటా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశాయి. మంగళవారం వీటిపై విచారణ నిర్వహించే క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యలు చేసింది.
ఆప్ట్ ఔట్ గురించి మాలాంటి వాళ్లకే తెలియదు : భారత ప్రభుత్వ సంస్థ సీసీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాట్సాప్, మెటా కంపెనీల తరఫు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అఖిల్ సిబల్ వాదనలు వినిపించారు. నిలిపివేయండి (ఆప్ట్ ఔట్) అనే ప్రస్తావన తమ ప్రైవసీ పాలసీలో ఉందని, అలాంటప్పుడు యూజర్ల సమాచారాన్ని తాము వాణిజ్య ప్రకటనల సంస్థలకు బదిలీ చేయడంపై అభ్యంతరం ఎందుకని వాట్సాప్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఆప్ట్ ఔట్ లాంటి ఆప్షన్ల గురించి తమలాంటి వాళ్లకే సరిగ్గా తెలియదని, ఎక్కడో బిహార్లోని మారుమూల పల్లెల్లో ఉండే భారతీయులకు ఎలా తెలుస్తుందని సుప్రీంకోర్టు బెంచ్ ప్రశ్నించింది. ప్రైవసీ పాలసీ మాటున భారతీయ వాట్సాప్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేస్తున్నారని మండిపడింది. ఇలా జరగకుండా అడ్డుకుంటామని ధర్మాసనం తేల్చి చెప్పింది.
సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యక్తిగత అనుభవం : ఈక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తన వ్యక్తిగత అనుభవం ఒకటి చెప్పారు. "కొంతమంది వాట్సాప్ యూజర్లు, డాక్టర్లతో వాట్సాప్లో ప్రైవేట్ ఛాటింగ్ చేశారట. ఆ వెంటనే వాళ్లకు మెడిసిన్స్కు సంబంధించిన యాడ్స్ కనిపించడం మొదలైందట. ఈ లెక్కన యూజర్ల సమాచారాన్ని, ఆసక్తులను కూడా డబ్బుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని సీజేఐ పేర్కొన్నారు. వాట్సాప్ తరఫు న్యాయవాదులు స్పందిస్తూ, అన్ని వాట్సాప్ మెసేజ్లు ఎండ్ టు ఎండ్ ఎన్క్రిప్టెడ్గా ఉంటాయన్నారు. స్వయంగా వాట్సాప్ కంపెనీ కూడా వాటిని చూడలేదని స్పష్టం చేశారు.
యూజర్ల మెటా డేటా భద్రతకు మార్గదర్శకాలివ్వండి : సీసీఐ తరఫు న్యాయవాది తుషార్ మెహతా జోక్యం చేసుకుంటూ, యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్మెంట్ కంపెనీలకు షేర్ చేసే విషయంలో వాట్సాప్, మెటాలు దోపిడీదారు వైఖరితో అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. యూజర్ల నుంచి నిర్దిష్ట అనుమతిని పొందకుండానే వారి వ్యక్తిగత యాక్టివిటీలు, ఆసక్తుల సమాచారాన్ని సోషల్ మీడియా కంపెనీలు అమ్ముకోకుండా నిరోధించాలని తుషార్ మెహతా కోరారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ప్రకారం సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రత కోసం నిర్దిష్ట మార్గదర్శకాలను ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు.
మెటా డేటా భద్రతపై సూచనలివ్వండి.. కేంద్రానికి ఆదేశం :తుషార్ మెహతా వాదనతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఏకీభవిస్తూ రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని వాట్సాప్, మెటాలను హెచ్చరించారు.




# పెద్దపులి సంచారంపై ఆందోళన వద్దు

● పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మరంగా గాలింపు ప్రయత్నాలు ● ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత : మంత్రి దుర్గేష్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం కేబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని, దాని ఆనవాళ్లు గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని అధికారి చెప్పారన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒకసారి పులి సంచారం చేసిందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దపులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

# జనసేనకు బొలిశెట్టి సత్యనారాయణ గుడ్ బై

### జనసేన నాయకులకు గుర్తింపు లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ పార్టీకి గుడ్‌బై చెప్పడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో తనకు ఇక సరిపడదని స్పష్టంగా వ్యాఖ్యానించిన బొలిశెట్టి, జనసేనలో కొనసాగలేనని ప్రకటించారు. కొంతకాలంగా పార్టీలో తనకు జరుగుతున్న అన్యాయం, కూటమి రాజకీయాల్లో జనసేన నేతలకు తగిన గుర్తింపు లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డప్పటికీ, కీలక నిర్ణయాల్లో తన మాటకు విలువ లేకుండా పోయిందని బొలిశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కూటమి ఏర్పాటైన తర్వాత జనసేన బలహీనంగా మారుతోందని, కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో పార్టీ అధినేతతో భిన్నాభిప్రాయాలు తీవ్రమయ్యాయని, అందుకే జనసేనతో తన ప్రయాణానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. బొలిశెట్టి నిష్క్రమణ జనసేనకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్న సమయంలో, మరోవైపు సీనియర్ నేతలు అసంతృప్తితో బయటకు రావడం పార్టీ అంతర్గత పరిస్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. బొలిశెట్టి భవిష్యత్ రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

### వైసీపీ ప్రవర్తనతోనే

# ఆ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ



సూర్యప్రతినిధి, ఒంగోలు : వైసీపీ నేతల భాష, ప్రవర్తన కారణంగానే ఆ పార్టీ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధికార ప్రతినిధి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సాధినేని యామిని శర్మ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఒంగోలులోని బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహిళల పై అసభ్య వ్యాఖ్యలు, అసెంబ్లీలో సంస్కారహీన రాజకీయాలు వైసీపీ పాలనకు నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మహిళా నేతలపై క్యారెక్టర్ అసాసినేషన్ చేయడం, తల్లుల పేర్లు, వ్యక్తిగత అంశాలను రాజకీయ ఆయుధాలుగా వాడటం అత్యంత దిగజారిన రాజకీయమని యామిని శర్మ మండిపడ్డారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు మహిళా సమాజాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. ఇలాంటి నేతలతో మహిళలు, కుటుంబాలు ఎలా భవిష్యత్తును నమ్మగలరని ఆమె ప్రశ్నించారు.తిరుపతి లడ్డు కల్తీ ఘటన పై కూడా యామిని శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ. 250 కోట్ల విలువైన ఈ కుంభకోణంలో పవిత్ర ప్రసాదాన్ని కూడా వదలకుండా కల్తీ చేశారని ఆరోపించారు. ఆవు నెయ్యి స్థానంలో పామ్ ఆయిల్, రసాయనాలు వాడటం ద్వారా భక్తుల విశ్వాసాన్ని వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. ఈ వ్యవహారంలో బాధ్యత నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. హిందువుల మనోభావాలను పదేపదే గాయపరుస్తూ కూడా వైసీపీ నేతల్లో ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆమె అన్నారు. ఆలయాల విషయంలో జరిగిన అవకతవకల పై ప్రశ్నించిన హిందువులను జైలుకు పంపిన చరిత్ర వైసీపీదేనని పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఘోరంగా తిరస్కరించి 11 సీట్లకే పరిమితం చేశారని తెలిపారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని యామిని శర్మ ఆరోపించారు. నవరత్నాలు కాగితాలకే పరిమితమయ్యాయని, ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పుడు డ్రామాలు చేయడం కాదు, ప్రజల ముందుకు వచ్చి ఐదేళ్ల పాలనపై సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, మంచి పాలన పై దృష్టి పెట్టిందని, లడ్డు కల్తీ ఘటనపై సుప్రీం కోర్టు దర్యాప్తుతో నిజాలు బయటకు వస్తాయని యామిని శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారెవ్వరినీ వదిలిపెట్టబోమని ఆమె స్పష్టం చేశారు.

# మోడీ నాయకత్వంలో భారత్ మరో చారిత్రాత్మక విజయం

● సముద్ర ఉత్పత్తులకు పెరగనున్న డిమాండ్

● అమెరికా పన్నుల తగ్గింపుపై ఎంపీ సానా సతీష్ బాబు ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా పన్నుల తగ్గింపు దేశ ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్' అని టీడీపీ రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ మరో చరిత్రాత్మక ఆర్థిక విజయాన్ని సాధించిందని అన్నారు. భారత్– అమెరికా ట్రేడ్ డీల్ ప్రధాని మోదీ దూరదృష్టి గల నాయకత్వానికి మరో నిదర్శనంగా నిలిచిందన్నారు. ఆసియా దేశాల్లోనే భారత్‌కు అత్యల్ప పన్ను శాతం వర్తించడం విశేషమన్నారు. దీని వల్ల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో మరింత పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఎంపీ వివరించారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా తీరప్రాంతాలకు భారీ లాభాలు చేకూరుస్తుందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. కాకినాడ నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా, సముద్ర ఆహార ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు మరింత సులభంగా చేరుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీని ద్వారా వేలాది మంది మత్స్యకారులు, రొయ్యల రైతులు, ఎగుమతిదారులకు ఆర్థిక భద్రతతో పాటు కొత్త ఆశలు కలుగుతాయని అన్నారు. ఈ ట్రేడ్ డీల్ భారత్– అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. భారత్‌ను గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా తీర్చిదిద్దే కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి దేశహితమైన నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# అసెంబ్లీకి రండి సార్..!

● జగన్‌కు పరామర్శలేనా...ప్రజాస్వామ్య వేదిక పట్టదా ? ● జగన్ అసెంబ్లీకి రావాలని టీడీపీ నేతల డిమాండ్

● తిరుమల కల్తీ లడ్డు వ్యవహారం అసెంబ్లీలో చర్చకు సిద్ధమా ?



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పరామర్శ యాత్రలకు సిద్ధమవుతున్నారు. రెండు రోజులపాటు ఆయన పర్యటన కార్యక్రమాలు ఖరారయ్యాయి. బుధవారం గుంటూరులో శుక్రవారం కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో పర్యటించి, వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ కుటుంబాలను పరామర్శించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.అయితే ఈ పర్యటనలపై అధికార తెలుగుదేశం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పరామర్శ యాత్రలు కాదు...అసెంబ్లీకి రండి సార్ ! అంటూ టీడీపీ నేతలు జగన్‌కు సూటిగా సవాల్ విసురుతున్నారు. ఈ నెల 11 వ తేదీ నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీ నేతలు జగన్ పై రాజకీయ ఒత్తిడి పెంచుతున్నారు. ప్రజాక్షేత్రంలో కాదు...ప్రజాస్వామ్య వేదిక అయిన అసెంబ్లీకి రండి! అంటూ స్పష్టమైన పిలుపునిస్తున్నారు.వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పరామర్శ యాత్రలకు సిద్ధమవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండు రోజులపాటు ఆయన పర్యటన కార్యక్రమాలు ఖరారయ్యాయి. బుధవారం గుంటూరులో, శుక్రవారం కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో పర్యటించి వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ కుటుంబాలను పరామర్శించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ పర్యటనల పై అధికార తెలుగుదేశం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. నాయకుల ఇళ్లకు వెళ్లి పరామర్శలు చేయడమే కాకుండా, ఇదే అంశాల పై అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని టీడీపీ నేతలు జగన్‌కు సూచిస్తున్నారు. ఏ సమయంలో ఎవరు ఏం మాట్లాడారు, ఏం జరిగిందన్న విషయాలను సభలోనే తేల్చుకుందామని సవాల్ విసురుతున్నారు. జగన్ పరామర్శల పేరుతో పర్యటనలు చేస్తూ భారీగా జనాన్ని సమీకరిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో గుంటూరు, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల్లో ఆయన పర్యటనల సమయంలో కార్యకర్తల హల్చల్ చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని గుర్తుచేస్తున్నారు. ఒక దశలో జగన్ ప్రయాణించిన హెలికాప్టర్‌కు నష్టం వాటిల్లిన ఘటన కూడా అప్పట్లో కలకలం రేపింది. ఈ ఘటనల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా జగన్ పర్యటనలకు పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారని సమాచారం. రాబోయే గుంటూరు, ఇబ్రహీంపట్నం పర్యటనలకు కూడా ముందుగా పోలీసు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో తెలుగుదేశం, వైసీపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో ఉండటంతో శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇదిలా ఉండగా, ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు వైయస్ జగన్ తన ఎమ్మెల్యేలతో కలిసి హాజరై, తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం, అలాగే పార్టీ నేతలపై జరుగుతున్న దూషణల అంశాలపై అసెంబ్లీలో చర్చకు రావాలని టీడీపీ మంత్రులు కోరుతున్నారు. ప్రజాక్షేత్రంలో కాకుండా ప్రజాస్వామ్యానికి కేంద్రబిందువైన అసెంబ్లీ వేదికపైనే అన్ని విషయాలను తేల్చుకోవాలని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ అసెంబ్లీకి హాజరై ప్రతిపక్ష నాయకుడిగా తన వాదనలు వినిపిస్తారా? లేక పరామర్శ యాత్రలకే పరిమితమవుతారా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

**అసెంబ్లీలో చర్చకు సిద్ధమా?**

తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. ఈ అంశాన్ని ప్రజాక్షేత్రంలో కాకుండా అసెంబ్లీ వేదికగా చర్చించాలని అధికార తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. త్వరలో ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ విషయంపై విస్తృతంగా చర్చకు సిద్ధమని టీడీపీ మంత్రులు ప్రకటించారు. తిరుమల లడ్డు ప్రసాదం పవిత్రతకు సంబంధించిన అంశం కావడంతో, దీనిపై ఆరోపణలు, ప్రత్యారోపణలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయని టీడీపీ నేతలు పేర్కొన్నారు. గతంలో ఎవరు ఏమన్నారు, ఏ స్థాయిలో వ్యాఖ్యలు చేశారన్నదాన్ని సభలో రికార్డులతో సహా చర్చిద్దామని వారు సూచిస్తున్నారు. ఈ అంశంపై స్పష్టత రావాలంటే అసెంబ్లీ వేదికే సరైనదని అధికార పక్షం అభిప్రాయపడుతోంది. ఇదిలా ఉండగా, వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శ యాత్రలపై దృష్టి పెట్టడం రాజకీయ విమర్శలకు దారి తీసింది. పరామర్శల పేరుతో పర్యటనలు చేస్తూనే, అత్యంత సున్నితమైన తిరుమల లడ్డు కల్తీ అంశంపై అసెంబ్లీలో చర్చకు రావాలని టీడీపీ నేతలు సూటిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజల విశ్వాసానికి సంబంధించిన అంశం కావడంతో, దీనిపై పార్లమెంటరీ పద్ధతిలో చర్చ జరగాలని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైయస్ జగన్ అసెంబ్లీకి హాజరై, తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై చర్చకు సిద్ధమవుతారా? లేక ప్రజాక్షేత్రంలోనే తన వాదనలను కొనసాగిస్తారా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

**గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలు**

గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న పరిణామాలు మరోసారి రాజకీయ చర్చకు కేంద్రబిందువయ్యాయి. అప్పటి పాలనలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన పరిణామాలపై స్పష్టత రావాలంటే ప్రజాక్షేత్రం కాకుండా అసెంబ్లీ వేదికగానే చర్చ జరగాలని అధికార తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. గత ప్రభుత్వ కాలంలో పరిపాలన, భద్రత, ప్రజా వ్యవస్థల నిర్వహణ పై పలు వివాదాలు తలెత్తాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

అనేక అంశాల్లో ప్రజల్లో అనుమానాలు నెలకొన్నాయని, వాటిపై పూర్తి వివరాలు సభలో వెల్లడించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అప్పటి ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రానికి కలిగిన నష్టాలు, ప్రజా విశ్వాసంపై పడిన ప్రభావంపై చర్చ జరగాలని అధికార పక్షం కోరుతోంది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశాన్ని రికార్డులతో సహా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ మంత్రులు ప్రకటించారు. ఏ సమయంలో ఎవరు ఏ నిర్ణయం తీసుకున్నారు, దాని ఫలితాలు ఏమిటన్నది సభలో ప్రజల ముందే వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, ప్రతిపక్ష నేతలు పరామర్శ యాత్రలపై దృష్టి పెట్టడం రాజకీయ విమర్శలకు దారి తీస్తోంది. ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలంటే సభకు రావాలని అధికార పక్షం సూచిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై అసెంబ్లీలో చర్చకు ప్రతిపక్షం సిద్ధమా? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

**వైసీపీ నేతల దూషణల అంశం**

వైసీపీ నేతల దూషణల అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ప్రజాస్వామ్య వేదిక అయిన అసెంబ్లీలోనే ఈ అంశంపై స్పష్టత రావాలని అధికార తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది. వ్యక్తిగత వ్యాఖ్యలు, దూషణలతో రాజకీయ వాతావరణం కలుషితమవుతోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో అసహనం రేపాయని, ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, సంస్థలు, సంప్రదాయాలపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ స్థాయిని దిగజార్చుతున్నాయని అధికార పక్షం విమర్శిస్తోంది. ఇలాంటి అంశాలను వీధుల్లో లేదా సభల్లో కాకుండా, అసెంబ్లీ వేదికగా చర్చించి ప్రజలకు నిజాలు తెలియజేయాలని వారు సూచిస్తున్నారు.

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ నేతల వ్యాఖ్యలపై పూర్తి స్థాయి చర్చకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ మంత్రులు ప్రకటించారు. ఎవరు ఎప్పుడు ఏం మాట్లాడారు, ఆ వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం ఏమిటన్న విషయాలను సభలో రికార్డులతో సహా చర్చిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శకు హద్దులు ఉండాలని, దూషణలకు తావులేదని వారు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ప్రతిపక్షం పరామర్శ యాత్రలపై దృష్టి పెట్టడం రాజకీయ విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు సమాధానాలు ఇవ్వాలంటే అసెంబ్లీకి రావాల్సిందేనని అధికార పక్షం సూచిస్తోంది.ఈ నెల11వ తేదీన మొదలై అసెంబ్లీ సమావేశాలకు వైయస్ జగన్, తన ఎమ్మెల్యేలతో కలిసి హాజరై, తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై, అదేవిధంగా పార్టీ నేతల దూషణలపై చర్చకు రావాలని టిడిపి మంత్రులు కోరుతున్నారు. అయితే జగన్ అసెంబ్లీకి వస్తారా..? లేక ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటానంటూ పర్యటనకే సరి పెడతారా అనేది చూడాల్సి ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని సొమ్ములు కొట్టేశారు

● ఆశ చూపి డబ్బులు వసూలు చేసిన వారిపై టిడిపి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ● పాస్‌బుక్ ఉన్నా ఆన్‌లైన్ ఎక్కని భూమి.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి ● యజమాని రాసిచ్చిన ఆస్తిపై కబ్జాదారుల కన్ను.. దొంగ పత్రాలతో ఆస్తి విక్రయానికి స్కెచ్ ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

● మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ శాప్ ఛైర్మన్ రవి నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన వెంకటేశ్వర్లు ఏపీ రాష్ట్ర సచివాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నానని చెప్పుకుంటూ, తనకు ఉన్న పాత పరిచయంతో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.2,00,000/-లు వసూలు చేశాడు. వెంకటేశ్వర్లు, యాగల శ్రీనివాసులు కలిసి 12-11-2021న రూ.5,000/-, 13-11-2021న మంగళగిరి బస్టాండ్ వద్ద రూ.1,50,000/- నగదుగా తీసుకున్నారు. అలాగే రూ.50,000/-ను ఫోన్‌పే ద్వారా చెల్లించాను. డబ్బులు తీసుకున్నప్పటికీ నేటికీ ఉద్యోగం ఇప్పించకపోగా, డబ్బులు తిరిగి అడిగితే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ శాప్ ఛైర్మన్ రవి నాయుడులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామానికి చెందిన బ్రహ్మయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తనకు చెందిన 0.93 సెంట్ల పొలం ఆన్‌లైన్ రికార్డుల్లో చూపించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. పాత రికార్డులు, పాస్‌బుక్ ఉన్నప్పటికీ, భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. ఈ విషయమై తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు పలుమార్లు అర్జీలు పెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. పైగా తహసీల్దార్ గారు సమస్య పరిష్కారం కోసం రూ.1 లక్ష లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వలేని కారణంగా తన భూమి హక్కులు నిలిచిపోయాయి. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామానికి చెందిన శివకుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో యలమంచిలి రవికుమార్ గారి భూములు, ఇళ్లకు సంబంధించిన సంపూర్ణ హక్కులు తనవే. గత 30 ఏళ్ల సేవల గుర్తింపుగా రవికుమార్ గారు బ్రతికే ఉన్న సమయంలోనే అన్ని ప్రాపర్టీలను తన పేరుపై వ్రాసి ఇచ్చారు. గుండె శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన సమయంలో, రామాలయం రోడ్‌లోని ఇంటిని వెంకటరమణ, రావి శ్రీధర్, వీర్ల కన్నయ్య తదితరులు తాళాలు పగలగొట్టి ఆక్రమించుకుని సామాన్లు దొంగతనం చేయడమే కాకుండా గోశాలలోని గోవులను కూడా అమ్ముకున్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టి, సుండిపెంటకు వస్తే చంపేస్తామని బెదిరింపులు చేస్తున్నారు. ఇటీవల రవికుమార్ గారి భార్య కూడా మరణించినప్పటికీ, దొంగ పత్రాలు సృష్టించి ప్రాపర్టీలు అమ్ముతామని బేరాలుపెడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. అనంతపురం జిల్లా యాడికి మండలం నగరూరు గ్రామానికి చెందిన రంగయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన సోదరుడు డా. శరత్ కుమార్ బెంగుళూరులో సూపర్ మార్కెట్ వ్యాపారం నిర్వహించేవారని, అక్కడి నివాసి రాజ్ కుమార్ కొత్త వ్యాపారంలో భాగస్వామ్యం పేరుతో మోసపూరితంగా రూ.18.5 లక్షలు తీసుకొని తిరిగి ఇవ్వలేదు. డబ్బులు అడిగితే బెదిరింపులు, బ్లాక్ మెయిల్ చేసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశారు. ఈ ఆర్థిక నష్టం, వేధింపులు భరించలేక తన సోదరుడు విష గుళికలు తీసుకొని ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందాడు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరాడు.

# కాలాన్ని దాటిన క్షేత్రం... కైలాసాన్ని తలపించే శ్రీశైలం

● మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు ● వేల ఏళ్ల చరిత్ర... శైవ వైభవానికి ప్రతీక శ్రీశైలం

● లక్షలాది భక్తుల రాక అంచనా.. సర్వశాఖల సమన్వయంతో ఏర్పాట్లు ● భక్తుల సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యం.. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ● భద్రత, వైద్య సేవలు, తాగునీరు, రవాణాపై ప్రత్యేక దృష్టి

● సౌకర్యాలు, ఆధ్యాత్మిక వాతావరణంపై ప్రత్యేక దృష్టి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కాలానికి అతీతంగా నిలిచిన శైవ క్షేత్రం శ్రీశైలం మరోసారి మహాశివరాత్రి మహా సంబరానికి సిద్ధమవుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధి, వేల ఏళ్ల చరిత్రను తన గర్భంలో దాచుకుని, ప్రతి మహాశివరాత్రికి కోట్లాది భక్తుల విశ్వాసానికి కేంద్రమవుతోంది. ఈ నెల 8 వ తేదీ నుంచి శ్రీశైలంలో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్ల పై సృష్టి సారించింది. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేసింది.శైవ క్షేత్రాల్లో అగ్రస్థానంలో నిలిచిన శ్రీశైలం క్షేత్రం మహాశివరాత్రి వేళ ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందనుంది. మల్లికార్జున స్వామి దర్శనం కోసం భక్తుల రాక భారీగా ఉండనున్న నేపథ్యంలో దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖలు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 8 వ తేదీ నుంచి శ్రీశైలంలో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్ల పై సృష్టి సారించింది. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేసింది. ఇప్పటికే ఆయా శాఖల అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, హోంశాఖ మంత్రి అనిత, దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి హరిజవహర్ లాల్‌లు కర్నూలు జిల్లాలోని అన్నీ శాఖల అధికారులతో సమీక్షించారు.

**భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి :** బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నిరంతర దర్శన సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక క్యూలైన్లు, షెడ్యూల్ విధానం అమలు చేయనున్నారు. తాగునీరు, శౌచాలయాలు, విశ్రాంతి శిబిరాలు, అన్నదాన కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**భద్రతే ప్రథమం :** భక్తుల భద్రతే అత్యంత ముఖ్యమని భావించిన ప్రభుత్వం, భారీగా పోలీసు బలగాలను మోహరించనుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా, ట్రాఫిక్ నియంత్రణతో పాటు గుంపుల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఎలాంటి అపరిశుభ్ర సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**వైద్య సేవలు, అత్యవసర చర్యలు :** బ్రహ్మోత్సవాల సమయంలో ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య శిబిరాలు, అంబులెన్సులు, మొబైల్ మెడికల్ యూనిట్లు అందుబాటులో ఉంచనున్నారు. నిరంతర వైద్య సిబ్బంది విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే ప్రత్యేక పూజలు, వాహన సేవలు, అభిషేకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. మహాశివరాత్రి రోజున లింగోద్భవ కాలంలో మల్లికార్జున స్వామి దర్శనం కోసం భక్తులు రాత్రంతా క్యూలైన్లలో ఉండే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.శ్రీశైలంలో జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలు కేవలం పండుగ మాత్రమే కాదు... కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఆ విశ్వాసానికి తగినట్టుగా ఏర్పాట్లు చేసి, మహాశివరాత్రిని మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా అధికారులు తెలిపారు.

**పురాణాల నుంచి ప్రస్తుతానికి... శ్రీశైల గాథ :** శ్రీశైల క్షేత్ర ప్రాశస్త్యం పురాణకాలం నుంచే విస్తృతంగా చెప్పబడుతోంది. శివపురాణం, స్కందపురాణం, శివరహస్యాలలో శ్రీశైల మహత్యం స్పష్టంగా ప్రస్తావనకు వచ్చింది. పరమేశ్వరుడు మల్లికార్జునుడిగా, అమ్మవారు భ్రమరాంబగా కొలువై ఉన్న ఈ క్షేత్రం, శైవ,శాక్త సంప్రదాయాల సంగమంగా నిలిచింది.పురాణ కథనాల ప్రకారం కుమారస్వామి వివాహ విరహంతో శ్రీశైలానికి వచ్చిన సందర్భంలో శివపార్వతులు ఇక్కడే నివసించినట్లు విశ్వాసం. అందుకే ఈ క్షేత్రాన్ని కైలాసానికి సమానంగా భక్తులు భావిస్తారు.

**రాజుల పరిరక్షణ... శిల్ప వైభవం :** శ్రీశైల ఆలయం శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగర రాజుల కాలంలో విశేష ఆదరణ పొందింది. ముఖ్యంగా విజయనగర సామ్రాజ్య కాలంలో ఆలయ అభివృద్ధి పీక్స్‌కి చేరింది. ఆలయ గోపురాలు, శిల్పాలు, శాసనాలు అప్పటి వైభవానికి నిదర్శనంగా ఇప్పటికీ దర్శనమిస్తాయి.శివభక్తుల్లో అగ్రగణ్యుడైన



శ్రీకృష్ణదేవరాయలు చేసిన దానాలు, పూజా విధానాలు శ్రీశైల చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి.

**మహాశివరాత్రి... శైవ లోకానికి మహోత్సవం :** ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజు శ్రీశైలంలో జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. లింగోద్భవ కాలంలో మల్లికార్జున స్వామి దర్శనం కోసం భక్తులు రాత్రంతా క్యూలైన్లలో వేచి ఉండడం ప్రత్యేక సంప్రదాయం. ఒకే రాత్రి లక్షలాది మంది స్వామిని దర్శించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత.

**ప్రస్తుత ఏర్పాట్లు... భక్తుల సౌకర్యాలే లక్ష్యం :** ఈ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముండటంతో ప్రభుత్వం అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దేవస్థానం, జిల్లా యంత్రాంగం, పోలీస్, వైద్య, విద్యుత్, తాగునీటి శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ప్రత్యేక క్యూలైన్లు, అన్నదాన కేంద్రాలు, విశ్రాంతి శిబిరాలు, తాగునీరు, శౌచాలయాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు.

**భద్రతా కవచం :** భక్తుల భద్రత కోసం భారీగా పోలీస్ బలగాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గుంపుల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయనున్నారు. వైద్య అత్యవసర పరిస్థితులకు మొబైల్ మెడికల్ యూనిట్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంటాయి.

**విశ్వాసానికి నిలువెత్తు రూపం :** శ్రీశైలం కేవలం ఒక ఆలయం కాదు...అది వేల ఏళ్ల విశ్వాసానికి నిలువెత్తు రూపం. తరతరాల భక్తి పరంపరకు కేంద్రం. ఆ విశ్వాసానికి తగినట్టుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించి, భక్తులకు దివ్యానుభూతిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు చెబుతున్నారు.





# డాలర్‌కు చెక్ పెట్టే

# 'డీ-డాలరైజేషన్'

**భారత్ డీ-డాలరైజేషన్ వ్యూహం**
**డాలర్ కు ధీటైన ప్రత్యామ్నాయానికి రంగం సిద్ధం**
**మోదీ దూరదృష్టికి ఇప్పటి ప్రపంచ పరిణామాలే సాక్ష్యం ..**
**ప్రపంచ ఆర్థిక చరిత్రలో మొదలైప ఒక నూతన అధ్యాయం**

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. ఇప్పటి వరకు అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా డాలర్ హవా నడుస్తోంది. కానీ, ఇప్పుడు బ్రిక్స్ దేశాలు ఈ గుత్తాధిపత్యానికి ముగింపు పలకాలని గట్టిగా నిర్ణయించుకున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది భారత్ ఆతిథ్యం ఇవ్వబోతున్న బ్రిక్స్ సమ్మిట్‌లో 'డిజిటల్ పేమెంట్ సిస్టమ్' ఒక సంచలనంగా మారబోతోంది.**

మూడు దశాబ్దాల తరువాత, అమెరికా ట్రెజరీ బాండ్లను దాటి, బంగారం ప్రపంచంలోనే అతిపెద్ద రిజర్వ్ అసెట్‌గా అవతరించింది.. 2026 ఆరంభం లో బంగారం ధర ఔన్సుకి వి4,500 దాటడం కేవలం ఒక ఆర్థిక పరిణామం మాత్రమే కాదు, ఇది అమెరికా డాలర్ ఆధిపత్యంపై ప్రపంచ దేశాల తిరుగు బాటు! భారతీయులుగా మనం గర్వపడాల్సిన విషయం మన ఆగ్రనాయకత్వం ముందుచూపు ..ప్రపంచం సంక్షోభంలోపడకముందే..మన ప్రృధాని నరేంద్ర మోదీఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలు, డాలర్ అస్థిరత మన దేశాన్ని తాకకుండా ఉండాలని, ఎంతో ముందుచూపుతో 'డీ-డాలరైజేషన్' ( విధానానికి శ్రీకారం చుట్టారు..ఎప్పుడైతే ప్రపంచం డాలర్ మత్తులో ఉందో, అప్పుడే భారత్ తన రిజర్వ్ బ్యాంక్ ద్వారా నిశబ్దంగా టన్నుల కొద్దీ బంగారాన్ని కొనుగోలు చేస్తూ, తన ఖజానాను పటిష్టం చేసుకుంది. "డాలర్ కాగితం ముక్క మాత్రమే, బంగారమే అసలైన సంపద" అని నమ్మే భారతీయ మహిళల నమ్మకమే మోదీజీ కూడా నమ్మారు .చైనా, రష్యా వంటి దేశాలు కూడా భారత్ చూపిన బాటలోనే నడుస్తూ బంగారాన్ని పోగుచేసుకుంటున్నాయి.. మోదీ గారి "ఆత్మనిర్భర్ భారత్" నినాదం కేవలం తయారీ రంగానికే కాదు.. మన ఆర్థిక భద్రతకు కూడా రక్షణ కవచంలా నిలిచింది. డాలర్ పతనమవుతున్న వేళ, భారత్ తలెత్తుకుని నిలబడింది అంటే అది మోదీ గారి అద్భుతమైన వ్యూహరచన ఫలితమే!ఇది కేవలంబంగారం విజయం కాదు.. ఇది భారతీయ స్వాభిమాన విజయం! విశ్వగురువుగా భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు!అడ్డుకోలేరన్న భావనకు వాస్తవరూపం. ప్రపంచ దేశాలు డాలర్‌పై ఆధారాన్ని ఎందుకు తగ్గిస్తున్నాయి? అమెరికా బాండ్ల విక్రయం, బంగారంపై పెట్టుబడులు, బ్రిక్స్ పాత్రతో పాటు భారత్ తీసుకుంటున్న డీ-డాలరైజేషన్ వ్యూహం వెనుక కారణాలపై స్పష్టమైన విశ్లేషణ.

**నిజంగా ధరలు పెరుగుతున్నాయా?**

సాధారణంగా రూపాయి విలువ పడిపోయినప్పుడు, మనం విదేశాల నుండి కొనే వస్తువుల (ముఖ్యంగా పెట్రోల్, డీజిల్) ధరలు పెరుగుతాయి. ఎందుకంటే మనం చమురును డాలర్లలో కొంటాము. కానీ మీరు గమనిస్తే, గత ఏడాది కాలంగా రూపాయి విలువ తగ్గినా, రోడ్డు మీద పెట్రోల్ ధరల్లో పెద్దగా మార్పు రాలేదు. ఇది ఎలా సాధ్యం? దీనికి కారణం మనం రష్యా వంటి దేశాల నుండి చౌకగా చమురు కొనడం మరియు డాలర్ల అవసరం



లేకుండా మన లోకల్ కరెన్సీలో వ్యాపారం చేయడమే.

**ఆర్బీఐ అనుసరిస్తున్న కొత్త విధానం...**

గతంలో శక్తికాంత దాస్ రూపాయిని 84 వద్ద స్థిరంగా ఉంచడానికి ప్రయత్నించేవారు. కానీ ప్రస్తుత సంజయ్ మల్హోత్రా వంటి అధికారులు "లీనింగ్ టు ద విండ్" అనే పద్ధతిని పాటిస్తున్నారు. అంటే గాలి ఎటు వీస్తే అటు వంగే చెట్టులాగా, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రూపాయి విలువను అలా చేస్తున్నారు. రూపాయి విలువ తగ్గడం వల్ల మన దేశం నుండి వస్తువులను ఎగుమతి చేసే వారికి లాభం చేకూరుతుంది, ఎందుకంటే విదేశీయులకు మన ఉత్పత్తులు చౌకగా దొరుకుతాయి.

**డీ-డాలరైజేషన్ అంటే ఏమిటి?**

సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు లేదా విదేశీ నిల్వలు నిర్వహించడానికి అమెరికా డాలర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే, ఇప్పుడు చాలా దేశాలు డాలర్‌పై తమ ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. దీనినే "డీ-డాలరైజేషన్" అంటారు. ఇటీవలి కాలంలో భారత రిజర్వ్ బ్యాంక్ బ గవర్నర్ మరియు అమెరికా రాయబారి మధ్య జరిగిన సమావేశం ఈ అంశంపై చర్చకు దారితీసింది.

**అమెరికా బాండ్లను భారత్ ఎందుకు విక్రయిస్తోంది?**

భారతదేశం గత ఏడాది కాలంలో సుమారు 50 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ట్రెజరీ బాండ్లను తగ్గించుకుంది. ఇది దాదాపు 21% తగ్గింపు, మరియు గత నాలుగేళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసలు యూఎస్ ట్రెజరీ బాండ్లు అంటే ఏమిటంటే, మనం అమెరికా ప్రభుత్వానికి అప్పు ఇస్తున్నట్లు లెక్క. ప్రతిగా వారు మనకు వడ్డీ చెల్లిస్తారు. దశాబ్దాల కాలంగా ఇవి ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన ఆస్తులుగా పరిగణించబడేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి: ౹ అమెరికా ప్రభుత్వ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయి. ౹ వడ్డీ రేట్లలో అస్థిరత ఏర్పడింది. ౹ బాండ్ల ధరలు పడిపోతున్నాయి. ఈ కారణాల వల్ల మునుపటిలా అమెరికా బాండ్లపై పూర్తి నమ్మకం ఉంచడం కష్టమవుతోంది.

**బంగారంపై పెరిగిన మక్కువ**

బంగారం, వెండి ధరల్లో ఇటీవలి పెరుగుదల గాలికి జరగలేదు. మార్కెట్లో రోజువారీ ధరల పెరుగుదల కేవలం డిమాండ్ లేదా ఊహాగానాల ఫలితం కాదు. దీని వెనుక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పు ఉంది, ఇది భవిష్యత్తులో మన జేబులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఒక పెద్ద మార్పును సూచిస్తుంది, దీనిని ఆర్థిక నిపుణులు "డీ-డాలరైజేషన్" అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే ప్రపంచం ఇప్పుడు డాలర్ చిక్కు నుండి విముక్తి పొందడానికి ప్రయత్నిస్తోంది. ఈ ధోరణి కొనసాగితే దశాబ్దాలుగా డాలర్ బలంపై ఆధారపడిన సూపర్ పవర్‌గా అమెరికా ఇమేజ్ శాశ్వతంగా మసకబారుతుంది.

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేర్పిన పాఠం**

రష్యాపై విధించిన ఆంక్షల తర్వాత చాలా దేశాలు ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాయి. అమెరికాకు కోపం వస్తే డాలర్ ఆస్తులను స్తంభింపజేయవచ్చని , అంతర్జాతీయ చెల్లింపు వ్యవస్థలను ఒక ఆయుధంగా వాడవచ్చని అర్థమైంది. అందుకే భారత్ వంటి దేశాలు కేవలం ఒక్క ఆస్తిపై లేదా ఒక్క దేశంపై ఆధారపడకుండా తమ పెట్టుబడులను వైవిధ్యపరుచుకుంటున్నాయి



**స్థానిక కరెన్సీల ప్రాముఖ్యత మరియు బ్రిక్స్**

డాలర్ ప్రభావం తగ్గించడానికి బ్రిక్స్ వంటి వేదికలు స్థానిక కరెన్సీలలో వ్యాపారం చేయాలని ప్రోత్సహిస్తున్నాయి.

౹ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక అడుగు ముందుకేసి, బ్రిక్స్ దేశాల మధ్య వ్యాపార లావాదేవీల కోసం ఒక డిజిటల్ కరెన్సీ నెట్‌వర్క్‌ను ప్రతిపాదించింది.

౹ దీనివల్ల మనం వస్తువులను కొన్నప్పుడు డాలర్లలో కాకుండా మన సొంత కరెన్సీలలో చెల్లింపులు చేసుకునే అవకాశం ఉంటుంది.

**ఇది అమెరికాకు వ్యతిరేకమా?**

భారతదేశం తీసుకుంటున్న ఈ చర్యలు అమెరికాకు వ్యతిరేకం కాదు, ఇవి కేవలం మన దేశ స్థిరత్వం కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు మాత్రమే. ప్రపంచం ఇప్పుడు ఎంతో అస్థిరంగా ఉంది, కాబట్టి ఏ ఒక్క దానిపైనో పూర్తిగా ఆధారపడకుండా మనల్ని మనం రక్షించుకోవడమే భారత్ ఉద్దేశం.

**అమెరికా ఆధిపత్యానికి ముప్పు**

డాలర్ విశ్వసనీయత క్షీణించడం అమెరికాకు నిద్రలేని రాత్రులు ఇస్తోందనటంలో సందేహం లేదు. . గత ఏడాది కాలంలో డాలర్ విలువ 11 శాతం పడిపోయి, నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుంది. అమెరికా ఫస్ట్‌ను సమర్థించే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది పెద్ద దెబ్బ. డాలర్ కాకుండా ఇతర కరెన్సీలలో వ్యాపారం చేసే దేశాలు తీవ్ర ఆంక్షలను ఎదుర్కొంటాయని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. దీనిని అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా కుట్రగా ఆయన భావిస్తున్నారు.

**ఈ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?**

ఈ కొత్త సిస్టమ్ రెండు ప్రధాన సూత్రాల మీద పనిచేస్తుంది.. సెటిల్‌మెంట్ సైకిల్స్: ప్రతి చిన్న లావాదేవీని అప్పటికప్పుడే సెటిల్ చేయకుండా ఒక నిర్ణీత కాలం తర్వాత నికర వ్యత్యాసాన్ని మాత్రమే బదిలీ చేస్తారు. దీనివల్ల ఖర్చులు తగ్గుతాయి.ఫారెక్స్ స్వాప్ లైన్స్: ఒక దేశానికి మరో దేశ కరెన్సీ అత్యవసరంగా కావాల్సి వచ్చినప్పుడు.. సెంట్రల్ బ్యాంకులు నేరుగా కరెన్సీలను మార్చుకునే వెసులుబాటు ఉంటుంది.

**డాలర్‌ను భయం పెడుతున్న జియో పాలిటిక్స్**

అమెరికా అప్పులు దాదాపు 39 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ప్రపంచం మొత్తం అమెరికా ఆర్థిక పరిస్థితి మీద ఆధారపడటం ప్రమాదకరమని చాలా దేశాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాను 'స్విఫ్ట్' నుంచి తొలగించి, వారి నిధులను స్తంభింపజేయడం చూశాక.. చైనా, ఇండియా వంటి దేశాలు తమ సొంత వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని చూస్తున్నాయి. బ్రిక్స్ తీసుకువచ్చే ఈ పేమెంట్ లేయర్ భవిష్యత్తులో గ్లోబల్ షాక్ అబ్జార్బర్‌లా పనిచేస్తుంది.

**ఇది ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది?**

ఈ వ్యవస్థ అమలులోకి రావడానికి కొంత సమయం పట్టవచ్చు. ఎందుకంటే చాలా దేశాల్లో డిజిటల్ కరెన్సీలు ఇంకా ట్రయల్ దశలోనే ఉన్నాయి. అయితే ఇప్పటికే భారత్ తన ఖ్రూ×ని యూఏఈ (ఖాూజు) తో అనుసంధానించింది. ఇదే మోడల్‌ను బ్రెజిల్, చైనా వంటి దేశాలకు విస్తరిస్తూ.. మెల్లగా పూర్తి స్థాయి బ్రిక్స్ పేమెంట్ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నారు.

**వెంకటేశ్వర దాస్ సూర్య కల్చరల్ రిపోర్టర్,**
**విశాఖ పట్నం 99892 65111**



## విదేశీ మారక నిల్వల్లో బంగారం పెరుగుదల




ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు ఇప్పుడు డాలర్ విలువ కలిగిన కాగితపు ముక్కలకు బదులుగా గట్టి బంగారంపై ఆధారపడుతున్నాయి. బాండ్ల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తున్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా చారిత్రాత్మక గరిష్ట స్థాయి 15 శాతం కంటే ఎక్కువకు పెరిగింది. 2021, 2025 మధ్య భారతదేశం 126,000 కిలోగ్రాముల బంగారాన్ని కొనుగోలు చేసింది. చైనా మరింత దూకుడుగా వ్యవహరించింది, నాలుగు సంవత్సరాలలో 350,000 కిలోగ్రాముల కంటే ఎక్కువ బంగారాన్ని తన ఖజానాలో సేకరించింది.

డాలర్ ఆస్తులపై నమ్మకం తగ్గుతున్న వేళ, ప్రపంచ దేశాలు మళ్లీ బంగారం వైపు మొగ్గు చూపుతున్నాయి. బంగారానికి ఎటువంటి 'డిఫాల్ట్ రిస్క్' (చెల్లింపులు ఆగిపోయే ప్రమాదం) లేదా 'శాంక్షన్ రిస్క్' (ఆంక్షల భయం) ఉండదు.౹ భారతదేశం తన బంగారు నిల్వలను దాదాపు 880 టన్నులకు పెంచుకుంది.౹ ప్రస్తుతం మన విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా 16.2% కి చేరింది, ఇది గత రెండు దశాబ్దాలలోనే అత్యధికం.

## ఇది కొత్త కరెన్సీ కాదు.. ఒక కొత్త వ్యవస్థ!



చాలా కాలంగా బ్రిక్స్ దేశాలు ఒకే కరెన్సీని తెస్తాయని ప్రచారం జరిగింది. కానీ, చైనా యువాన్ ఆధిపత్యం పెరుగుతుందన్న భయం, దేశాల మధ్య ఆర్థిక అసమానతల వల్ల అది సాధ్యం కాలేదు. అందుకే ఇప్పుడు ఒక మెట్టు దిగి, కరెన్సీకి బదులుగా ఒక 'కామన్ డిజిటల్ పేమెంట్ సిస్టమ్'ను రూపొందిస్తున్నారు. ఇది మన దేశంలోని యుపిఐ తరహాలో, సభ్య దేశాల డిజిటల్ కరెన్సీలను మ ఒకదానితో ఒకటి అనుసంధానిస్తుంది. అంటే భారత్ తన డిజిటల్ రూపాయిని, చైనా తన డిజిటల్ యువాన్‌ను నేరుగా వాడుకోవచ్చు. మధ్యలో డాలర్ ప్రసక్తి ఉండదు.ప్రస్తుతం మన దేశంలో చాలా మందిని కలవరపెడుతున్న విషయం ఏమిటంటే, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఇండియన్ రూపాయి విలువ పడిపోవడం. రూపాయి విలువ 84 దాటి 90 వైపు వెళ్తుండటంతో, సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరిలోనూ ఒకటే ఆందోళన మొదలైంది. దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందా? వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. అయితే, దీని వెనుక రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక సీక్రెట్ స్ట్రాటజీని అమలు చేస్తోందని అంతర్జాతీయ పత్రికలు చెబుతున్నాయి.

# పద్మశ్రీ అందుకున్న రోహిత్ శర్మ

భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మశ్రీ అవార్డును అందుకున్నందుకు తన కృతజ్ఞతను తెలియజేశారు. ఇది తనకు మరియు తన కుటుంబానికి ఒక ప్రత్యేక క్షణమని ఆయన అభివర్ణించారు మరియు భారతదేశం కోసం మ్యాచ్లు గెలవడానికి తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డును ఒక ప్రత్యేక క్షణంగా పేర్కొంటూ, రోహిత్ భారత ప్రభుత్వానికి మరియు తన క్రికెట్ ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎక్స్లో దూరదర్శన్ స్పోర్ట్స్ షేర్ చేసిన ఒక వీడియోలో రోహిత్ శర్మ ఇలా అన్నారు, "పద్మశ్రీ పురస్కారం అందుకోవడం నా కుటుంబానికి ఒక చాలా ప్రత్యేకమైన క్షణం. ఈ గౌరవానికి గాను నేను భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా కెరీర్లో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికీ కూడా నేను కృతజ్ఞుడను. నా దేశం కోసం మ్యాచ్లు మరియు ట్రోఫీలు గెలవడానికి నేను నిరంతరం కృషి చేస్తాను. ధన్యవాదాలు, జై హింద్."ఈ సంవత్సరం రోహిత్ శర్మతో సహా ఎనిమిది మంది క్రీడాకారులు పద్మ అవార్డులకు ఎంపికయ్యారని గమనించాలి. మాజీ టెన్నిస్ స్టార్ విజయ్ అమృతరాజ్ పద్మభూషణ్ అందుకున్నారు, కాగా మిగిలిన ఏడుగురు క్రీడాకారులు పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ కూడా ఈ అవార్డు గ్రహీతలలో ఉన్నారు.రోహిత్ శర్మ క్రికెట్ కెరీర్ 2007లో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన రోహిత్, గత 19 సంవత్సరాలుగా అన్ని ఫార్మాట్లలో భారతదేశం యొక్క అత్యంత నిలకడైన ప్రదర్శనకారులలో ఒకరిగా నిలిచారు.



బ్యాట్స్మెన్గా మరియు కెప్టెన్గా భారత క్రికెట్పై ఆయన తనదైన ముద్ర వేశారు.రోహిత్ కెప్టెన్సీలో భారతదేశం ప్రపంచ వేదికపై గొప్ప విజయాన్ని సాధించింది. 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి బ్లూ టీమ్ విజయం సాధించింది, తద్వారా ఈ పొట్టి ఫార్మాట్లో ఐసిసి టైటిల్ కోసం సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఒక సంవత్సరం తర్వాత, 2025లో భారతదేశం ఛాంపియన్స్ ట్రోఫీని కూడా గెలుచుకుంది, ఇది విజయవంతమైన నాయకుడిగా రోహిత్ కీర్తిని మరింత సుస్థిరం చేసింది.మూడు ఫార్మాట్లలో రోహిత్ ప్రదర్శన కెప్టెన్గా తన విజయాలతో పాటు, రోహిత్ అంతర్జాతీయ క్రికెట్లో ఒక అద్భుతమైన బ్యాటింగ్ రికార్డును నెలకొల్పారు. టెస్టుల్లో, అతను 67 మ్యాచ్లలో 12 సెంచరీలతో సహా 4,300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్లో, రోహిత్ 282 మ్యాచ్లలో 33 సెంచరీలతో 11,500 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. టీ20 ఇంటర్నేషనల్స్లో, అతను ఐదు సెంచరీలతో సహా 4,231 కంటే ఎక్కువ పరుగులు చేశాడు, ఈ ఫార్మాట్లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్మెన్లలో ఒకరిగా నిలిచాడు. రోహిత్ టెస్ట్ మరియు టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు, కానీ అతను 2027 ప్రపంచ కప్లో ఆడాలనే లక్ష్యంతో వన్డేలు ఆడుతూ జట్టు కోసం పరుగులు సాధిస్తున్నాడు.




# టీ20 ప్రపంచకప్‌కు శ్రీలంక జట్టు




రాజకీయంగా ఉద్రిక్తత నిండిన ఈ ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్కు సహ-ఆతిథ్యమిస్తున్న శ్రీలంక, ఫిబ్రవరి 2న తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన 20 జట్లలో చివరిది.జట్టు ప్రకటన వెలువడిన రోజునే, ఈ టోర్నమెంట్ తన అతిపెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తోంది -- అదే పాకిస్తాన్, భారత్తో జరగాల్సిన తమ కీలక మ్యాచ్ నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం. పెద్ద క్రీడాస్ఫూర్తికి విరుద్ధమైన పరిస్థితులు లంక జట్టు ఎంపిక ప్రాముఖ్యతను కప్పివేశాయి, కానీ ఈ జట్టు ఎంపిక, ప్రక్షాళన కోసం చూస్తున్న సెలెక్టర్ల సుదీర్ఘ మంతనాల తర్వాత జరిగింది. ఈసారి, సెలెక్టర్లు ప్రయోగాలకు స్వస్తి చెప్పి, నమ్మకమైన ఆటగాళ్లకు క్రీజులో సమయం ఇచ్చారు.కెప్టెన్ పునరాగమనం ఇక్కడ పెద్ద వార్త ఏమిటంటే, లోయర్-ఆర్డర్ బ్యాటింగ్ ఆల్రౌండర్ దసున్ షనక కెప్టెన్గా తిరిగి రావడం. శ్రీలంక క్రికెట్ గురించి తెలిసిన వారు షనక తిరిగి రావడం ఈ ఉద్వేగభరితమైన క్రికెట్ దేశానికి 'భవిష్యత్తులోకి తిరిగి వెళ్లిన క్షణం' అని అంటున్నారు.చరిత్ అసలంక కెప్టెన్సీ భారం కింద ఇబ్బంది పడిన తర్వాత -- బలమైన మిడిల్-ఆర్డర్ బ్యాటర్గా బ్యాటింగ్లో కేవలం 16.44 సగటు మాత్రమే సాధించడంతో -- సెలెక్టర్లు తమ స్టార్ ఆటగాడిపై భారాన్ని తగ్గించాలని నిర్ణయించుకున్నారు. కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి షనకకు అప్పగించడం ద్వారా, స్వదేశంలో జరిగే ప్రపంచ కప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవడానికి బోర్డు అనుభవజ్ఞుడి ప్రశాంతతపై నమ్మకం ఉంచుతోంది.స్వదేశ ప్రయోజనం ఇంగ్లాండ్తో జరిగిన సన్నాహక మ్యాచ్లు శ్రీలంకకు అనుకూలంగా సాగకపోయినా, స్వదేశీ జట్టు 2-0తో వెనుకబడి ఉన్నప్పటికీ, ఈ జట్టుకు కొలంబో మరియు క్యాండీలోని తేమతో కూడిన పరిస్థితులను సద్వినియోగం చేసుకుని, వైవిధ్యంతో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టి, చివరి ఓవర్లలో చెలరేగిపోయే సామర్థ్యం ఉంది.ఈ జట్టులో ప్రధాన ఆయుధం మతీశ పతిరన, ఇతను ఆటలో అత్యంత భయపడే డెత్ బౌలర్లలో ఒకడు. అతని వద్ద స్లింగ్ షాట్ బౌలింగ్ మరియు 150 కి.మీ వేగంతో యార్కర్లు ఉన్నాయి. ప్రేమదాస స్టేడియం ఫ్లడ్లైట్ల వెలుగులో, అతను చెలరేగిపోవడానికి సిద్ధంగా ఉంటాడు. మహీష్ తీక్షణ వేసే ఫింగర్-ఫ్లిక్డ్ క్యారమ్ బాల్స్తో జతకలిస్తే, ఈ బౌలింగ్ దాడిలో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ఒక రహస్య అంశం ఉంది.ఆల్రౌండర్ల భరోసా లంక జట్టులో వనిందు హసరంగా, కమిందు మెండిస్ మరియు దునిత్ వెల్లలాగే వంటి ఆల్రౌండర్లు కూడా ఉన్నారు, ఇది జట్టుకు 9వ నంబర్ తర్వాత కూడా బ్యాటింగ్ లైనప్ను అందిస్తుంది. వైవిధ్యం మరియు స్థిరత్వంతో కూడిన ఈ అద్భుతమైన లోతు శ్రీలంకకు అతిపెద్ద ఆయుధం. ఆ తర్వాత, సనత్ జయసూర్య రోజుల నాటి దూకుడును తిరిగి తీసుకురావడానికి నిర్భయమైన దూకుడుతో ఆడేందుకు పతుమ్ నిస్సంక మరియు తిరిగి జట్టులోకి వచ్చిన కుసల్ జనిత్ పెరీరా వంటి ఓపెనర్లు ఉన్నారు.ఈ జట్టులో పతుమ్ నిస్సంక, కుసల్ మెండిస్, కుసల్ పెరీరా మరియు చరిత్ అసలంక రూపంలో వైట్-బాల్ క్రికెట్లో బలమైన అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు.ఆశలు మరియు కఠినమైన నిర్ణయాలు సెలెక్టర్లు నిర్ణయం తీసుకోవడానికి సమయం తీసుకున్నారు, ఆపై ధనంజయ డి సిల్వాను జట్టు నుండి తొలగించడం అనే అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఫార్మాట్లో ఈ క్లాస్ కుడిచేతి వాటం బ్యాట్స్మన్కు ఇది ఒక శకానికి ముగింపు పలికింది. ఈ నిరాశతో పాటు, యువ కమీల్ మిషారా మరియు పవన్ రత్నాయకేలను జట్టులోకి తీసుకోవడం ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది, ఇది స్ట్రోక్ ప్లేకు సులభమైన పరివర్తనను సూచిస్తుంది.

కుసల్ జనిత్ పెరీరాతో తమ భావోద్వేగాలను ముడిపెట్టుకున్న అభిమానులు మనస్ఫూర్తిగా సంతోషిస్తారు. ఖచ్చితంగా లంకకు అంతిమ వైల్డ్కార్డ్ ఆటగాడిగా మిగిలిపోయాడు మొదటి ఆరు ఓవర్లలోనే ప్రత్యర్థి నుండి ఆటను లాగేసుకోగల ఆటగాడు.ఆట ప్రణాళిక ఆటగాళ్లు ప్రశాంతంగా ఉండేలా శనక నాయకత్వంపై ఆధారపడటం, మధ్య ఓవర్లలో హసరంగా తన మాయాజాలం ప్రదర్శించేలా చూడటం మరియు 2014లో ఫైనల్లో భారత్ను ఓడించి తమ ఏకైక ట్రోఫీని గెలుచుకున్న కీర్తిని పునరావృతం చేయడానికి సొంత ప్రేక్షకుల మద్దతుపై ఆశలు పెట్టుకోవడం ఒక స్పష్టమైన వ్యూహం. నిజానికి, సింహాలు కొన్ని సంవత్సరాలుగా నిశ్శబ్దంగా ఉన్నాయి. ఈ ఫిబ్రవరిలో, అవి మళ్లీ గర్జించడానికి అవసరమైన ఆటగాళ్లు జట్టులో ఉన్నారు.గ్రూప్ బి: శ్రీలంకను గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ మరియు జింబాబ్వేలతో పాటు ఉంచారు. వారు ఫేవరెట్లుగా కాకపోయినా, ప్రమాదకరమైన ఆతిథ్య జట్టుగా నిరూపించుకోగలరు. వారు తమ ప్రచారాన్ని ఈ ఆదివారం, ఫిబ్రవరి 8న ఐర్లాండ్తో ప్రారంభిస్తారు.గ్రూప్ దశ మ్యాచ్ల వివరాలు:ఫిబ్రవరి 8: వర్సెస్ ఐర్లాండ్, కొలంబో ,ఫిబ్రవరి 12: వర్సెస్ ఒమన్, పల్లెకెలెఫిబ్రవరి 16: వర్సెస్ ఆస్ట్రేలియా, పల్లెకెలె,ఫిబ్రవరి 19: వర్సెస్ జింబాబ్వే, కొలంబో,జట్టు: దసున్ శనక (కెప్టెన్), పతుమ్ నిస్సంక, కమీల్ మిషారా, కుసల్ మెండిస్, కమీందు మెండిస్, కుసల్ జనిత్ పెరీరా, చరిత్ అసలంక, జనిత్ లియనగే, పవన్ రత్నాయకే, వనిందు హసరంగా, దునిత్ వెల్లాలగే, మహీష్ తీక్షణ, దుష్మంత చమీర, మతీశ పతిరణ, ఇషాన్ మలింగ.

# మేరీకోమ్ వ్యాఖ్యలపై వివాదం



భారత బాక్సర్ మేరీకోమ్ ఇటీవల తన వ్యక్తిగత జీవితంపై వార్తల్లో నిలుస్తోంది. ఒక టాక్ షోలో తన మాజీ భర్త కె. ఆన్లర్ కోమ్ నుండి విడాకుల వెనుక కారణాన్ని వెల్లడిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యతిరేకతను రేకెత్తించాయి. ఆరుసార్లు ఛాంపియన్గా నిలిచిన ఆమె ఇటీవలి ప్రదర్శనలో తన మాజీ భాగస్వామి కరుంగ్ ఓంఖోలర్ (ఆన్లర్) గురించి వ్యాఖ్యానించిన తర్వాత పరిశీలనలో ఉంది.తన విడాకుల గురించి మాట్లాడుతున్నప్పుడు, ఓన్లర్ పురుషుడిగా ఉన్నప్పటికీ స్త్రీ సంపాదనతో జీవిస్తున్నాడని మేరీ పేర్కొంది."కుచ్ భీ విజయవంతమైన కెరీర్ హై హాయ్ నహీ. ఆప్ సునీల్ ఛెత్రీ బాన్ గయే యా భైచుంగ్ భూటియా బన్ గయే? సచ్ బటౌంగి తో షాదీ కీ, మేరీ సంపాదన సే సబ్ కుచ్ మిల్ గయా. ఏక్ రూపియా భీ నహీ కమయా. కౌన్ హోతా హై కమాయిత్కీ లడ్కా? హాయ్, "ఆమె చెప్పింది. ఇప్పుడు, కోమ్ తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో వీడియోతో వివరణ ఇచ్చింది. తాను పురుష సమాజాన్ని టార్గెట్ చేయలేదని ఆమె తన ప్రకటనలో పేర్కొంది."నమస్కార్. సబ్సే పెహ్లే మాఫీ చాహ్తీ హన్, సోషల్ మీడియా మే మేరా స్టేట్మెంట్ కో లేకర్ కాఫీ లాగ్ కన్ఫ్యూజ్ హో గయా ట్యాబ్ చీజీన్ బాద్లీ, "అని ఆమె తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో పేర్కొంది."మే భవదీయులు ఉన్ సభీ లోగోన్ సే మాఫీ చాహ్తీ హూన్ ఖాస్ కర్ వైడర్ మగ కమ్యూనిటీ సే జింకో మేరీ ఆప్ కీ అదాలత్ షో కే వ్యాఖ్య సే హర్ట్ కియా, నిరాశ హుయ్ థా. వోహ్ వ్యాఖ్య పూర్తిగా హమారే సంఘర్షణ ఔర్ ఇష్యూ సే జుడా హువా థా, వో క్షణం మేరే లియే మానసికంగా అధికం, సలోన్ సే ధాబా హువా దర్ద్, డిప్రెషన్ యూజ్ హోనే కా ఎహ్సాస్ ఔర్ ద్రోహం ఏక్ సాత్ సర్ఫేస్ పర్ ఆ గయా.మేరీ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వచ్చాయి. తనపై వచ్చిన ఆరోపణలపై ఓన్లర్ స్పందిస్తూ, మేరీ తనను మోసం చేసిందని, దానికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పాడు."మొదట, 2013 లో, ఆమె ఒక జూనియర్ బాక్సర్తో ఎఫైర్ కలిగి ఉంది, మా కుటుంబాలు గొడవ పడ్డాయి, ఆ తర్వాత మేము రాజీ పడ్డాము. మరియు 2017 నుండి, ఆమె మేరీ కోమ్ బాక్సింగ్ అకాడమీలో పనిచేసే ఒక వ్యక్తితో సంబంధం కొనసాగిస్తోంది. దానికి సాక్ష్యంగా నా దగ్గర వారి వాట్సాప్ సందేశాలు ఉన్నాయి. ఆమె ఎవరితో వివాహేతర సంబంధం పెట్టుకుందో ఆ వ్యక్తి పేరుతో సహా నా దగ్గర రుజువులు ఉన్నాయి," అని అతను ఐఏఎన్ఎస్తో చెప్పాడు.

## ఐఎస్ఎల్ మీడియా
# హక్కులు ఫ్యాన్కోడ్‌కు




జియోస్టార్ వంటి దిగ్గజ బిడ్డర్ల నుండి గట్టి పోటీని ఎదుర్కొని, ఫ్యాన్కోడ్ రాబోయే ఇండియన్ సూపర్ లీగ్ సీజన్కు మీడియా హక్కులను దక్కించుకుంది. ముఖ్యంగా, ప్రసార హక్కులు గత సీజన్ కంటే 95 శాతం తక్కువ ధరకు లభించాయి. దీనితో ఐఎస్ఎల్ చుట్టూ నెలకొన్న అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. అంతకుముందు, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) సీజన్ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమవుతుందని ప్రకటించడంతో షెడ్యూలింగ్పై స్పష్టత వచ్చింది. ఇప్పుడు, ఈ టోర్నమెంట్కు ప్రసార భాగస్వామి కూడా లభించింది.డ్రీమ్-స్పోర్ట్స్ యాజమాన్యంలోని ఈ సంస్థ రెండు వేర్వేరు ప్రతిపాదనలను పంపింది. ఒకటి నిర్మాణానికి, మరొకటి కేవలం ప్రసారం మరియు స్ట్రీమింగ్కు మాత్రమే పరిమితమైనది. ఈ రెండు బిడ్లు రూ. 8.5 కోట్ల మార్కును దాటాయి. బిడ్ మూల్యాంకన కమిటీ నాణ్యత మరియు వ్యయం ఆధారంగా మూల్యాంకనం చేసిన తర్వాత, కేవలం ప్రసారానికి సంబంధించిన ప్రతిపాదనను ఎంపిక చేశారు.ఫ్యాన్కోడ్కు మీడియా హక్కులు జియోస్టార్కు నిరాశ ఈ నిర్ణయం వెనుక ఏఐఎఫ్ఎఫ్ ఆలోచనను ఏఐఎఫ్ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం సత్యనారాయణ వెల్లడించారు."ఐఎస్ఎల్ మీడియా హక్కుల ప్రక్రియను పూర్తి చేసి, భారతదేశంలోని ప్రముఖ క్రీడా ప్లాట్ఫామ్లలో ఒకటైన ఫ్యాన్కోడ్తో భాగస్వామ్యం కుదుర్చుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము," అని సత్యనారాయణ అన్నారు."అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం మరియు అభిమానుల అనుభవంపై ఫ్యాన్కోడ్ దృష్టి పెట్టడం, దేశవ్యాప్తంగా లీగ్ పరిధిని విస్తరించడం మరియు ఎక్కువ మంది ఫుట్బాల్ అభిమానులను ఆకట్టుకోవాలనే మా లక్ష్యానికి అనుగుణంగా ఉంది," అని ఆయన జోడించారు.నిర్మాణ బాధ్యతలను కోల్కతాకు చెందిన కేపీఎస్ స్టూడియోస్ నిర్వహిస్తుంది, వారు రూ. 5.2 కోట్లకు బిడ్ దాఖలు చేశారు. ఈ సంస్థకు ఐ-లీగ్, డ్యూరాండ్ కప్ మరియు బెంగాల్ సూపర్ లీగ్ వంటి టోర్నమెంట్లను నిర్మించడంలో అనుభవం ఉంది.ముఖ్యంగా, జియోస్టార్ రూ. 5 కోట్లకు బిడ్ దాఖలు చేసినప్పటికీ హక్కులను దక్కించుకోవడంలో విఫలమైంది. సోనీ స్పోర్ట్స్ మరియు జీ స్పోర్ట్స్ బిడ్లు సమర్పించలేదు.భారీగా విలువ పతనం త్త ప్రసార ఒప్పందం వాటాదారులకు మరియు అభిమానులకు ఊరటనిచ్చినప్పటికీ, దాని విలువ భారీగా పడిపోయింది.గత సీజన్లో, ఐఎస్ఎల్ ప్రసార ఒప్పందం 163 మ్యాచ్లకు రూ. 275 కోట్లుగా ఉంది, దీని ప్రకారం ఒక్కో మ్యాచ్ విలువ సుమారు రూ. 1.68 కోట్లు. ఈ సీజన్లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది, ఫ్యాన్కోడ్ కుదించిన 91 మ్యాచ్ల సీజన్కు రూ. 8.62 కోట్లకు బిడ్ను గెలుచుకుంది, దీని ప్రకారం ఒక్కో మ్యాచ్ విలువ రూ. 9.5 లక్షలు. లీగ్ చుట్టూ నెలకొన్న అనిశ్చితి మరియు షెడ్యూలింగ్లో జాప్యం ఉత్పత్తి విలువపై ఎంత ప్రతికూల ప్రభావాన్ని చూపాయో ఈ ఒప్పందం సూచిస్తుంది. ఐఎస్ఎల్ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభం ఐఎస్ఎల్ కొత్త సీజన్ ఫిబ్రవరి 14న ప్రారంభం కానుంది. ఈ షెడ్యూలింగ్ వ్యవధిలో మొత్తం 91 మ్యాచ్లు జరగనున్నాయి. ప్రతి జట్టు సొంత మైదానంలో మరియు ప్రత్యర్థి మైదానంలో కలిపి 13 మ్యాచ్లు ఆడుతుంది. మ్యాచ్ల షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు, కానీ ఇతర విషయాలన్నీ కొలిక్కి రావడంతో, షెడ్యూలింగ్కు సంబంధించిన నిర్ణయం త్వరలోనే తీసుకుంటారని భావిస్తున్నారు.

# రొనాల్డో నిరసనతో సంచలనం

సోమవారం అల్ రియాద్లో జరిగిన మ్యాచ్లో అల్ నాస్ర్ 1-0 తేడాతో విజయం సాధించగా, సౌదీ ప్రో లీగ్లో క్రిస్టియానో రొనాల్డో ఆ జట్టు నుంచి తప్పుకోవడంతో సౌదీ ప్రో లీగ్ అపూర్వమైన ప్రతిష్టంభనను ఎదుర్కొంది. ప్రపంచంలోనే టాప్ గోల్స్ సాధించిన ఆటగాడు లేకపోవడం గాయం లేదా పనిభారం వల్ల కాదు, బదులుగా అతని మాజీ రియల్ మాడ్రిడ్ సహచరుడు కరీం బెంజెమాను అల్ ఇట్టిహాద్ నుండి అల్ నాస్ర్కు బదిలీ చేయడం వల్ల జరిగింది. లీగ్ సోపానక్రమానికి నిరసనగా రొనాల్డో ఉద్దేశపూర్వకంగా మ్యాచ్కు దూరమయ్యాడని నివేదించబడింది. సౌదీ అరేబియాలోని "బిగ్ ఫోర్" క్లబ్లలో నియంత్రణ వాటాలను కలిగి ఉన్న సావరిన్ వెల్త్ ఫండ్ అయిన పబ్లిక్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ (పీఐఎఫ్)పై రొనాల్డో నిరాశకు గురైనట్లు సమాచారం.పోర్చుగీస్ స్టార్ 'పోటీ సమానత్వం లేకపోవడం' అని పిలిచే దానితో, ముఖ్యంగా అల్ హిలాల్కు అందించిన విలాసవంతమైన బలగాల గురించి, కోపంగా ఉన్నట్లు సమాచారం. సౌదీ ప్రో లీగ్లో లీగ్ లీడర్లు అయిన అల్-హిలాల్, డార్విన్ నునెజ్ మరియు థియో హెర్నాండెజ్ మొదలైన వారితో ఇప్పటికే ఆధిపత్యం చెలాయించే జట్టును బలోపేతం చేయడానికి బెంజెమాను ఉచిత బదిలీలో విజయవంతంగా పొందాడనే వాస్తవం, లీగ్లో జరుగుతున్న బదిలీ వ్యాపారం గురించి చెబుతుంది.మరోవైపు, అల్ నాస్ర్ తమ శీతాకాలపు విండోను ప్రశాంతంగా ముగించారు, క్లబ్ 21 ఏళ్ల ఇరాకీ మిడ్ఫీల్డర్ హేదర్ అబ్దుల్కరీమ్తో మాత్రమే ఒప్పందం కుదుర్చుకుంది.నివేదికల ప్రకారం, రొనాల్డో ఈ చర్యను వ్యతిరేకిస్తూ, లీగ్లో "పోటీ సమతుల్యతను" కొనసాగించాలని అన్నారు. ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, బదిలీ విండో ముగిసేలోపు పీఐఎఫ్ మద్దతుతో బెంజెమా కోసం తరలింపును ఖరారు చేశారు. నిరసనగా, రొనాల్డో తనను తాను మ్యాచ్డే జట్టు నుండి దూరంగా ఉంచుకోవాలని నిర్ణయించుకున్నారు.అల్ నాస్ర్ క్రీడా డైరెక్టర్ సిమావో కౌటిన్హో మరియు జజూ జోస్ సెమెడో - ఇద్దరూ పోర్చుగీస్ - క్లబ్ బోర్డు వారి అధికారాన్ని "స్తంభింపజేసినట్లు" కూడా నివేదించబడింది. క్లబ్కు అల్ హిలాల్ యొక్క "రాజకీయ శక్తి" లేదని మేనేజర్ జార్జ్ జీసస్ బహిరంగంగా అంగీకరించిన తర్వాత పవర్ డైనమిక్స్లో మార్పులు వచ్చాయి. ఎప్పుడూ లేనంత ప్రతిష్టాత్మకంగా ఉండే రొనాల్డో, లీగ్ టైటిల్ వేటలో ఒంటరిగా ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు. రొనాల్డో లేనప్పుడు, సెనెగల్ ఫార్వర్డ్ సాడియో మానే ఒంటరి గోల్తో అల్-నాస్సర్కు మూడు పాయింట్లు లభించాయి.






ఈ శుక్రవారం అల్ ఇట్టిహాద్తో జరిగే కీలక పోరుకు జట్టు సిద్ధమవుతుండగా, రొనాల్డో బరిలోకి దిగుతాడా లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుంది. పోర్చుగీస్ సూపర్స్టార్ క్రిస్టియానో రొనాల్డో, ప్రిన్స్ తుర్కి బిన్ అబ్దుల్ అజీజ్ స్టేడియంలో అల్-రియాద్తో జరిగిన సౌదీ ప్రో లీగ్ మ్యాచ్లో అల్-నస్ర్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్లో గానీ, రిజర్వ్ బెంచ్లో గానీ భాగం కాలేదు. ఈ టోర్నమెంట్ టైటిల్ రేసు మధ్యలో ఉంది, అల్-నస్ర్ తమ చిరకాల ప్రత్యర్థి అల్ హిలాల్తో పాయింట్ల వ్యత్యాసాన్ని తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం, టోర్నమెంట్ ప్రారంభంలో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రొనాల్డో జట్టు, ప్రత్యర్థి క్లబ్ కంటే మూడు పాయింట్లు వెనుకబడి ఉంది. ఇంకా 16 మ్యాచ్లు ఆడాల్సి ఉంది, కాబట్టి అల్-నస్ర్ 2009 తర్వాత మొదటిసారిగా టైటిల్ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.రొనాల్డో ఎందుకు సమ్మె చేస్తున్నాడు మరియు అల్ రియాద్తో జరిగిన మ్యాచ్లో జట్టులో ఎందుకు భాగం కాలేదు ఫుట్బాల్ జర్నలిస్ట్ ఫాబ్రిజియో రొమానో నివేదించిన ప్రకారం, పోర్చుగీస్ స్టార్ ఫిట్గా ఉన్నప్పటికీ మరియు అతని పనిభారంపై ఎలాంటి ఆందోళనలు లేనప్పటికీ, జట్టు లైనప్లో భాగం కాలేదు. అతని నిర్ణయం వెనుక కారణాన్ని వివరిస్తూ అనేక నివేదికలు వెలువడ్డాయి. పోర్చుగీస్ మీడియా సంస్థ ఎ బోలా ప్రకారం, ఐదుసార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత బదిలీల మార్కెట్లో కార్యకలాపాలు లేకపోవడంపై సంతోషంగా లేడు. ఈ విండోలో క్లబ్ కేవలం 21 ఏళ్ల మిడ్ఫీల్డర్ హేదర్ అబ్దుల్కరీమ్ను మాత్రమే జట్టులోకి తీసుకుంది. మరోవైపు, అల్ హిలాల్, జట్టులోకి తీసుకుంది.స్కై స్పోర్ట్స్ యొక్క మరో భావిస్తున్నాడు.

సూర్య www.suryaa.com

# సినిమా

# గ్యాప్‌లేకుండా తగ్గేదేలే అంటున్న బన్నీ

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్ స్పీడ్ ను ఇప్పుడు చూస్తుంటే బన్నీకి బ్రేక్ అన్నమాటే లేదేమో అని అనిపిస్తోంది. ఎందుకంటే ఒక సినిమా పూర్తి కాకముందే మరో మూడు చిత్రాలను లైన్ లో పెట్టేస్తూ ఫుల్ బిజీ బిజీ షెడ్యూల్ తో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన లైనప్ చూసిన అభిమానులు, సినీ వర్గాల్లో అసలు గ్యాప్ ఎక్కడుందని ప్రశ్న వినిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ లో పాల్గొంటున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో హై బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అట్లీ స్టైల్ మాస్ ట్రీట్మెంట్, బన్నీ ఎనర్జీ కలిస్తే బాక్సాఫీస్ షేక్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తోంది. అదే సమయంలో మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగారాజ్ తో కూడా బన్నీ సినిమా చేయనున్నట్టు అధికారిక ప్రకటన రావడం విశేషం. ఖైదీ, విక్రమ్, లియో వంటి స్టైలిష్ యాక్షన్ సినిమాలతో లోకేష్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దీంతో ఆ కాంబోపై కూడా భారీ హైప్ నెలకొంది. బన్నీని లోకేష్ ఎలా ప్రెజెంట్ చేస్తారో అన్న ఆసక్తి అందరిలో ఉంది. అంతటితో ఆగలేదు. ఇప్పటికే సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో కూడా అల్లు అర్జున్ మూవీ ఫిక్స్ అయ్యింది. మధ్యలో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందనే వార్తలు వచ్చినప్పటికీ, తాజాగా ఇది ఇంకా లైనప్ లోనే ఉందని క్లారిటీ వచ్చింది. సందీప్ వంగా స్టైల్ ఇంటెన్స్ డ్రామాలో బన్నీ కనిపిస్తే అది కంప్లీట్ గా కొత్త యాంగిల్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికైనా మార్పు వస్తుందా? అలాగే, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో మరోసారి చేతులు కలపనున్నారనే టాక్ కూడా బలంగా వినిపిస్తోంది. జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో వంటి హిట్ సినిమాల తర్వాత ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయితే ఫ్యాన్స్ కు పండుగే. తాజాగా బాలీవుడ్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కూడా బన్నీకి కథ వినిపించారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధురంధర్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఆయన కథ చెప్పడంతో మరో కొత్త కాంబినేషన్ చర్చకు వచ్చింది.



## సుమతీ శతకం" టీజర్, ట్రైలర్‌కు
# మాస్ మహారాజా ప్రశంసలు



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎంఎం నాయుడు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సుమతి శతకం'. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇప్పటికే విజయానికి సంబంధించిన ఫస్ట్ లుక్, టీజర్ ఇంకా పాటలకు మంచి స్పందన లభించింది. పాటల్లో అమర్దీప్ వేసిన స్టెప్పులకు ప్రేక్షకుల నుండి మంచి అభినందనలు లభించాయి. సుభాష్ ఆనంద్ సంగీతం పాటలకు మరింత ప్రాముఖ్యతను పెంచింది. రాయలసీమ ప్రాంతంలో ఇప్పటికే ప్రమోషన్స్ టూర్ లో చక్కటి స్పందన తెచ్చుకుంది సుమతి శతకం చిత్ర బృందం. అలాగే తిరుపతిలోని ఒక కళాశాలలో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. సీరియల్స్ అలాగే బిగ్బాస్ ద్వారా ప్రతి ఇంట్లో ఒకరిగా అందరికీ పరిచయమైన అమర్దీప్ చౌదరి మాస్ మహారాజ్ రవితేజ అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. ఈ చిత్రానికి సంబంధించిన కంటెంట్ చూసిన మాస్ మహారాజ్ రవితేజ గారు స్పందిస్తూ... "అమర్దీప్, నీ సినిమా సుమతీ శతకం చిత్ర టీజర్, ట్రైలర్ ఇంకా ఇతర కంటెంట్ చూడడం జరిగింది.

## అడివి శేష్ ఆవిష్కరించిన 'క్యాట్'




వి.ఆర్.జి.ఆర్ మూవీస్ బ్యానర్ పై వై. గంగాధర్ సమర్పణలో, రజని గొంగటి నిర్మాతగా నూతన దర్శకుడు జి.వి. నాయుడు దర్శకత్వం వహించిన చిత్రం క్యాట్ ఫస్ట్ కాపీ రెడీ చేసుకుని త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం కాన్సెప్ట్ పోస్టర్ ని ప్రముఖ సినీ హీరో అడివి శేష్ హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియో లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ.. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శుభాకాంక్షలు తెలిపి "క్యాట్" మూవీ ఘన విజయం సాధించాలి అని అన్నారు. డ్రామా, థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో జి.వి. నాయుడు, వి.జె. బాలు, లావణ్య, కళ్యాణి రాణి ప్రధాన పాత్రల్లో నటించారు.

## "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ ట్రైలర్‌కు
# ప్రభాస్ ప్రశంసలు



సంతోష్ శోభన్, మానస వారణాసి హీరో హీరోయిన్లుగా నటించిన "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ ట్రైలర్ రీసెంట్ గా రిలీజైంది. ఈ ట్రైలర్ బాగుందంటూ ప్రశంసలు అందించారు రెబల్ స్టార్ ప్రభాస్. ఆయన "కపుల్ ఫ్రెండ్లీ" ట్రైలర్ ను ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఇది నేరుగా హృదయాల్లోంచి చెప్పిన ప్రేమ కథ అంటూ అప్రిషియేట్ చేశారు. తమ మూవీ ట్రైలర్ కు ప్రభాస్ నుంచి వచ్చిన ప్రశంసలతో "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ టీమ్ సంతోషాన్ని వ్యక్తం చేస్తోంది.

## బీసీ సెంటర్స్ ఆడియన్స్‌కు
# 'ఎర్రచీర' బంపర్ ఆఫర్



బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర -- ది బిగినింగ్". మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని కీలక పాత్రలో నటించగా, దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్రను కూడా పోషించారు. సినిమా విడుదలకు సమీపిస్తున్న సందర్భంగా దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు ప్రింట్, వెబ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎర్రచీర -- ది బిగినింగ్ ఒక విలక్షణమైన కథాంశంతో రూపొందిన సినిమా. మదర్ సెంటిమెంట్‌కు హారర్, యాక్షన్ అంశాలు బలంగా మిళితమయ్యాయి" అని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రాన్ని వీక్షించిన డిస్ట్రిబ్యూటర్లు, సెన్సార్ బోర్డు సభ్యులు సినిమా కంటెంట్‌పై ప్రశంసలు కురిపించారని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా సినిమాలోని ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాయని సెన్సార్ టీమ్ అభిప్రాయపడినట్లు తెలిపారు. సినిమా విడుదలకు కొంత ఆలస్యమైనప్పటికీ, చూసిన ప్రతి ఒక్కరూ కంటెంట్ అద్భుతంగా ఉందని ప్రశంసించారని, ఇది ఒక లేడీ ఓరియెంటెడ్ చిత్రం అయినప్పటికీ కుటుంబమంతా కలిసి చూసేలా రూపొందించామని దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు అన్నారు.

## "బ్లడ్ రోజస్" యూనిట్‌కు
# బాబు మోహన్ బెస్ట్ విషెస్




టీబీఆర్ సినీ క్రియేషన్స్‌లో కె,నాగన్న మరియు కె లక్ష్మమ్మ సమర్పణలో హరీష్ కమర్తి నిర్మాతగా ఎల్లప్ప కో ప్రొడ్యూసర్ గా ఎంజిఆర్ రచయిత మరియు దర్శకత్వంలో వస్తోన్న చిత్రం బ్లడ్ రోజస్. ధర్మ కీర్తి రాజు, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ ట్రైలర్ ను ఇటీవల రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. తాజాగా చిత్ర యూనిట్ కు నటుడు బాబు మోహన్ బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సినిమాలో కీలక పాత్రలో శ్రీలు, క్రాంతి కిల్లి నటించగా,సుమన్, ఘర్షణ శ్రీనివాస్, టార్జన్, రాజేంద్ర, జూనియర్ రేలంగి, జగదీశ్వరి, మణి కుమార్ , ధ్రువ, అనిల్, నరేంద్ర , ప్రగ్యా, నవిత, జబర్దస్త్ జీఎంఆర్, జబర్దస్త్ రాము, జబర్దస్త్ బాబు, ఈటీవీ జీవన్, మమత రెడ్డి, జ్యోతి, ఆచార్యలు తదితరులు నటించారు. దర్శకుడు ఎంజిఆర్ ఈ సినిమాను గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో ప్రేక్షకులు ఎంగేజ్ అయ్యే విధంగా చిత్రీకరణ చేశారు.

## "పల్లి చట్టంబి" నుంచి
# కయదు ఫస్ట్‌లుక్



మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పల్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు కయదు లోహర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. డ్రాగన్ మూవీ సక్సెస్ తర్వాత ఆడియెన్స్ లో పెరిగిన ఆమె క్రేజ్ ఈ సినిమాను ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఇటీవలే ఐదు భాషల్లో రిలీజ్ చేసిన "పల్లిచట్టంబి" మోషన్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఏప్రిల్ 9న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 50, 60 దశకాల నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ మూవీలో హీరో టొవినో థామస్ ఇప్పటిదాకా చూడని విధంగా సరికొత్తగా కనిపించనున్నారు. "పల్లి చట్టంబి" సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి.

## 6వ తేదీన వరల్డ్ వైడ్‌గా
# దక్షిణ కాళీ



సుబ్బు, ప్రియాంక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా దక్షిణ కాళీ. హీరోయిన్ అర్చన అమ్మవారి పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రానికి కథను అందించి శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు సత్యవాణి మీసాల. డివోషనల్ కథతో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు తోట కృష్ణ. ఈ సినిమా ఈ నెల 6న తెలుగు, తమిళ, కన్నడలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకుడు వి. సముద్ర, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. పాటల విడుదల అనంతరం దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ దక్షిణ కాళీ సినిమా పాటలు, ట్రైలర్ చాలా బాగున్నాయని అన్నారు. ఈ సినిమా కంటెంట్ చూస్తుంటే అమ్మోరు మూవీ గుర్తుకు వస్తోందని అన్నారు. అరుంధతి సినిమాలో సోనూ సూద్ లా ఈ చిత్రంలో విలన్ గా నటించిన ఆజాద్ కు పేరు రావాలని ఆయన చెప్పారు. సోనూసూద్ ను అంత రెమ్యునరేషన్ ఇచ్చి పెట్టుకోలేని నిర్మాతలకు ఆజాద్ మంచి ఆప్షన్ అవుతాడని వి.సముద్ర అన్నారు.

## శ్రీ చిదంబరంతో వాళ్ల మనోభావాలు
# సంతృప్తి చెందుతాయి

**దర్శకుడు వినయ్ రత్నం**

**శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈసందర్భంగా దర్శకుడు వినయ్ రత్నం మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించాడు. ఆ విశేషాలివి.**

**'శ్రీ చిదంబరం గారు' అనే ఈ కథ ఎందుకు చెప్పాలనుకున్నారు?**
ఈ ప్రజెంటేషన్ మోర్ ఇన్ఫరియట్ కాంప్లక్స్, ఇన్‌సెక్యూరిటీస్‌తో ఫీలవుతూ వాళ్ల లైఫ్‌ను కాన్ఫిడెంట్‌గా లీడ్ చేయాలేకపోతున్నారు. పక్కవాళ్లకు ఉన్నవి చూసి మనకు అవి లేవు కదా అని కంపేర్ చేసుకుంటున్నారు. ఈ టైమ్‌లో చెప్పాల్సిన కథ అనిపించింది. అందుకే ఇలాంటి కథను సున్నితమైన భావోద్వేగాలతో చెప్పాలని అనుకున్నాను.

**ఈ కథ ద్వారా మీరు ఎలాంటి అంశాన్ని డీల్ చేస్తున్నారు?**
అద్దంలో నిలబడి మనల్ని మనం చూసుకుని మనం బాగున్నామని ముందు మనం నమ్మాలి. ఒక మనిషిని నువ్వు ప్రేమించగలగాలి అంటే మొదట నిన్ను నువ్వు ప్రేమించాలి అనేది ఈ కథ సారాంశం.

**మీ నేపథ్యం ఏమిటి:? ఈ సినిమా అవకాశం ఎలా వచ్చింది?**
25 షార్ట్ ఫిల్మ్ చేశాను. రాజమండ్రి మాది. నిహారిక కొణిదెల గారి సమర్పణలో ఫిల్మ్ ఫెస్టివల్స్ కోసం ఓ షార్ట్ ఫిల్మ్‌చేశాను. థియేట్రికల్‌గా ఇది మొదటి సినిమా. మొదట ఈ సినిమా క్రౌడ్ ఫండింగ్‌తో స్టార్ట్ చేశాము. ఆ తరువాత నిర్మాత చింతా గోపాల కృష్ణారెడ్డి గారి ఈ కథ నచ్చి ప్రొడ్యూస్ చేశాడు.

**ఈసినిమాలో ఆర్టిస్టుల ఎంపిక ఎలా జరిగింది?**
ఈ సినిమాలో చిదంబరం అనే పాత్రకు సింగిల్ టేక్‌లో ప్లే చేయాలి. ఈ కథ అనుకున్నప్పుడే వంశీని హీరోగా అనుకున్నాను. మెల్ల కన్నుతో ఈ పాత్ర చేయడం అంతా ఈజీ కాదు .దానికి చాలా ప్రాక్టిస్ కావాలి. ఇక మిగతా ఆర్టిస్టులందరిని ఈస్ట్ గోదావరిలో అడిషన్ తీసుకుని, నేచురాలిటి కోసం రాజమండ్రిలో అడిషన్ తీసుకుని అక్కడి వాళ్లనే తీసకున్నాను. అందర్ని వర్క్‌షాప్ ద్వారానే తీసుకున్నాను.

**ఈ సినిమా ప్రీమియర్స్‌కు ఎలా స్పందన వస్తోంది?**
సినిమా చూసిన వాళ్లందరూ చాలా ఫ్రెష్ సినిమా చూశామని అన్నారు. కేరాఫ్ కంచరపాలెం , పెళ్లి చూపులు సినిమాతో కంపేర్ చేస్తున్నారు. నేను ఈ సినిమాలు చూసి నేర్చుకున్నాను. ఆ సినిమాలతో నా సినిమాను పోల్చడం ఆనందంగా ఉంది.

**ఈ సినిమాలో వినోదానికి ఎంత వరకు స్కోప్ ఉంది?**
ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం కాదు. ప్యూర్ ఎమోషనల్ జర్నీ ఇది. కాకపోతే ఈ సినిమాలో ఎవ్వరిని ఇబ్బంది పెట్టని క్లీన్ కామెడీ ఉంటుంది.

**మీ రియల్‌లైఫ్‌లో శ్రీ చిదంబరం గారు పాత్ర తరహా మనుషులు తారసపడ్డారా?**
చాలా మంది స్నేహితులని చూశాను. ఇన్‌సెక్యూర్డ్‌గా ఫీలవుతున్న వాళ్లందరు ఈ సినిమా కథకు ఇన్‌స్పిరేషన్. ఇప్పటికీ నా స్నేహితుడు జయంత్. యూఎస్‌లో ఉంటాడు. వాడు ఎక్కడికి వెళ్లడు. ఎవ్వరిని ఇబ్బంది పెట్టాడు. వాడ్ని చూసి ఈ కథ చెప్పాలని అనిపించింది.



**ఈ సినిమాలో సంగీతం ఎలా ఉంటుంది?**
ఈ సినిమాకు మ్యూజిక్ ఎంతో ప్రాణం. అయిదు పాటలు ఉంటాయి. కీరవాణి గారు పాడిన పాటతో పాటు అన్ని పాటలు బాగుంటాయి. అన్ని పాటలు కథను చెబుతాయి. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా బాగుంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044